



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



మంగళవారం | 1-1-2019 | పేజీలు: 20 + 20 | వెల: రూ. 6.50 | సంపుటి: 59 సంచిక: 257 | శ్రీవిళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, బహుళపక్షం; తిథి: ఏకాదశి రా. 1.28 తదుపరి ద్వాదశి; నక్షత్రం: స్వాతి ఉ. 8.44 తదుపరి విశాఖ; వర్జ్యం: మ. 2.33-4.13; దుర్ముహూర్తం: ఉ. 9.01-9.45, రా. 10.03-10.54; అమృతఘడియలు: రా. 12.31-2.11; రాహుకాలం: మ. 3.00-4.30; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 5.49 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

విద్యుత్ రంగంలో తెలంగాణ చారిత్రిక విజయం

కేసీఆర్ మార్గదర్శకత్వంలో విద్యుత్ సంస్థల విజయనాదం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో భయంకరమైన విద్యుత్ సంక్షోభం ఎదుర్కొన్నది. దార్శనిక నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు** గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలు అతి తక్కువ సమయంలో అత్యంత చాకచక్యంగా వ్యవహరించి ఈ సంక్షోభాన్ని పరిష్కరించాయి. నేడు తెలంగాణ రాష్ట్రం వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నది. ఈ విజయపరంపరలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో అనేక కొత్త రికార్డులు సృష్టించింది.

తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర కానుక
800 మెగావాట్ల కెటిపిఎస్ 7వ దశ ప్లాంటు

అతి తక్కువ సమయంలో నిర్మించిన విద్యుత్తు ప్లాంటుగా కొత్త చరిత్ర

తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రారంభించి, పూర్తి చేసిన మొదటి ప్రాజెక్టు

మిగులు విద్యుత్ రాష్ట్రం దిశగా తెలంగాణ రాష్ట్రం మరో ముందడుగు

తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో చేపట్టిన విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నది. రూ.6,405 కోట్ల వ్యయంతో చేపట్టిన కెటిపిఎస్ 7వ దశ నిర్మాణాన్ని కేవలం 42 నెలల్లోనే పూర్తి చేసి, 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ జెన్‌కో అందుబాటులోకి తెచ్చింది. ఇంత తక్కువ సమయంలో భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో మరే విద్యుత్ ప్లాంటు నిర్మాణం జరగలేదు. 2015 జనవరి 1న ఈ ప్లాంటు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 2018 జూన్ 30 నాటికి ప్లాంటు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ మార్గదర్శకాల అనుగుణంగా, 48 నెలల్లోనే ప్లాంటు పూర్తి చేసి, ఉత్పత్తి ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రం విద్యుతు ప్లాంట్ల నిర్మాణంలో దేశానికే ఆదర్శంగా నిలిచింది.



విద్యుత్ రంగంలో తెలంగాణ సృష్టించిన సరికొత్త రికార్డులు

తలసరి విద్యుత్ వినియోగం వృద్ధిరేటులో దేశంలో నెంబర్ వన్

ప్రగతి సూచికల్లో అతి ముఖ్యమైన తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం రికార్డు స్థాయి వృద్ధి సాధించింది. 2014లో 1,084 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఉంటే 2018 నాటికి 1,727 యూనిట్లకు చేరింది. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 11.34 శాతం వార్షిక వృద్ధిరేటు సాధించి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది.

దేశ సగటును మించి గరిష్ట డిమాండ్ వృద్ధి

2016-17లో తెలంగాణలో 9,187 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదు కాగా, 2018-19 సంవత్సరంలో 10,818 మెగావాట్లకు చేరింది. దేశ సగటు వృద్ధి శాతం 2.43 అయితే, తెలంగాణ వృద్ధి రేటు 17.75 శాతంగా నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు 10,818 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ఏర్పడినా కోత లేకుండా విద్యుత్ సరఫరా చేయగలిగింది.

సోలార్ పవర్‌లో దేశంలోనే అగ్రగామి

3,416 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తితో దేశంలోనే 2వ స్థానంగా నిలిచింది.

వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం

రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా అవుతున్నది. ఈ ఘనత సాధించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ కొత్త చరిత్రను సగర్వంగా లిఖించింది.

లోటు నుంచి మిగులు వరకు

2014లో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు ఉండేది. 2,700 మెగావాట్ల లోటు ఏర్పడేది. ఇప్పుడు 110 శాతం పెరిగి 16,307 మెగావాట్లు అందుబాటులోకి వచ్చింది.

రూ. 21,970 కోట్లతో పంపిణీ, సరఫరా వ్యవస్థలు పటిష్టం

రూ.21,970 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను ప్రభుత్వం పటిష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆరో నెల (2014, నవంబర్ 20) నుంచే కోతల్లేని విద్యుత్ సరఫరా జరుగుతున్నది.

శరవేగంగా విద్యుత్ ప్లాంట్‌ల నిర్మాణం

తెలంగాణను మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో 5,880 మెగావాట్ల సామర్థ్యంతో జెన్‌కో మూడు కొత్త విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టింది. 4,000 మెగావాట్ల రికార్డు స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో యాదాద్రి అల్ట్రా మెగా పవర్ ప్లాంటు, 1080 మెగావాట్ల సామర్థ్యంతో భద్రాద్రి పవర్ ప్లాంటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కెటిపిఎస్-7 ప్లాంటు విద్యుత్ సరఫరా ప్రారంభించింది.

తెలంగాణ చొరవతో ఉత్తర, దక్షిణ గ్రిడ్‌ల అనుసంధానం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఉత్తర, దక్షిణ గ్రిడ్‌ల మధ్య వార్ధా నుండి హైదరాబాద్-765 కెవి డిసి లైన్ ప్రారంభం పి.జి.సి.ఐ.ఎల్ ద్వారా నిర్మించబడింది. దేశంలో ఎక్కడి నుంచైనా విద్యుత్‌ను ఇచ్చిపుచ్చుకునే సౌలభ్యం ఈ లైన్ వల్ల కలిగింది.

రికార్డు స్థాయిలో ఉద్యోగాల కల్పన - దళారీ వ్యవస్థ నిర్మూలన

జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్ లలో కొత్తగా 13,357 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నది. వేల మందికి ఏకకాలంలో పదోన్నతి కల్పించింది. 22,500 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసింది. దళారీ వ్యవస్థను నిర్మూలించింది. ఉద్యోగులకు 35 శాతం ఫిట్‌మెంటు, అదనపు ఇంక్రిమెంట్లతో వేతనాలు భారీగా పెంచింది.

ఎత్తిపోతల పథకాలకు 9 వేల మెగావాట్ల విద్యుత్

కోటి ఎకరాలకు సాగునీరు అందించే సంకల్పంతో ప్రభుత్వం నిర్మిస్తున్న భారీ ఎత్తిపోతల పథకాలకు అవసరమైన 9వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్టం చేసింది.

పవర్ బ్యాంకింగ్ విధానానికి శ్రీకారం

తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా పవర్ బ్యాంకింగ్ విధానానికి విద్యుత్ సంస్థలు శ్రీకారం చుట్టాయి. 500 మెగావాట్ల మిగులు విద్యుత్‌ను రాజస్థాన్‌కు అందించి అధిక డిమాండ్ ఉన్న యాసంగి సీజన్‌లో ఆ విద్యుత్‌ను రాజస్థాన్ నుంచి తిరిగి తీసుకుంటుంది.

విద్యుత్తు వెలుగులో బంగారు తెలంగాణ రూపుదిద్దుకుంటున్నది



తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ | ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ | సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ | తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్

RO No: 60/18





అందమా అందమా..

థైలేన్ బ్లాండూ.. దాదాపు దశాబ్దం క్రితం 'ప్రపంచంలోనే అత్యంత అందమైన బాలిక'గా పాపులర్ అయిన ఈ అమ్మాయి గుర్తుందా? పదేళ్ల వయసులోనే వోగ్ పత్రిక ఆమె చిత్రాన్ని తన కవర్‌పేజీపై ప్రచురించింది. ఫ్రాన్స్‌కు చెందిన ఆ అమ్మాయికిప్పుడు 17 ఏళ్లు. మోడల్‌గా అదరగొట్టేస్తోంది. అదికాదు అసలు విషయం.. 2018లోనూ థైలైన్ మరోసారి అదే గుర్తింపు పొందింది. '2018లో అత్యంత అందమైన 100 ముఖారవిందాలు' అనే పోటీ పెట్టగా.. ప్రపంచవ్యాప్తంగా పలువురు ఓటింగ్‌లో పాల్గొని ఈమెకు అగ్రస్థానం ఇచ్చారు. 40 దేశాల బ్యూటీలతో పోటీపడి థైలేన్ ఈ కిరీటాన్ని సాధించింది.

గుర్తుకొస్తున్నాయి...

మృణాల్‌సేన్ ఇక లేరని తెలిసి తల్లడిల్లిన పల్లె.. 'ఒక ఊరి కథ' చిత్రీకరణ రంగారెడ్డి జిల్లా చీదేడ్‌లోనే!



అది రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని మారుమూల పల్లె.. పేరు చీదేడ్. నాలుగు దశాబ్దాల క్రితం.. 1977లో ప్రముఖ దర్శకుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుగ్రహీత మృణాల్‌సేన్ 'ఒక ఊరికథ' సినిమాను చీదేడ్‌లోనే చిత్రీకరించారు. కొండగుట్టల నడుమ, పచ్చని పంటపొలాల మధ్య పూర్తి గ్రామీణ నేపథ్యంలో ఉండటమే ఆయన ఈ ఊరిని ఎంచుకోవడానికి కారణం.



ఇబ్రహీంపట్నం/మంచాల: ప్రధాన పాత్రలు మినహా చిత్రంలోని సన్నివేశాల్లో నటించినవారంతా ఎక్కువగా ఈ పల్లెకు చెందినవారే. అందుకే ఆ సినిమా జ్ఞాపకాలు ఇప్పటికీ గ్రామస్థుల మదిలో సజీవంగా ఉన్నాయి. చీదేడ్ పక్కనే ఉన్న గడ్డమల్లాయగూడ గ్రామానికి చెందిన చింతపల్లి భద్రారెడ్డి ఈ సినిమాలో భూస్వామి పాత్రలో నటించారు. ఇంకా ఈ చిత్రంలో చీదేడ్‌కు చెందిన మాజీ సర్పంచ్ సత్యనారాయణ, జానపద కళాకారుడు కర్నాటి వెంకయ్య, పెంటాజీ, కమ్మరి ముత్యాలు, గోదెల మల్లారెడ్డి, అప్పటి సాయుధ పోరాటంలో ప్రధానపాత్రలు పోషించిన కృష్ణమూర్తి, అడివయ్య, కుమారుడు జానకిరాములు, మోరె యాదయ్య, చింతకాయల జంగయ్య, గునుకుల పర్వతాలు తదితరులు నటించారు. ఊళ్లోని గోదెల మల్లారెడ్డికి చెందిన పశువుల దొడ్డి, గ్రామం నడిబొడ్డున ఉన్న చేద బావి, కమ్మరి ముత్యాలు పెంకుటిల్లు.. ఇవన్నీ సినిమాలో కనిపిస్తాయి. అవి నేడు శిథిలావస్థకు చేరాయి. ఈనేపథ్యంలో మృణాల్‌సేన్ మృతి వార్తను చీదేడ్‌వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిత్ర నిర్మాణ సమయంలో తమ పల్లెలోనే ఉండి మూడు నెలలపాటు కుటుంబసభ్యుడిలా మెలగడాన్ని గుర్తుచేసుకుంటున్నారు. వీరిలో ఎక్కువ మంది కాలంచేయగా మిగిలిన పాత్రధారులు తమ అనుభవాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు. "ఆ సినిమా తీసేటప్పటికి నా వయసు 20 ఏళ్లు. మీ ఊర్లో సినిమా తీస్తామంటూ మృణాల్‌సేన్ తన బృందంతో వచ్చినపుడు సినిమా అంటే ఏమిటో తెలియని మాకు కొత్తగా అనిపించింది. ఆ సినిమాలో మాతో చేయించిన పనులు ఇప్పటికీ గుర్తున్నాయి." అని చీదేడ్ మాజీ సర్పంచ్ తెల్కపల్లి సత్యనారాయణ గుర్తుచేసుకున్నారు. "ఆ సమయంలోనే నా పెళ్లి అయింది. నా పెళ్లితంతు బంధువుల రాకపోకలు, ఇంటిముందు ఉన్న పందిరి, కట్టెలపొయ్యిలపై వంటలు చేస్తున్న తీరు అన్నీ ఆ సినిమాలో దృశ్యాలుగా వాడుకున్నారు. పట్నంలో ఈ సినిమా ఆడుతుందని తెలుసుకుని దోస్తులతో చూసివచ్చిన" అని మోరె యాదయ్య గుర్తుచేసుకున్నారు.

పాముపై కప్పల స్వారీ

అది పశ్చిమ ఆస్ట్రేలియాలోని కునునుర్రా ప్రాంతం. ఆకాశానికి చిల్లు పడినట్టుగా వాన కురుస్తుండటంతో వాగులు, కొలనులు నిండిపోయి బయటకి ప్రవహిస్తున్నాయి. స్థానికంగా ఓ కొలనులో నివాసముంటున్న కప్పలు, నీటి ఉధృతిని తట్టుకోలేక, తప్పించుకునేందుకు బయటకి వచ్చేశాయి. అంతలో వాటికి అటుగా పోతున్న ఓ భారీ కొండచిలువ కనిపించింది. బెకబెకమంటూ ఎంత సేపు గెంతుతాం అనుకున్నాయో ఏమో! అన్నీ వెళ్లి చక్కగా కొండచిలువ వీపు ఎక్కి ఎగువ ప్రాంతానికి చేరుకున్నాయి. ఈ ఆశ్చర్యకర దృశ్యాన్ని ఆ కొలను యజమాని పాల్ మాక్ తన కెమెరాలో బంధించాడు. సాధారణంగా పాములు కప్పల్ని చూసీ చూడగానే మింగేస్తాయి. కానీ ఈ సీన్‌లో మాత్రం కొండచిలువ కప్పలకు 'లిఫ్ట్' ఇవ్వడం ఆశ్చర్యం. ఈ ఘటన చూస్తే.. మొసలిపై సవారీ చేసి.. దాన్ని బోల్తా కొట్టించి ఒడ్డు చేరుకున్న కోతి కథ గుర్తురావడం లేదూ..!



హార్డ్ డిస్కుల నిండా అవే! అరచేతిలో ప్రపంచాన్ని చూపే సెల్‌ఫోన్‌లోనూ అవే!! బ్రౌజర్‌లో హిస్టరీ తరచి చూసినా అవే!! ఇంతకీ ఏంటవి అంటే.. అశ్లీల వీడియోలు. దేశంలో నీలి చిత్రాల నిషేధానికి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా.. భారతీయులు మార్గాంతరాలు వెతికి మరీ పోర్న్ వీడియోలు తెగ చూసేస్తున్నారు. తప్పని తెలిసీ ఆ వ్యసనాన్ని వదులుకోలేకపోతున్నారు. ఇదేదో మాటవరసకు చెబుతున్న మాట కాదు. ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ పోర్న్ వెబ్‌సైట్.. 'పోర్న్ హబ్' గణాంకాలతో సహా చెబుతున్న నిజం. ప్రపంచవ్యాప్తంగా ఏయేదేశాల వారు ఎంతెంత సమయం ఆన్‌లైన్‌లో పోర్న్ చూస్తూ గడిపారో.. వాటిలోనూ ఏ తరహావాటిని ఎక్కువగా ఇష్టపడ్డారో చెబుతూ భారీ నివేదిక విడుదల చేసింది. పోర్న్‌హబ్ గత ఐదేళ్లుగా ఇలా వార్షిక నివేదిక రూపొందిస్తూ వస్తోంది. ఇది ఆరోది. ఆ నివేదిక ప్రకారం.. 2017లో ఆ సైట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శృంగారప్రియుల నుంచి 500 కోట్ల క్లిక్కులు రాగా 2018 అది ఏకంగా 3,350 కోట్ల క్లిక్కులకు పెరిగింది. ఏడాది సగటు తీస్తే దాదాపుగా రోజుకు 10 కోట్ల వ్యూస్ అన్నమాట!! ఇందులో మనోళ్ల వాటా, ఇతరత్రా కథాకమామీషు ఏంటంటే..



భళారే

నీలిచిత్రమా..



ఆన్‌లైన్ పోర్న్ తెగ చూసేస్తున్న భారతీయులు

ప్రపంచంలోనే మూడోస్థానంలో మనోళ్ల వీక్షణ.. పోర్న్ హబ్ ఆరో వార్షిక నివేదికలో వెల్లడి

పోర్న్‌హబ్‌ను ఈ ఏడాది అత్యధికంగా వీక్షించిన దేశాల్లో అమెరికా అగ్రస్థానంలో నిలిచింది. తర్వాతిస్థానంలో యూకే నిలవగా.. భారతదేశం మూడో స్థానంలో నిలిచింది. గత రెండేళ్లుగా భారతదేశం ఇదే స్థానంలో ఉంటోంది. వరుసగా మూడో ఏడాదీ తృతీయస్థానంలోనే నిలిచింది.

మోజు తీరలేదు..

పోర్న్ ఇండస్ట్రీ నుంచి బాలీవుడ్‌కు వచ్చి ఐటమ్ నంబర్స్ చేస్తున్న సన్నీలియోనీపై భారతీయులకు మోజు ఏమాత్రం తగ్గలేదు. వరుసగా రెండో సంవత్సరం కూడా.. 'భారతీయులు అత్యధికంగా సెర్చ్ చేసిన శృంగార తార'గా సన్నీ నిలిచింది. తర్వాతి స్థానాల్లో వరుసగా మియా ఖలీఫా, డానీ డేనియల్స్ నిలిచారు.



మొబైల్‌లోనే ఎక్కువ..!

పోర్న్ హబ్ సైట్ వీక్షకుల్లో 95 శాతం మంది ఆ సైట్‌ను తమ మొబైల్‌ఫోన్లలోనే చూస్తున్నారట. ఇంతకుముందు డెస్క్‌టాప్, లాప్‌టాప్‌ల నుంచి ఆ సైట్‌కు వీక్షణలు ఎక్కువగా ఉండేవి. మొబైల్ డేటా ప్లాన్లు అత్యంత కారుచౌకగా అందరికీ అందుబాటులోకి రావడమే ఇందుకు కారణం.

ఆదివారం.. 'ఆ' వారం

పోర్న్‌హబ్ గణాంకాల ప్రకారం మనదేశం నుంచి ఆ సైట్‌ను సందర్శించిన భారతీయుల సంఖ్య శుక్రవారాల్లో అతి తక్కువగా ఉండగా.. ఆదివారాల్లో అత్యంత ఎక్కువగా ఉందట. ఆదివారం రాత్రిపూట భారతీయులు నీలిచిత్రాలు ఎక్కువగా చూస్తారని తేల్చింది.

హోలీ రోజు హుళక్కి

ఈ ఏడాది మొత్తంలో పోర్న్‌హబ్ వెబ్‌సైట్‌ను భారతీయులు అతి తక్కువ సంఖ్యలో వీక్షించిన రోజు ఏదో తెలుసా? హోలీ పండుగ రోజట. రోజువారీ సగటుతో పోలిస్తే ఆ రోజున 15 శాతం తక్కువ వ్యూస్ భారతదేశం నుంచి వచ్చాయని పోర్న్‌హబ్ తెలిపింది.

కుర్రాళ్లోయ్.. కుర్రాళ్లు..

పోర్న్‌హబ్‌ను వీక్షిస్తున్న భారతీయుల్లో ఎక్కువ మంది 18 నుంచి 24 ఏళ్లలోపు కుర్రాళ్లేనట. ఆ వయసు వారు 44 శాతం మంది ఉన్నారని పోర్న్‌హబ్ తేల్చింది. 25 నుంచి 34 మధ్య వయసు వారు 41 శాతం మంది ఆ సైట్ చూస్తున్నారట.

ఎంతసేపు చూశారు?

భారతీయులు ఆ సైట్‌ను తెరిచినప్పుడల్లా సగటున 8.23 నిమిషాల పాటు వీడియోలు చూశారట. ఈ జాబితాలో ఫిలిప్పీన్‌వాసులు 13 నిమిషాల 50 సెకన్లతో అగ్రస్థానంలో.. దక్షిణాఫ్రికావాసులు 10.57 నిమిషాల సగటుతో రెండోస్థానంలో, 10.37 నిమిషాల సగటుతో అమెరికన్లు మూడో స్థానంలో నిలిచారు. మనది నాలుగోస్థానం. మనతర్వాత.. 7.48 నిమిషాల సగటుతో రష్యన్లు ఐదో స్థానంలో ఉన్నారు.



నూటికి నూటొక్కటి సాధ్యమే..

170కి 171 మార్కులు సాధించిన ఐఏఎస్

న్యూఢిల్లీ, డిసెంబరు 31: 'ప్రోగ్రెస్ కార్డు చూపించిన ప్రతిసారీ మా నాన్న.. ఇది సరిపోదు ఇంకా కష్టపడాలి అని అనేవారు. పదికి ఎనిమిది వచ్చినప్పుడు అదే మాట, పది వచ్చినప్పుడూ అదే మాట. పదికి పదకొండు మార్కులు రావాలనే ఎప్పుడూ చెబుతుండే వారు. అప్పటి నుంచి ప్రయత్నిస్తూనే ఉన్నా.. ఇప్పటికి సాధించాను' అంటూ తాను సాధించిన మార్కుల జాబితాను ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు ఐఏఎస్ అధికారి అంకుర్ గార్గ్. ప్రఖ్యాత హార్వర్డ్ వర్సిటీలో ప్రపంచ గుర్తింపు పొందిన ఆర్థికవేత్త జెఫ్రీ ఫ్రాంకెల్ ఆధ్వర్యంలో అంకుర్ గార్గ్ స్థూల ఆర్థికశాస్త్రం కోర్సు చేస్తున్నారు. దానిలో భాగంగా 170 మార్కులకు పెట్టిన ఫైనల్ పరీక్షలో 171 మార్కులు సాధించారు. గార్గ్ మార్కులను పేపర్‌పై జెఫ్రీ ఫ్రాంకెలే స్వయంగా రాసి సంతకం చేశారు. ఐఐటీ-ఢిల్లీలో చదువుకున్న గార్గ్ .. 22 ఏళ్లకే ఐఏఎస్ సాధించారు.

గద్ద.. నక్క మధ్యలో కుందేలు

ఓ వైపు గద్ద.. మరోవైపు నక్క! రెండూ ఆకలితో ఉన్నాయి. ఎలాగైనా కడుపునింపుకోవాలన్న కసితో గద్ద ఆకాశంలో చక్కర్లు కొడుతుండగా గడ్డిలో అటూ ఇటు గెంతులేస్తున్న కుందేలు దాని కంట పడింది. ఈ రోజుకి కడపునిండినట్లే అనుకుంటూ.. రివ్వున ఎగురుకుంటూ వచ్చి దాన్ని అందుకోబోయింది. అప్పటికే అదను కోసం చూస్తున్న నక్క... ఆ కుందేలుపై దాడి చేసి పట్టుకుంది. అందివచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదు అనుకుందో ఏమో కానీ.. నక్క నోటిలో చిక్కుకున్న కుందేలును తన కాళ్లతో పట్టుకుని ఆకాశంలోకి ఎగిరింది గద్ద. అంతే.. కుందేలుతో పాటు నక్క కూడా గాల్లోకి లేచింది. 20 అడుగుల ఎత్తుకు వెళ్లే వరకు కుందేలు కోసం నక్క, గద్ద కొట్టాడాయి. ఆ సమయంలో తీసిందే ఈ ఫొటో! అమెరికాలోని సాన్ జువాన్ ఐలాండ్ నేషనల్ హిస్టారికల్ పార్క్‌లో ఈ సంఘటన జరిగింది.





అంతరిక్షపు అంచులు చూద్దాం రండి!

అంతరిక్షంలో... భూమికి అత్యంత దూరంగా, ఇప్పటిదాకా మనిషి కన్ను పడని చోటు అది.. అల్టిమా టూలీ! ఖగోళంలో ఉన్న చిన్న ప్రపంచం! భూమికి 6400 కోట్ల కిలోమీటర్ల దూరంలో తిరుగుతోంది. కొత్త సంవత్సర కానుకగా అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'... తొలిసారిగా మనకు అల్టిమా టూలీని పరిచయం చేస్తోంది. 2019లో అడుగుపెట్టిన అరగంటలోనే అల్టిమేట్ టూలీని 'ప్రత్యక్ష ప్రసారం'లో అమెరికా చూపనుంది. భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 11 గంటల నుంచి దీనిని వీక్షించవచ్చు. 'న్యూ హొరైజాన్' స్పేస్‌షిప్ ద్వారా ఈ దృశ్యాలు మనకు అందనున్నాయి. ఇది పేరుకే ప్రత్యక్ష ప్రసారం! మనం చూడబోయే దృశ్యాలు... 12 గంటల కిందటివే. ఎందుకంటే... భూమి నుంచి న్యూ హొరైజాన్‌కు పంపే సంకేతాలు అల్టిమేట్ టూలీకి చేరేందుకు 6 గంటలు పడుతుంది. అక్కడి నుంచి అవి తిరిగి భూమికి చేరుకోవడానికి 6 గంటలు పడుతుంది! ఈ సంకేతాల 'రాకపోక'ల్లో ఎలాంటి అంతరాయం లేకుంటే... అంతరిక్షం నుంచి మనకు అందిన కొత్త సంవత్సర కానుకగా అల్టిమేట్ టూలీని వీక్షించవచ్చు.

ఎలా ఉంటుందంటే..

అల్టిమేట్ టూలీ అంటే... మనకు తెలిసిన అన్ని సరిహద్దులకు ఆవల అని అర్థం! ఖగోళంలో ఇప్పటిదాకా గుర్తించిన అత్యంత సుదూర 'ప్రపంచం' ఇదే! ఇది చీకటితో నిండిన అతిశీతల ప్రాంతం. 2014లో హబుల్ టెలిస్కోప్ సహాయంతో దీనిని మొట్టమొదటిసారి గుర్తించారు. ఇది సుమారు 20-30 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నట్లు అంచనా!

న్యూ హొరైజాన్ స్పేస్‌షిప్ అల్టిమేట్ టూలీకి 2200 కిలోమీటర్ల సమీపానికి వెళ్తుంది. క్షణానికి 14 కిలోమీటర్ల వేగంతో కదులుతూ... దానికి అమర్చిన హై రెజల్యూషన్ కెమెరాలు, ఇతర పరికరాల ద్వారా టూలీని చిత్రీకరిస్తుంది. గతంలో ప్లూటోను చూసిన దానికంటే... మూడు రెట్లు అత్యంత స్పష్టతతో టూలీని చూడవచ్చునని నాసా తెలిపింది. మరి... ఖగోళ సరిహద్దులను చూసేందుకు మీరూ సిద్ధం కండి!

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

2019

మంగళవారం | 1-1-2019 | పేజీలు: 20 + 20 | వెల: రూ. 6.50 | సంపుటి: 59 సంచిక: 257 | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai | విజయవాడ సిటీ*



2018 కి వీడ్కోలు చెబుతూ 2019 వచ్చేసింది. తనతోపాటే ఎన్నో ఆశలను మోసుకొచ్చింది. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నప్పుడల్లా మనకు ఒక ప్రేరణ, స్ఫూర్తి లభిస్తుంటాయి. నిత్యం మారుతూ వెళ్లే ఈ కాల ప్రవాహంలో సంవత్సరాలు మారడం అనేది పెద్ద విషయమే కాదు, అది ఓ చిన్న బిందువు. అయితే ఆ బిందువే ఎన్నో ఆశయాలు, మరెన్నో అవకాశాలను తన వెంట తీసుకు వస్తుంది. గతాన్ని వారధిగా చేసుకొని వర్తమానాన్ని స్ఫూర్తిగా మలుచుకొని సుస్థిరమైన భవిష్యత్‌కు స్వాగతం పలికేందుకు కావల్సిన ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇవన్నీ కలిసి 2019ని హ్యాపీ న్యూ ఇయర్‌గా మలిచేందుకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో 2019 లో ఉద్యోగార్థులకు ఎలాంటి అవకాశాలు రాబోతున్నాయో చూద్దాం..

కొత్త సంవత్సరంలో కొలువు ప్రాప్తిరస్తు

సాంకేతికంగా అనేక మార్పులు వస్తున్నాయి. కంపెనీలు ఆ అనువర్తనాలను తమ వ్యాపార విస్తరణకు ఉపయోగించుకుంటున్నాయి. ఫలితంగా ఐటీ రంగంలో ఎన్నో కొత్త తరహా ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ ఏడాది కూడా వీటికి అత్యంత ప్రాధాన్యం లభించే అవకాశం ఉంది. మెషీన్ లెర్నింగ్ ట్రైనర్ / సైంటిస్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలపర్, ఇండస్ట్రియల్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) ఇంజనీర్, బ్లాక్ చెయిన్ డెవలపర్ / ఇంజనీర్, రోబోటిక్స్ ఇంజనీర్ అటువంటి వాటిలో ముఖ్యమైనవి. సమీప భవిష్యత్‌లో ఈ ఉద్యోగాలకు అధిక డిమాండ్ ఉంటుంది. వ్యాపార నిర్వహణను డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో నిర్వహించడానికి కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. దాంతో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, ఆటోమేషన్, డిజిటల్ మార్కెటింగ్ వంటి సాంకేతిక ఆవిష్కరణలను వ్యాపారపరంగా అన్వయించుకోవడానికి కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఫలితంగా సంబంధిత విభాగాల్లో పుష్కలమైన అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి.

- అయితే ఈ ఉద్యోగాలను అందుకోవాలంటే మాత్రం కొన్ని స్కిల్స్ ఉండాలి. అల్గారిథమ్స్ రాయటం, హూడూప్ వంటి డేటాబేస్ ఓరియెంటెడ్ సిస్టమ్స్‌పై పని చేసే నైపుణ్యం తప్పనిసరి. ఉదాహరణకు ఏదైనా ఒక అప్లికేషన్‌ను తీసుకుంటే అందులో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రికమెండేషన్స్ చేయటం, ఆప్షన్స్ ఇవ్వటం మెషీన్ ద్వారా జరుగుతుంది. అయితే అటువంటి అప్లికేషన్‌ను అభివృద్ధి చేయడానికి నిపుణులు కావాలి. అటువంటి నిపుణులకు డేటాను అవగాహన చేసుకోవటం, విశ్లేషించటం, మెషీన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పని చేయటం వంటి సాంకేతిక నైపుణ్యాలు అవసరమవుతాయి.

ఐటీ నుంచి ఆటోమోటివ్స్

2019లో జాబ్ మార్కెట్, రిక్రూట్‌మెంట్ ట్రెండ్స్ ఆశాజనకంగా ఉంటాయని పలు సర్వేలు, ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ కొత్త ఏడాదిలో టాప్-10 రంగాల్లో దాదాపు పది లక్షల వరకూ కొత్తగా కొలువులు లభించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఐటీ, ఐటీఈఎస్, ఇంజనీరింగ్, ఆటోమోటివ్, ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ, ఫార్మా అండ్ హెల్త్‌కేర్, బీపీఓ, కేపీఓ, ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలు టాప్ రిక్రూటర్స్‌గా నిలిచే వీలుంది.

ఐటీలో 5 లక్షలు

దేశీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) సర్వీసుల రంగం, స్టార్టప్‌లు వచ్చే ఏడాది లక్షల సంఖ్యలో నియామకాలు చేపట్టనున్నాయి. ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో, మణిపాల్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ చైర్మన్ టి.వి.మోహన్‌దాస్ పాయ్ అభిప్రాయంలో 2019లో దాదాపు 5 లక్షల మంది ఉద్యోగులను ఐటీ సర్వీసుల రంగం, స్టార్టప్‌లు రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో ఫ్రెషర్లకు డిమాండ్ పెరుగుతోంది. వేతనాల పరంగా చూస్తే ఫ్రెషర్స్‌కు 20 శాతం మేర అధిక వేతనం లభించే అవకాశాలు ఉన్నాయి. టీసీఎస్ న్యూఏజ్ డిజిటల్ స్కిల్స్‌లో (అనలిటిక్స్, కంటెంట్ మార్కెటింగ్ వంటి) నైపుణ్యం ఉన్న ఫ్రెషర్స్‌కు ఏడాదికి రూ.6.5 లక్షల వేతనాన్ని ఆఫర్ చేస్తుంది.

నూతన విధానాలు

ఐటీ సంస్థలు అందరికీ అవకాశం కల్పించే ఉద్దేశంతో నియామక ప్రక్రియలో ఎన్నో మార్పులు కూడా చేస్తున్నాయి. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ అనేవి పట్టణాల్లోని కొన్ని ప్రముఖ కాలేజీలకు మాత్రమే పరిమితం. మిగతా కాలేజీలు, గ్రామీణ ప్రాంతాల్లోని కళాశాలలను ఏవో కొన్ని ప్రాధాన్యం లేని కంపెనీలు మాత్రమే ప్లేస్‌మెంట్ డ్రైవ్ కోసం సందర్శిస్తుంటాయి. దీంతో ఆయా కాలేజీల్లోని విద్యార్థులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం దక్కడం లేదు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని టీసీఎస్ 'నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్' అనే ప్రక్రియను ప్రవేశపెట్టింది. ఇటువంటి కొత్త విధానాలను కూడా ఉద్యోగార్థులు గమనిస్తూ ఉండాలి. అందుకు అనుగుణంగా తమని తాము సిద్ధం చేసుకోవాలి.

స్టార్టప్‌లలో 2 లక్షలు

ప్రస్తుతం స్టార్టప్‌ల హవా నడుస్తోంది. స్టార్టప్.. యూత్ సర్కిల్స్‌లో లేటెస్ట్ బజ్. ఎడ్యుకేషన్, ట్రావెలింగ్, బిజినెస్ ఇలా అన్ని రంగాల్లో స్టార్టప్ ప్రాజెక్ట్‌లు విస్తరిస్తున్నాయి. ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుందనేది స్టార్టప్స్ విషయంలో నిజమవుతుంది. రిక్రూట్‌మెంట్‌లో స్టార్టప్‌లు తమ సత్తా చాటుతున్నాయి. దేశీ స్టార్టప్ సంస్థలు వచ్చే ఏడాది సుమారు 2,00,000 మంది ఉద్యోగులను తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం దేశీ స్టార్టప్‌ల్లో 6,00,000 మంది ఉద్యోగులున్నారు. గతేడాది కొత్తగా 1,50,000 మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకున్నాయి.

- స్టార్టప్‌లు తమ పరిధిని విస్తరించుకుంటున్నాయి. పెద్ద కంపెనీలుగా ఎదగడానికి ప్రయత్నాలు సాగిస్తున్నాయి. విదేశీ బ్యాంకులు, సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున నిధులను సమీకరిస్తున్నాయి. ప్రస్తుతం దేశీయంగా 39,000 పైచిలుకు స్టార్టప్స్ ఉన్నాయి. ప్రతీ సంవత్సరం కొత్తగా 5,000 ఏర్పడుతున్నాయి. చదువు, వయసుతో నిమిత్తం లేకుండా కాసింత టెక్నికల్ నాలెడ్జ్, మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఉంటే చాలు స్టార్టప్ దిశగా వడివడిగా అడుగులు వేయవచ్చు. తదనుగుణంగా స్టార్టప్‌లు కేవలం ఇంజనీర్, టెక్నికల్ బ్యాగ్రౌండ్ ఉన్న వారినే కాకుండా సాధారణ గ్రాడ్యుయేట్లను కూడా నియమించుకుంటున్నాయి. ఇదే ఒరవడి ఈ ఏడాది కూడా కొనసాగుతుంది.

16 లక్షల ఉద్యోగాలు

అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తోన్న రంగాల్లో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ విభాగాలు ముందంజలో ఉంటాయి. అంతేకాకుండా చాలా మంది సదరు రంగాల్లో స్థిరపడటానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఆయా రంగాల్లో వేలాది అవకాశాలు స్వాగతం పలుకుతుంటాయి. కేవలం మన దేశంలోనేకాకుండా విదేశాల్లో కూడా చక్కని అవకాశాలు ఉంటాయి. వివిధ సర్వేల అంచనా ప్రకారం విస్తృతమైన ఉపాధి అవకాశాలకు ఊతమిస్తున్న బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగం 2022 నాటికి 16 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ముందుకు వెళుతోంది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్స్ విభాగంలోనే 7.8 లక్షల ఉద్యోగాలు ఏర్పడనున్నాయి. వీటికి తోడుగా ప్రభుత్వ, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలు 70 వేల ఉద్యోగాలు సృష్టించనున్నాయి. స్టాక్ బ్రోకింగ్ సంస్థలు మరో 20 వేలు, మ్యూచువల్ ఫండ్లలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. నియామకాల పరంగా మొత్తం నియామకాల్లో సుమారు 73 శాతం ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనే జరగనున్నాయి. బ్యాంకింగ్ రంగంలోనే 2019లో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు లభించనున్నట్లు అంచనా. ప్రైవేటు బ్యాంకులే కాకుండా.. జాతీయ బ్యాంకులు కూడా కొత్త సంవత్సరంలో నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నాయి. వీటిలో 40 శాతం మేరకు స్పెషలైజ్డ్ ప్రొఫైల్స్ (డేటా అనలిస్ట్, బిగ్ డేటా మేనేజ్‌మెంట్ తదితర)లోనే కొత్త కొలువులు ఉండే అవకాశం ఉంది.

- ప్రభుత్వ రంగ బ్యాంకులు ఏటా ఐబీపీఎస్ ద్వారా క్లరికల్, ప్రొబేషనరీ ఆఫీసర్, స్పెషలిస్ట్ ఆఫీసర్ కేడర్‌లో నియమాకాలను చేపడుతుంటాయి. ఐబీపీఎస్ వెబ్‌సైట్ ద్వారా సంబంధిత సమాచారాన్ని పొందొచ్చు. మెరుగైన సేవలు అందించే క్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీలు మేనేజ్‌మెంట్ ట్రైనీ, అసిస్టెంట్, మల్టీటాస్కింగ్ స్టాఫ్, తదితర ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు విడుదల చేసే అవకాశం ఉంది. ఫైనాన్స్ రంగంలో స్టాక్ మార్కెట్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, క్యాపిటల్ మార్కెట్, స్టాక్ ఎక్స్ఛేంజ్, ఇన్వెస్ట్‌మెంట్, ఫండ్ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల్లో పుష్కలమైన అవకాశాలు ఉంటాయి. ఈ అవకాశాలను అందుకోవాలంటే సంబంధిత విభాగంలో ఎంబీఏ / మాస్టర్స్ డిగ్రీ చేయాలి. అంతేకాకుండా ఎన్ఎస్ఈ వంటి సంస్థలు ఆఫర్ చేసే కోర్సులు చేయడం అదనపు ప్రయోజనంగా ఉంటుంది.

సుస్థిరమైన కెరీర్ లక్ష్యంగా


ప్రభుత్వం రంగ సంస్థలు (పీఎస్‌యూలు) ఆకర్షణీయమైన జీతం, ప్రైవేట్ రంగంతో పోల్చితే సుస్థిరమైన కెరీర్‌కు హామీనిస్తాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. పీఎస్‌యూలను మినీరత్న (బీఈఎంఎల్, బీఎస్ఎన్ఎల్, ఓఎన్‌జీసీ విదేశ్ వంటి సంస్థలు), మహారత్న (ఎన్‌టీపీసీ, కోల్ ఇండియా, గెయిల్, బీహెచ్‌ఈఎల్, ఓఎన్‌జీసీ వంటి సంస్థలు), నవరత్న (పవర్‌గ్రిడ్, హెచ్‌పీసీఎల్, వైజాగ్ స్టీల్, బీపీసీఎల్ వంటి సంస్థలు) అనే కేటగిరీలుగా విభజించారు. వ్యాపార నిర్వహణ, విస్తరణ వంటి కారణాలతో పీఎస్‌యూలు ఏటా వేల సంఖ్యలో ఉద్యోగులను నియమించుకుంటున్నాయి. అప్రెంటీస్‌షిప్, మేనేజ్‌మెంట్ ట్రైనీ, కెమిస్ట్, ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ మేనేజర్, జూనియర్ అసిస్టెంట్, మల్టీటాస్కింగ్ స్టాఫ్ తదితర ఉద్యోగాలను ఏటా తప్పకుండా భర్తీ చేస్తాయి. ఈ ఒరవడి ఈ సంవత్సరం కూడా కొనసాగే అవకాశం ఉంది. గేట్, యూజీసీ - నెట్ పరీక్షల్లో సాధించిన స్కోర్ ఆధారంగా మేనేజ్‌మెంట్ ట్రైనీ తరహా ఉద్యోగాలను భర్తీ చేస్తాయి. కాబట్టి ఆయా పరీక్షలకు సిద్ధం కావాలి. మిగతా ఉద్యోగాలకు ఆయా సంస్థలు నేరుగా నోటిఫికేషన్లను జారీ చేస్తాయి. జాబ్ లిస్టింగ్ వెబ్‌సైట్స్, ఎంప్లాయిమెంట్ న్యూస్ ద్వారా వాటి వివరాలను తెలుసుకోవచ్చు.

వేతనాలు ఆశాజనకమే

కొత్త సంవత్సరంలో వేతనాల పరంగా ఆశాజనక పరిస్థితులే కనిపిస్తున్నాయి. తాజా టెక్నికల్ గ్రాడ్యుయేట్లకు సగటున రూ. నాలుగు లక్షల వార్షిక వేతనం లభించవచ్చు. ఐటీ రంగంలో కొలువు సాధిస్తే.. అనలిటిక్స్ ప్రొఫైల్స్‌లో సగటున రూ.ఏడు లక్షల వార్షిక వేతనం ఖాయం. జనరల్ గ్రాడ్యుయేట్లకు రూ. మూడు లక్షల సగటు వేతనం లభించనుంది. మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్స్ రూ.5 లక్షల వరకు సగటు వార్షిక వేతనం అందుకునే వీలుంది. ఐటీఐ, డిప్లొమా విద్యార్థులు కంపెనీని బట్టి రూ.1.5 లక్షల నుంచి రూ. 2.5 లక్షల వరకు వేతనం పొందొచ్చు.

టూరిజం.. హాస్పిటాలిటీ

సర్వీస్ రంగంలో టూరిజం, హాస్పిటాలిటీ రంగానిది కీలక పాత్ర. ఈ పరిశ్రమ 2020 నాటికి 9 బిలియన్ అమెరికన్ డాలర్లకు, 2028 నాటికి 30.5 మిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంటుదని ఒక అంచనా. అంటే అంతేస్థాయిలో ఉద్యోగాల కల్పన కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఫ్రంట్ ఆఫీస్, బ్యాక్ ఆఫీస్, కిచెన్ మేనేజ్‌మెంట్, హౌస్ కీపింగ్ మేనేజ్‌మెంట్, ఫ్లైట్ కిచెన్స్ / ఆన్‌బోర్డ్ ఫ్లైట్ సర్వీసెస్, కస్టమర్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్ వంటి ఉద్యోగాలను పొందొచ్చు. సంబంధిత కోర్సులను చేయడం ద్వారా ఈ ఉద్యోగాలను అందుకోవచ్చు.



వీటికే డిమాండ్

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజైన్, అనలిటిక్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, మెషీన్ లెర్నింగ్ వంటి న్యూఏజ్ స్కిల్స్‌లో నైపుణ్యాలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. ఐటీ సంస్థలు ఇటువంటి వారికి పెద్దపీట వేస్తున్నాయి. మొత్తం ఆఫర్లలో వీటి వాటానే 50 శాతం పైగా ఉంటుందని అంచనా.

కాబట్టి ఉద్యోగార్థులు ఇటువంటి నైపుణ్యాలు నేర్చుకోవడం తప్పనిసరి. ఎందుకంటే బ్యాంకులు, ఐటీ సేవలు, ఎడ్యుకేషన్, ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ, హెల్త్‌కేర్, రియాలిటీ, సూపర్ మార్కెట్, ఈ-కామర్స్, టెలికం, ఫైనాన్షియల్ సర్వీసెస్, మ్యానుఫ్యాక్చరింగ్, బీమా, హెచ్‌ఆర్, మార్కెటింగ్ వంటి రంగాల్లోని సంస్థలతో పాటు మైక్రోసాఫ్ట్, గూగుల్, జెన్‌ప్యాక్ట్, టీసీఎస్, ఐబీఎం, విప్రో, డెల్ వంటి ఐటీ సంస్థలు ఇటువంటి నిపుణులను నియమించుకోవడానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగాలు వయా.. పబ్లిక్ సర్వీస్ కమిషన్

కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కెరీర్ ప్రారంభించడానికి చక్కని అవకాశం కల్పిస్తోంది యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ). ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్, ఇంజనీర్, డాక్టర్, అసిస్టెంట్ కమాండెంట్ వంటి కొలువులతో పాటు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, త్రివిధ దళాలకు కావల్సిన వేలాది అధికారుల నియామక ప్రక్రియను యూపీఎస్సీ పర్యవేక్షిస్తుంది. ఈ సంస్థ ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ కోసం క్యాలెండర్ విధానాన్ని అనుసరిస్తుంది. అందులో పేర్కొన్న విధంగానే నోటిఫికేషన్లు విడుదలవుతాయి. నూతన సంవత్సరంలో యూపీఎస్సీ నుంచి తొలి నోటిఫికేషన్ జనవరి 9న (ఎన్‌డీఏ-ఎన్ఏ) వెలువడుతుంది. తరవాత ఫిబ్రవరిలో సివిల్స్, అటుపై ఐఈఎస్ / ఐఎస్ఎస్, ఈఎస్ఈ తదితర నోటిఫికేషన్లు విడుదలవుతాయి. వివరాలను యూపీఎస్సీ వెబ్‌సైట్ (http://www.upsc. gov.in/) నుంచి పొందొచ్చు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లోని గ్రూప్-బి, గ్రూప్-సి, జూనియర్ ఇంజనీర్, స్టెనోగ్రాఫర్, సైంటిఫిక్ అసిస్టెంట్, జియాలజిస్ట్ కేడర్ ఉద్యోగాలతోపాటు సాయుధ పోలీస్ దళాల్లోని వివిధ ఖాళీల భర్తీకి ఈ ఏడాది స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (http://ssc.nic.in/) భారీ ఎత్తున నోటిఫికేషన్లు విడుదలవుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు ఈ కొత్త సంవత్సరంలో రావచ్చు. అదేవిధంగా గ్రూప్-3, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, హార్టికల్చర్ ఆఫీసర్, ఆర్‌టీఓ, ఏఈఈ ఉద్యోగాలకు ఈ ఏడాదిలో రాత పరీక్షలు నిర్వహించనున్నారు.

UPSC

ఆసక్తి ముఖ్యం

చాలా మంది చదువు పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు రాకుంటే సమయాన్ని వృథా చేస్తూ ఉంటారు. ఇది మంచి పద్ధతి కాదు. మీరు ఎంచుకున్న రంగానికి సంబంధించి ఒక కొత్త అంశంపై శిక్షణ తీసుకోవడమో.. లేక నైపుణ్యాలను పెంచుకోవడమో చేయాలి. ఉద్యోగ వేటలో ఉన్నపుడు మీ నైపుణ్యాలు, ప్రతిభ, ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవడం ముఖ్యం. ఉద్యోగ అనుభవం లేనివారికి విద్యార్హత.. ప్రతిభ.. చదువుకొనే రోజుల్లో చేసిన ప్రయోగాలు, సాధించిన విజయాలు, శిక్షణ తదితర అంశాలు కీలకం. అవే వారికి ఉద్యోగ అవకాశాలను తెచ్చిపెడతాయి. వీటిని దృష్టిలో ఉంచుకొనే మీకు సరిపోయే కొలువును ఎంచుకోవాలి. ఆ వృత్తికి కావాల్సిన కనీస అర్హతలతో పాటు.. ప్రత్యేక నైపుణ్యాలు, ప్రతిభను కూడా సాధించేందుకు కృషి చేయాలి. దీని వల్ల మీకు తగిన అనుభవం లేకున్నా సంస్థ ఉద్యోగం ఇచ్చేందుకు మొగ్గు చూపుతుంది.

ఒకరంగాన్ని ఎంచుకున్న తర్వాత అందులో ఉన్న విభిన్న ఉద్యోగ అవకాశాలపై అధ్యయనం చేయాలి. దీనివల్ల మీ అర్హతలకు పక్కాగా సరిపోయే ఉద్యోగం ఏదో తెలుస్తుంది. తర్వాత వాటిని లక్ష్యంగా చేసుకొని దరఖాస్తులు చేయవచ్చు. అంతేకాని మీకు సరిపడని.. అన్ని రకాల ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసి సమయాన్ని వృథా చేసుకోవద్దు.

ఫ్రెషర్స్‌కు.. ఈ రంగాలు

కొత్త సంవత్సరంలో తాజా గ్రాడ్యుయేట్లకు మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమోటివ్, ఫార్మా, హెల్త్ కేర్, హాస్పిటాలిటీ, బీపీఓ, కేపీఓ రంగాలు ముఖ్యమైన ఉపాధి వేదికలుగా నిలవనున్నాయి. మొత్తం నియామకాల్లో 25 నుంచి 30 శాతం మేరకు తాజా గ్రాడ్యుయేట్లకు లభిస్తాయని నిపుణుల అభిప్రాయం. కంపెనీలు నూతన సాంకేతికతలు వినియోగిస్తూ కార్యకలాపాలు నిర్వహించడం ప్రారంభించాయి. లేటెస్ట్ టెక్నాలజీలపై పట్టున్నవారికి పెద్దపీట వేస్తున్నాయి.



www.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి 2019

విజయవాడ సిటీ

హ్యాపీ న్యూ ఇయర్

మంగళవారం | 1-1-2019

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



కొత్త ఏడాదిని ఆహ్వానిస్తూ సిడ్నీ హార్బర్ బ్రిడ్జ్ వద్ద బాణసంచా వెలుగులు



ఎన్నికల పరుగు పందెం

దౌడు తీస్తున్న రేసు గుర్రాలు
భవితవ్యాన్ని తేల్చనున్న 2019

2018 నిష్క్రమించింది. కొత్త ఏడాదిలో జరగబోయే ఎన్నికలకు పరుగు పందెం మొదలైపోయింది. ఈ రేసులో గెలుపెవరిది? ఎదురులేని నేతగా ఎదిగిన మోదీదా? 3 రాష్ట్రాల్లో బీజేపీని పడగొట్టి కొమ్ములు విసురుతున్న రాహుల్‌దా? మూడో ఫ్రంటు నేతదా? ఈ ఉత్కంఠ వీడాలంటే ఐదున్నర నెలలు ఆగాలి. ఈ స్వల్ప కాలం ఎన్నో మార్పులు తెస్తుంది. తలరాతలు మార్చుతుంది.



17

కొత్త కొత్తగా..

నవ్యాంధ్రలో నవ శకం

పాత సంవత్సరం ముగిసింది. కొత్త ఏడాది... అంతా సరికొత్తగా! నేటి నుంచి నవ్యాంధ్ర కేంద్రంగా హైకోర్టు! నిరుద్యోగులకు శుభవార్త వినిపిస్తూ ఏడు నోటిఫికేషన్లు! పోలీసుల్లో జోష్ నింపుతూ భారీగా పదోన్నతులు, రాష్ట్రంలోని ప్రతి ఠాణాకూ కొత్త వాహనాలు! 2019కి ఇలా ఎన్నో పరిణామాలు ఆహ్వానం పలికాయి. రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఏడాది సంబరాలు మిన్నంటాయి.

నేటి నుంచే మన న్యాయ 'స్థానం'

క్యాంప్ ఆఫీస్‌లో నవ్యాంధ్ర హైకోర్టు

సిద్ధమైన పది కోర్టు హాళ్లు

తరలి వచ్చిన జడ్జిలు, కోర్టు సిబ్బంది

10.30 గంటలకు చీఫ్ జస్టిస్ ప్రమాణం

'ఉమ్మడి' కోర్టులో ఉద్వేగ వాతావరణం

సహచరులకు తెలంగాణ సిబ్బంది వీడ్కోలు

విజయవాడ/హైదరాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఒక చరిత్ర ముగిసింది. సరికొత్త శకం మొదలవుతోంది! రాష్ట్ర విభజన తర్వాత నాలుగున్నరేళ్లకు... సీమాంధ్ర గడ్డపై ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ప్రారంభమవుతోంది! విజయవాడ నడిబొడ్డున ఉన్న సీఎం క్యాంపు కార్యాలయంలోనే కొన్నాళ్లపాటు హైకోర్టు కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఇందులో 9 కోర్టుహాళ్ల

మిగతా 17వ పేజీలో...

కొత్త ఏడాదిలో..

కొలువుల పండగ

1,386 పోస్టులు.. 7 నోటిఫికేషన్లు

భారీగా గ్రూప్-1, 2.. లెక్చరర్ ఉద్యోగాలు

ఏపీపీఎస్సీ వెబ్‌సైట్లో వివరాలు

8



తాత్కాలిక సీజే జస్టిస్ ప్రవీణ్ కుమార్‌కు సీఎస్ పునేఠా స్వాగతం


ఉత్తమ టీచర్లకు బొనాంజా!

పదవీ విరమణ ఏడాది పెంపు

కర్నూలు ఎయిర్‌పోర్టు రెడీ

నేటి నుంచి దుర్గమ్మ దర్శనానికి

సంప్రదాయ దుస్తులు



ఫలిస్తున్న పరి'శ్రమ'

810 పరిశ్రమల్లో 2.51 లక్షల ఉద్యోగాలు

ఇవి భాగస్వామ్య ఒప్పందాల్లోనివే

'ముగ్గురు మోదీ'లు మోకాలడ్డు

అయినా సొంతంగా సాధిస్తున్నాం

విశ్వసనీయతతోనే ఇంత విజయం: సీఎం

16

165 స్పీడు.. 4 ప్రాణాలు బలి

20

మెరుపులు, మరకలు, ఆనందం, విషాదం, నవ్వులు, కన్నీళ్ళు అన్నీ వివిధ పాళ్ళలో తనలో కలిపేసుకొని వెళ్ళిపోయింది 2018. దాదాపు ప్రతీ ఏడాదీ ఇంతే కావచ్చును కానీ, ఏడాది పొడవునా కాలంతో పరుగెట్టే మనం గతించిన కాలం గురించి కాస్తంత మననం చేసుకొనేది మాత్రం ఇలా క్యాలెండర్ మారినప్పుడే. అనేక ఆశలు, ఆకాంక్షల మధ్య కొత్త ఏడాది మొదలవుతున్నప్పుడు గతాన్ని ఒకసారి నెమరేసుకొని తీపి, చేదు జ్ఞాపకాల నుంచి స్ఫూర్తినీ, గుణపాఠాలను అందుకోవడం భవిష్యత్తుకు అవసరమే.

దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమైన సార్వత్రిక ఎన్నికల సంవత్సరంలో అడుగుపెట్టాం. ఎన్నికలంటే నరేంద్రమోదీకి నల్లేరుమీద నడక అనుకొనే పరిస్థితిని 2018బలంగా మార్చివేసింది. కర్ణాటకతో కథ తారుమారై, ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడింటిని కోల్పోయిన తరువాత ఇక మోదీకి ఎదురులేదని కాక, ఎదురీదక తప్పదని సుస్పష్టంగా తేలిపోయింది. పార్టీకి దూరమైపోయిన వర్గాలను ఆకర్షించడానికి పదవీకాలం చివర్లో పథకరచనలు చేయవలసిన అవసరాన్ని కల్పించింది 2018. రుణమాఫీలు, నగదుబదిలీలతో చేపట్టబోయే ఈ నష్టనివారణ యత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో తెలియదు కానీ, రైతు ఉద్యమాలు, రాఫెల్ కుంభకోణాలు, రుణ ఎగవేతదారుల పలాయనాలు, బ్యాంకుల దివాలాలు, రిజర్వుబ్యాంకు వివాదాలు, సీబీఐ కుమ్ములాటలు, రూపాయి పతనాలు, చమురుమంటలు ఇప్పటికే ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చాయి. ఆయుష్మాన్‌భారత్ వంటి పథకాలతో, పటేల్ విగ్రహావిష్కరణలతో ప్రపంచపటం మీద నిలబడ్డామని 'మన్‌కీ బాత్' మాటలు చెబుతున్న మోదీకి ఐదేళ్ళ క్రితం నాటి 'అచ్చేదిన్' ఇక లేవని తేలిపోయింది. నిండు సభలో మోదీని ఆలింగనం చేసుకొని కన్నుగీటిన 'పప్పు' క్రమంగా నిప్పులాగా మారుతూ 'మోదీ వెర్సస్ రాగా' వాతావరణాన్ని సృష్టించగలుగుతున్నారు. మరొకపక్కన ఫ్రంట్ల ఏర్పాటులో చంద్రులిద్దరూ దేశమంతా కలయదిరుగుతున్న నేపథ్యంలో దేశ రాజకీయం రసవత్తరంగా మారింది.

కొత్త–పాత

2018ని తీర్పరి నామసంవత్సరం అంటున్నారు కొందరు. న్యాయవ్యవస్థకు అత్యంత వివాదాస్పదమైన సంవత్సరం కూడా ఇదే. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంవత్సర ఆరంభంలోనే ప్రధాన న్యాయమూర్తిపై నలుగురు న్యాయమూర్తుల తిరుగుబాటును దేశం చూసింది. ఆ తరువాత రాజ్యసభలో అభిశంసన యత్నాలూ జరిగాయి. ఒక సిట్టింగ్ చీఫ్‌జస్టిస్‌ని అభిశంసించేందుకు సంకల్పించడం ఇదే తొలిసారి. అలాగే, ఉత్తరాఖండ్ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ కె.ఎం.జోసెఫ్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా తెచ్చే విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అత్యంత వివాదాస్పదమైంది. కొలీజియం పట్టుబట్టడంతో ప్రభుత్వం లొంగివచ్చినప్పటికీ, జోసెఫ్ సీనియారిటీని దెబ్బకొట్టి ప్రభుత్వం కక్షతీర్చుకుంది. ఏడాది అంతా ఇటువంటి వివాదాలతో అప్రదిష్టపాలైన సుప్రీంకోర్టు ఏడాది చివర్లో ఇచ్చిన కొన్ని వరుస తీర్పులతో ప్రశంసలను సైతం అందుకుంది. శబరిమలలోకి అన్ని వయస్సుల మహిళలనూ అనుమతిస్తూ ఇచ్చిన తీర్పు దేశాన్ని కుదిపేసింది. 150 సంవత్సరాలకు పైగా అమలులో ఉన్న ఐపీసీ సెక్షన్ 377లోని కీలకమైన నిబంధనలను, ఐదేళ్ళ క్రితం తాను ఇచ్చిన తీర్పునూ కొట్టివేస్తూ పరస్పర ఆమోదంతో జరిగే స్వలింగసంపర్కం నేరం కాదని సుప్రీంకోర్టు ప్రకటించింది. మరో బ్రిటిష్ కాలం నాటి సెక్షన్ 497ను పురుషాధిక్యతకు అద్దంపడుతున్నదన్న పేరిట కొట్టివేస్తూ, భార్య భర్త ఆస్తికాదనీ, వివాహేతర సంబంధాలు నేరం కాదని ప్రకటించింది. ఆధార్ తీర్పులో ప్రభుత్వ ప్రయోజనాలను దెబ్బకొట్టకుండానే, ప్రజలను మాత్రం చాలా 'లింకు'ల నుంచి తెలివిగా రక్షించింది. సమాజాన్ని ప్రభావితం చేసే ఇటువంటి ఎన్నో ముఖ్యమైన తీర్పులతో పాటు, 'రాఫెల్' విషయంలో దాని తీర్పు, ప్రభుత్వం దానిని తప్పుదారిపట్టించిన తీరు కూడా చరిత్రలో నిలిచిపోతుంది.

'మీ టూ' ఉద్యమం చల్లారిపోయి ఉండవచ్చు కానీ, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా నోరువిప్పడానికి భయపడే మహిళలకు అది ఇచ్చిన ధైర్యం, సృష్టించిన ప్రభంజనం సామాన్యమైనవి కావు. 'సంస్కారీ' అలోక్‌నాథ్‌నుంచి సంపాదకుడు అక్బర్ దాకా వివిధ రంగాలకు చెందిన పెద్దతలకాయలను తుంచి, పని ప్రదేశాల్లో వెకిలివేషాలు వేసే మగవారికి ఒక హెచ్చరిక జారీ చేయగలిగింది. ఇక, గజ, తితలీ వంటి తుపానులు సమాజానికి భారీ నష్టాన్ని చేకూర్చితే, వాజపేయి, కరుణానిధి, జయేంద్ర సరస్వతి, శ్రీదేవి, స్టీఫెన్ హాకింగ్, వి.ఎస్. నైపాల్, మృణాల్ సేన్ ఇత్యాదుల మరణాలు భర్తీ చేయలేని లోటును మిగల్చాయి.

విధ్వంసక పాలనలో జేఎన్‌యూ

జాతీయ సమైక్యత, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామిక జీవన విధానం, అంతర్జాతీయ అవగాహన, సమాజ సమస్యల పట్ల శాస్త్రీయ దృక్పథం మొదలైన నెహ్రూవాద లక్ష్యాల, ఆదర్శాల స్ఫూర్తితో, 1966లో పార్లమెంటు చట్టంతో సంస్థాపితమై, 1969–70 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమైన జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ), ఇప్పుడు ఒక కొత్త జీవిత దశలో ఉన్నది. విశ్వవిద్యాలయ పాలనా యంత్రాంగం ఎన్నడూ లేని విధంగా కొత్త పోకడలు పోతోంది. తాము చెప్పింది చేసి తీరాలంటూ అధ్యాపకులను, విద్యార్థులను డిమాండ్ చేస్తూ ఏదో ఒక తాఖీదు (సర్క్యులర్) జారీ కాని రోజు అంటూ ఉండడం లేదు. తమ ఆదేశాలను పాటించండి లేదా పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని ఆ తాఖీదులు స్పష్టం చేస్తున్నాయి. 'కంప్లై ఆర్ పెరిష్' అనే పరిస్థితులు రాజ్యమేలుతున్నాయని విద్యార్థులు, అధ్యాపకులు వాపోతున్నారు.

ఇంతకూ ఆ తాఖీదులలోని ఆదేశాలు ఏమిటి? అవి అర్థరహితమైనవి. లేదంటే ప్రతికూల ఫలితాలను మాత్రమే ఇచ్చేవి అని చెప్పకతప్పదు. విద్యార్థులు, అధ్యాపకులు తప్పనిసరిగా సకాలంలో తరగతులకు, విధులకు హాజరు కావాలని ఆ తాఖీదులు నిర్దేశిస్తున్నాయి, అధ్యాపక సంఘాల సర్వసభ్య సమావేశాలలో సుదీర్ఘ చర్చల అనంతరం అధ్యాపకులు 'కంప్లై ఆర్ పెరిష్' పరిస్థితులకు వ్యతిరేకంగా వివిధ వినూత్న రీతులలో నిరసన తెలుపుతున్నారు. సరే, నిరసనల అనంతరం అధ్యాపకులకు బెదిరింపులు వస్తున్నాయి. కఠిన చర్యలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. ధిక్కరించినవారిపై 'క్రమశిక్షణ' చర్యలు చేపడతామని స్పష్టం చేస్తున్నారు. అయినదానికీ కానిదానికి షోకాజ్ నోటీస్‌లు జారీ చేస్తున్నారు.

జేఎన్‌యూలోగానీ లేదా దేశంలోని మరే ఇతర విశ్వవిద్యాలయంలోగానీ లేనివారికి ఇక్కడ జరుగుతున్నది వెంటనే అర్థం కాదు. వారు అర్థం చేసుకోలేరు కూడా. కొంతమంది అయితే అసలు జేఎన్‌యూ అధ్యాపకులు, విద్యార్థులు నిరంతరమూ నిరసనలు, ఆందోళనలు ఎందుకు చేస్తుంటారని ఆశ్చర్యంతో ప్రశ్నిస్తున్నారు. ఇందుకు రెండు విధాలుగా ప్రతిస్పందించవచ్చు. 2016 ఫిబ్రవరికి పూర్వం విశ్వవిద్యాలయ పాలనా వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రస్తుతం ప్రజ్వరిల్లుతోన్న నిరసనల లాంటివి ఎందుకు సంభవించలేదు? సమాధానం కష్టమేమీ కాదు. 2016కు పూర్వం విద్యార్థులకు, అధ్యాపకులకు వ్యతిరేకంగా, విశ్వవిద్యాలయానికి వ్యతిరేకంగా పాలనా యంత్రాంగం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ప్రస్తుత వైస్ చాన్సలర్, పాలనా యంత్రాంగంలోని ఆయన ముఠా ఈ ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయపు ప్రతి విద్యా విభాగం వ్యవహారాలలోను జోక్యం చేసుకొంటున్నారు. విద్యాసంబంధిత కార్యకలాపాలకు అడ్డుపడుతూ వాటిని నిరర్థకం చేస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అసలు జేఎన్‌యూ భావననే ధ్వంసం చేస్తున్నారు.

జేఎన్‌యూ విద్యార్థుల, అధ్యాపకుల నిరసనలకు రెండో కారణం వాటిని అర్థం చేసుకోవడానికి మరింతగా తోడ్పడగలదు. విశ్వవిద్యాలయ వ్యవస్థలో చేస్తున్న మార్పులు అనవసరమైనవేగాక, ఈ విశ్వవిద్యాలయాన్ని సృష్టించిన ఆర్డినెన్సులు, పార్లమెంటు చట్టం స్ఫూర్తిని పదే పదే ఉల్లంఘిస్తున్నాయని అధ్యాపకులు ముక్తకంఠంతో చెపుతున్నారు. ప్రజాస్వామిక కార్యసరళిని, సువ్యవస్థిత సంప్రదాయాలను ప్రస్తుత పాలనా యంత్రాంగం సంపూర్ణంగా నిర్లక్ష్యం చేస్తున్నదని, ఈ ధోరణి మూలంగా విశ్వవిద్యాలయానికి సంబంధించిన ప్రతి అంశానికి ఎనలేని హాని జరుగుతోందని కొనసాగుతోన్న నిరసనలు నిరూపిస్తున్నాయి. ఈ శోచనీయ విషయాలను మరింత వివరంగా చూద్దాం. (1) అడ్మిషన్ల ప్రక్రియపై దాడి (వివిధ కోర్సుల్లో చేర్చుకొంటున్న విద్యార్థుల సంఖ్య తగ్గింపు; అణగారిన, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల అడ్మిషన్లకు అనుకూలంగా రాజ్యాంగం నిర్దేశించిన కార్యాచరణ విధానాలపై ఉపేక్ష, పరిశోధనా ఆసక్తులు, సామర్థ్యాలను పరీక్షించడానికై అడ్మిషన్ టెస్టులలో అనుసరిస్తున్న ప్రశస్త పద్ధతులకు స్వస్తిచెప్పి, 'బహుళైచ్ఛిక ప్రశ్నల' –మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్– పద్ధతిని ప్రవేశపెట్టడం మొదలైనవి); (2) విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి నిధుల కేటాయింపు గణనీయంగా తగ్గించారు, జనవరి నుంచి లైబ్రరీలో ఎల్రక్టానిక్ వనరులేవీ అందుబాటులో ఉండవు); (3) కమిటీ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీ అండ్ రీసెర్చ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ అండ్ ది అకడమిక్ కౌన్సిల్ మొదలైన చట్టబద్ధ విశ్వవిద్యాలయ విద్యా సంఘాలలో చర్చలను పూర్తిగా ప్రహసనప్రాయం చేయడం; (4) ప్రొఫెసర్లు, డీన్‌ల నియామకాలు, అధ్యాపకుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ మొదలైన సంస్థాగత వ్యవహారాలలో క్రమబద్ధంగా, ఒకే రీతిగా జోక్యం చేసుకోవడం. ఈ పరిపాలనా సంబంధిత విధ్వంసక చర్యల వల్ల విశ్వవిద్యాలయ జీవితపు ప్రధానాంశాలయిన పరిపూర్ణ బోధన, ప్రశాంత పరిశోధన, జ్ఞాన సృష్టికి అవసరమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కొరవడిపోయాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రశస్తమైన, స్ఫూర్తిదాయకమైన మేధో జీవితానికి విశ్వవిద్యాలయంలో తావులేకుండా పోతోంది. తరగతులకు, విధులకు విద్యార్థుల, అధ్యాపకుల రోజువారీ హాజరీని తప్పనిసరి చేశారు (త్వరలో ఇందుకు బయో మెట్రిక్ పద్ధతిని ప్రవేశపెట్టనున్నారు). ప్రవేశ పరీక్షల్లో ఆన్‌లైన్ విధానాన్ని అనుసరిస్తున్నారు. వివిధ ఆదేశాలతో తాఖీదులు జారీచేయడం, అమలుపరచనివారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టడం సాధారణ వ్యవహారమై పోయింది. ఇంత ఘోరమైన యాజమాన్య లేదా నిర్వహణ పద్ధతులను ఎందుకు అనుసరిస్తున్నారు?



ప్రభుత్వ వనరులను అడ్డూ అదుపు లేకుండా ప్రైవేటీకరించే విధానాలను కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తోంది. జేఎన్‌యూ పాలనా వ్యవస్థ కూడా ప్రభుత్వ విధానాలను ఆదర్శంగా తీసుకొంటోంది. కనుకనే విశ్వవిద్యాలయ వ్యవహారాల నిర్వహణలో ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులు పెరిగిపోతున్నాయి. విద్యార్థులు, అధ్యాపకుల నుంచి ఈ ధోరణులకు తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. ప్రతిష్ఠాకరమైన ఈ జాతీయ ఉన్నత విద్యా సంస్థ విధ్వంసాన్ని అడ్డుకోవడానికి వారు దృఢ నిశ్చయంతో వ్యవహరిస్తున్నారు.

ఈ ప్రశ్నకు సమాధానం స్పష్టమే. ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ప్రైవేటీకరించాలంటే దాని లక్షణాలను సంపూర్ణంగా మార్చివేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. 1970లో ఒక పరిశోధనా విశ్వవిద్యాలయంగా జేఎన్‌యూ ఉనికిలోకి వచ్చింది. తదాది ఆ ప్రత్యేక లక్షణాన్ని అది భద్రంగా, సమున్నతంగా నిలబెట్టుకొంటూ వస్తోంది. ఈ సువిశాల దేశపు విభిన్న ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ విలువలు, ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తోంది. ఏ సామాజిక, ఆర్థిక నేపథ్యం నుంచి వచ్చిన వారైనా సరే, స్వల్ప వ్యయంతో వారికి విద్యాశిక్షణలను సమకూరుస్తోంది.

జేఎన్‌యూ ఉనికిలోకి వచ్చిన అనంతరం ఆ విశ్వవిద్యాలయంలో కనీసం రెండు పరిణామాలు సంభవించాయి. ఒకటి– అధ్యాపకులే గాక, యువ పరిశోధకులు కూడా అత్యున్నత ప్రమాణాలతో కూడిన పరిశోధనలను నిర్వహించారు. తమ తమ రంగాల జ్ఞానపరిధులను మరింత విశాలం చేశారు. ఫలితంగా పలు తరాల అత్యుత్తమ ఉపాధ్యాయులను రూపొందించడం జరిగింది. వీరి వల్ల దేశ విద్యారంగం మరింతగా సమున్నతమవుతోంది. రెండు– మేధో ఆసక్తులు, రాజకీయ ఆదర్శాలు, ఆచరణను సమ్మిళితం చేసిన ఒక సజీవ, అసాధారణ విశ్వవిద్యాలయ సంస్కృతి ఆవిర్భవించింది. దీనివల్ల విద్యార్థులు మేధావులుగా రూపొందడమేగాకుండా పౌరులుగా తమ స్వయం వ్యక్తిత్వాన్ని ప్రదర్శించడానికి విశేష దోహదం జరిగింది. జేఎన్‌యూలో విద్యార్థులు చారిత్రకంగా అమెరికా సామ్రాజ్యవాదం, భారతీయ రాజ్యవ్యవస్థ వైఫల్యాలు మొదలు ఒక విశ్వవిద్యాలయం ఎలా ఉండితీరాలి అనే అంశం వరకు ప్రతి అంశాన్ని నిశితంగా, కూలంకషంగా చర్చించడం పరిపాటి అయింది. సంస్థాగత ప్రక్రియల(డిపార్ట్‌మెంట్ స్థాయిలో విద్యార్థుల–అధ్యాపకుల కమిటీలలో పాల్గొనడం లేదా అధ్యయన అంశాలను నిర్ణయించే సంఘాలు, అకడమిక్ కౌన్సిళ్లలో విద్యార్థి సంఘం ప్రాతినిధ్యం ద్వారా)లో పాల్గొనడం ద్వారా ఆ చైతన్యశీల, ప్రజ్ఞాపూరిత విమర్శనాత్మక చర్చలను విశ్వవిద్యాలయం విలక్షణ వ్యక్తిత్వంలో భాగంగా చేస్తున్నారు. తత్కారణంగానే జేఎన్‌యూ ఒక నిజమైన ప్రజాస్వామిక విశ్వవిద్యాయలంగా అంతర్జాతీయ ప్రసిద్ధి గాంచింది.

మరి ఇటువంటి స్ఫూర్తిదాయక మేధో చర్చలకు ప్రైవేటీకరణ అయి, ప్రతిదీ యాజమాన్య నియంత్రణలో ఉండే విశ్వవిద్యాలయంలో ఆస్కారముంటుందా? ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రభవిల్లిన అనేకానేక ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో, ఉంటాయో మనకు బాగా తెలుసు. అసలు ఆ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశమే చాలా కష్టసాధ్యమైన విషయం. ఎందుకని? కోర్సు ఫీజు అత్యధికంగా ఉండడమే అందుకు కారణం. బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన యువకులకు ఈ ప్రైవేట్ వర్సిటీలలో అసలు ప్రవేశమే లభించదు. లభించినా అక్కడ చదువుకోవడానికి అవసరమైన ఆర్థిక స్తోమత వారికి ఉండదు. ఉన్నత విద్య అనేది వారికి అందుబాటులోకి రానే రాదు. చాలా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో బయోమెట్రిక్ హాజరీ విధానం అమలులో ఉన్నది. అంతేగాక తమ అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిలో ఎవరూ ఎటువంటి సంఘాలనూ ఏర్పాటు చేసుకోవడానికి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు అంగీకరించవు. అధ్యాపకుల నియామకంలో కాంట్రాక్టు పద్ధతిని అనుసరిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ వర్సిటీల మధ్య అంతరాలకు ఇది అద్దం పడుతోంది.

ప్రభుత్వ వనరులను అడ్డూ అదుపు లేకుండా ప్రైవేటీకరించే విధానాలను కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తోంది. జేఎన్‌యూ ప్రస్తుత పాలనా వ్యవస్థ కూడా ప్రభుత్వ విధానాలను ఆదర్శంగా తీసుకొంటోంది. కనుకనే విశ్వవిద్యాలయ వ్యవహారాల నిర్వహణలో ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులు పెరిగిపోతున్నాయి. అయితే విద్యార్థులు, అధ్యాపకుల నుంచి ఈ ధోరణులకు తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. ప్రతిష్ఠాకరమైన ఈ జాతీయ ఉన్నత విద్యా సంస్థ విధ్వంసాన్ని అడ్డుకోవడానికి వారు దృఢ నిశ్చయంతో వ్యవహరిస్తున్నారు. విశ్వవిద్యాలయ నిర్వహణలో తాము తెస్తున్న మార్పుల్లో అధ్యాపకులు, విద్యార్థులూ భాగస్వాములేనని పరిపాలనా యంత్రాంగం చేస్తున్న వాదనలను వారు అంగీకరించడం లేదు. ఆ 'మార్పులను' అంగీకరిస్తే పర్యవసానాలు ఏమిటో తెలుసుగనుకనే జేఎన్‌యూ విద్యార్థులు, అధ్యాపకులు రాజీలేనిపోరాటం చేస్తున్నారు. జేఎన్‌యూని కాపాడుకోవడానికి ఆ విశ్వవిద్యాలయంలో బోధిస్తున్న అధ్యాపకులు, చదువుకొంటున్న విద్యార్థులు చేస్తున్న పోరాటం కేవలం వారి ప్రయోజనాల కోసం మాత్రమే కాదు. దేశ మేధో, రాజకీయ భవిష్యత్తును నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసే పోరాటమది. ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్య సమస్త భారతీయుల ప్రజాస్వామిక హక్కు. ఈ కారణంగానే భారతదేశ భవిష్యత్తు గురించి పట్టించుకొనే వారందరూ ఉన్నత విద్యారంగాన్ని వికృత కార్పొరేటీకరణ, మత సంకుచితత్వ సాంస్కృతిక ఎజెండాల నుంచి కాపాడాలని ప్రగాఢంగా కోరుకుంటున్నారు. మరి జేఎన్‌యూ లాంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం తన సంస్థాపక లక్ష్యాలు, ఆదర్శాలకు అనుగుణంగా కొనసాగేందుకు తుదకంటా పోరాడి తీరాలి.


■ ప్రొఫెసర్ జి. అరుణిమ
సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, జేఎన్‌యూ
(ది వైర్)

మేలు మార్పులతో జీఎస్టీ

స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమ (ఎమ్‌ఎస్‌ఎమ్ ఇ)ల వాటా గతంలో కంటే బాగా తగ్గిపోయింది. కారణమేమిటి? వస్తు సేవల పన్నే (జీఎస్టీ) ఈ తగ్గుదలకు దారి తీసిందని సహేతుకంగా చెప్పవచ్చు. నిజానికి జీడీపీలో ఎమ్ ఎస్‌ఎమ్‌ఇల వాటా తగ్గిపోవడమనేది ప్రపంచ వ్యాప్త పరిణామం. ఆస్ట్రేలియాలో ఎమ్‌ఎస్‌ఎమ్ ఇలు తమ మొత్తం రాబడిలో మూడు శాతాన్ని జీఎస్టీ చెల్లించడానికే వినియోగిస్తున్నట్టు విక్టోరియా విశ్వవిద్యాలయం అధ్యయనంలో వెల్లడయింది. అంటే ఆ కంపెనీలు ఆర్జిస్తున్న లాభాలలో మూడోవంతు జీఎస్టీ చెల్లింపులకే సరిపోతుంది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత, తమ పరిస్థితి మరింతగా దిగజారిందని అధ్యయనంలో పరిగణనలోకి తీసుకున్న ప్రతి ఆరు ఎమ్‌ఎస్ ఎమ్ ఇలలో ప్రతి ఐదు పరిశ్రమలు పేర్కొన్నాయి. న్యూజీలాండ్‌లో ఎమ్ ఎస్ ఎమ్ ఇలపై జీఎస్టీ ప్రభావం కొంచెం ప్రతికూలంగా ఉన్నట్లు వెల్లింగ్టన్ విశ్వవిద్యాలయం అధ్యయనంలో వెల్లడయింది. అంటే ఆ పరిశ్రమలపై పన్నుల చెల్లింపు భారం అధికమయింది.

మలేసియాలో సంప్రదాయ, చిన్నతరహా వ్యాపార సంస్థలు మూతపడడం ముమ్మరమయింది. ఈ పరిణామంపై ఆ దేశ ఎమ్‌ఎస్‌ఎమ్‌ఇలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. చిన్నతరహా పరిశ్రమలు మూతపడడానికి కారణం. జీఎస్టీ చెల్లింపు వ్యవహారాల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలేనని మోనాష్ యూనివర్శిటీ అధ్యయనంలో వెల్లడయింది. సదరు సంస్థల యాజమానులు ఆర్థికంగా నష్టపోవడంతోపాటు మానసికంగా కృంగిపోతున్నారని కూడా ఆ అధ్యయనం పేర్కొంది. మానసిక కలతలు, వ్యాపార నిర్వహణపై ప్రతికూల ప్రభావం చూపుతుండడంతో ఆ వ్యాపారులు మరింతగా నష్టపోతున్నారని మోనాష్ యూనివర్శిటీ అధ్యయనం వివరించింది. ఈ అధోపతనం నుంచి ఎమ్‌ఎస్ ఎమ్‌ఇ లను ప్రభుత్వం తక్షణమే కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. లేనిపక్షంలో ఉద్యోగాల సృష్టి మరింత తగ్గిపోయే ప్రమాదం ఎంతైనా ఉన్నది. ఈ పరిస్థితి సామాజిక అనర్థానికి దారితీసే ప్రమాదమెంతైనా ఉన్నదనడంలో ఎటువంటి సందేహం లేదు.

భరతవాక్యం



■ భరత్ ఝున్‌ఝున్‌వాలా

ఈ విపత్కర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఎమ్‌ఎస్ ఎమ్ ఇలు, ఉత్పాదకాలపై తాము చెల్లించిన వస్తుసేవల పన్నును వాపస్ పొందేందుకు ప్రభుత్వం అనుమతించి తీరాలి. సంయుక్త పథకం కింద తాము విక్రయిస్తున్న ఉత్పత్తులపై చెల్లిస్తున్న జీఎస్టీ 1 శాతమే అయినప్పటికీ ఉత్పాదకాలపై చెల్లించిన జీఎస్టీని వాపస్ తీసుకోవడానికి ఎమ్‌ఎస్‌ఎమ్‌ఇలను అనుమతించి తీరాలి. మరో ముఖ్యమైన విషయమేమిటంటే కస్టమర్ తన చెల్లింపులు చేసినపుడు మాత్రమే ఎమ్‌ఎస్‌ఎమ్‌ఇలు జీఎస్టీని చెల్లించడానికి ప్రభుత్వం అనుమతించి తీరాలి. అలా కాక, బిల్లులను ప్రభుత్వ పరిశీలనకు సమర్పించినప్పుడే జీ ఎస్టీని చెల్లించవలసిరావడం వల్ల ఎమ్‌ఎస్‌ఎమ్‌ఇల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి.

ప్రస్తుతం ఐదురకాలుగా ఉన్న జీఎస్టీరేట్లను ఒకే రేటుగా విలీనం చేయడం సరైన నిర్ణయమే. అయితే అదే సమయంలో పేదలకు సంక్షేమ ప్రయోజనాలను నగదు రూపేణా నేరుగా బదిలీ చేసినపుడు మాత్రమే జీఎస్టీ రేటులో మార్పు దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు చేయగలదు.

ప్రస్తుతం ఐదు రకాలుగా ఉన్న జీ ఎస్టీ రేట్లను ఒకే రేటుగా విలీనం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఒకే జీఎస్టీ రేటు ఉండడం వల్ల పన్నుల నిర్వహణ సులభమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఒకే జీఎస్టీ రేటు అంటే మెర్సిడెస్ కారుకు, పాలకు ఒకే రేటు ప్రకారం జీఎస్టీ చెల్లించాల్సివుంటుంది. ప్రస్తుతం మనం సంపన్నులు వినియోగించే మెర్సిడెస్ కారుకు అధిక జీఎస్టీని, పేదలు వినియోగించుకొనే పాలపై తక్కువ జీఎస్టీని చెల్లించడం జరుగుతోంది. భిన్న జీఎస్టీ రేట్ల వెనుక ఒక ఆర్థిక కోణం కూడా ఉన్నది. మెర్సిడెస్ కారుపై జీఎస్టీ చెల్లింపుతో రతన్ టాటా పర్సులో రూ.1000 తగ్గిపోతాయి. దీనివల్ల ఆయన వినియోగం తీరుతెన్నులు ఏ విధంగాను ప్రభావితం కావు. అయితే ఒక పల్లీ వ్యాపారి జీ ఎస్టీ చెల్లింపునకు రూ.1000 కోల్పోతే అతను చెప్పులు, బట్టలు, పాలపై వెచ్చించే మొత్తాలు భారీగా తగ్గించుకోవల్సివుంటుంది. ఒకే జీఎస్టీరేటు, సంపన్నులపై పన్నుల భారం తగ్గుదలకు దారితీస్తుంది. వారి వినియోగంలో ఎటువంటి పెరుగుదల లేకపోయినా పన్నుల భారం తగ్గిపోతుంది. కాగా ఒకే జీఎస్టీ రేటు పేదలపై పన్నుల భారం పెరుగుతుంది. దీనివల్ల వారి వినియోగం తగ్గిపోతుందని మరి చెప్పనవసరం లేదు. మొత్తం వినియోగం తగ్గిపోతుంది. ఇది డిమాండ్ పెరుగుదల తో మదుపులు పెరగడమనే క్రమానికి విఘాతంగా పరిణమిస్తుంది.

ఒకే జీఎస్టీ రేటు దేశ ఆర్థిక వ్యవస్థపై రెండు విరుద్ధ ప్రభావాలను నెరపుతుంది. ఒక వైపు అధిక పన్నుల నిర్వహణను సరళీకరించి, అధిక వృద్ధిరేటు కు దోహదం చేస్తుంది. మరోవైపు అది పేదలపై పన్నుల భారాన్ని పెంచి వృద్ధిరేటు తగ్గుదలకు దారి తీస్తుంది. ఇదొక సంక్లిష్ట సమస్య. ఒకే జీఎస్టీ రేటును అమలుపరచదలుచుకున్న పలు దేశాలకు కూడా ఈ సమస్య ఎదురయింది. న్యూజీలాండ్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఒక అధ్యయనంలో పేదలు వినియోగించే వస్తువులపై తక్కువ జీఎస్టీ వల్ల వారిపై పన్నుల భారం తగ్గుదలకు దోహదం చేస్తుందని వెల్లడయింది. బ్రిటన్‌లో నోబెల్ ఆర్థిక పురస్కార గ్రహీత జేమ్స్ మిర్రెలీస్ ఒక అధ్యయనం నిర్వహించారు. 'పేదలు వినియోగించే వివిధ వస్తువులపై వ్యాట్ క్రింది స్థాయి రేట్లను తొలగించిన పక్షంలో అది వారికి మరింత సంక్షేమాన్ని సమకూరుస్తుందని' ఆయన అభిప్రాయపడ్డారు. బోస్ట్‌వానా ఒకే జీఎస్టీ రేటును అమలుపరచాలని షెరిడాన్ కాలేజి (ఆస్ట్రేలియా), యూనివర్శిటీ ఆఫ్ కాంటెర్‌బరీ (న్యూజీలాండ్) అధ్యయనాలు సూచించాయి. జీఎస్టీతో పేదలపై పడే పన్నుల భారాన్ని తగ్గించడానికి సంక్షేమ చెల్లింపులతో పాటు వారికి అదనపు ఆదాయం సమకూర్చేందుకు తగు చర్యలు చేపట్టాలని కూడా ఆ అధ్యయనాలు సూచించాయి. ఇంకా వివిధ దేశాలలో ఒకే జీఎస్టీరేటుపై నిర్వహించిన వివిధ అధ్యయనాలు కూడా ఒకే జీఎస్టీ రేటును అమలుపరుస్తూనే అదే సమయంలో పేదలకు సంక్షేమ ప్రయోజనాలను నగదు రూపేణా నేరుగా బదిలీ చేయాలని స్పష్టంగా సూచించాయి. అటువంటి నగదు బదిలీలు, పేదలపై పన్నుల భారం పెరుగుదల వల్ల డిమాండ్ల తగ్గుదలను నిరోధించడానికి తోడ్పడుతాయి. ప్రస్తుతం ఐదురకాలుగా ఉన్న జీఎస్టీరేట్లను ఒకే రేటుగా విలీనం చేయడం సరైన నిర్ణయమే. అయితే అదే సమయంలో పేదలకు సంక్షేమ ప్రయోజనాలను నగదు రూపేణా నేరుగా బదిలీ చేసినపుడు మాత్రమే జీఎస్టీ రేటులో మార్పు దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు చేయగలదు.

(వ్యాసకర్త ఆర్థికవేత్త, బెంగళూరు ఐఐఎం రిటైర్డ్ ప్రొఫెసర్)

పచ్చని మొక్కతో శుభాకాంక్షలు చెబుదాం!



నూతన సంవత్సరాగమనం, పుట్టినరోజులు, పండుగల సందర్భాలలో శుభాకాంక్షలు తెలిపేందుకు మామూలుగా బొకేలు, గ్రీటింగ్ కార్డులను కానుకలుగా అందిస్తున్నాం. కానీ ఈ ఖరీదైన బొకేలు, గ్రీటింగ్ కార్డులు శుభాకాంక్షలు తెలిపిన తరువాత ఎటువంటి ప్రయోజనం లేనివిగా మారతాయి. కొన్ని గంటల తర్వాత బొకేలను, కొన్ని రోజుల తర్వాత గ్రీటింగ్స్‌ను పారేయాల్సిందే. ఖరీదైన, ప్రాణంలేని ఈ బొకేలు, గ్రీటింగ్‌ల స్థానంలో ప్రాణ వాయువును పంచే పచ్చటి మొక్కలను కానుకలుగా అదించటం ఎంతో ప్రయోజనకరం. నలుగురితో పాటు మనం అని అనుకోకుండా వినూత్నంగా ఆలోచిస్తూ ప్రయోజనకర సంస్కృతిని నెలకొల్పి సమాజానికి మంచి చేయటం మన చేతుల్లోనే ఉన్నది. మామూలుగా బొకేల ఖరీదు 200 –1000 రూపాయలు, గ్రీటింగ్ కార్డులు 100 – 300 రూపాయలు, స్వీట్లు కిలో 300 – 800 రూపాయలదాకా ఉంటున్నాయి. కానీ పచ్చటిమొక్క ఖరీదు కేవలం 40 – 80 రూపాయల మధ్యే ఉంటున్నది. బొకే, గ్రీటింగుల ప్రయోజనం శూన్యం. స్వీట్లు అతిగా తింటే అనారోగ్యం తప్ప మరే ప్రయోజనమూ లేదు. కానీ ఒక మొక్క బతికినంత కాలం మనకేగాక చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరికీ, అనేక జీవజాతులకూ మంచి చేస్తుంది. ఒక మొక్క తన 50 సంవత్సరాల కాలంలో 30 లక్షల రూపాయల విలువ చేసే సేవలందిస్తుందని అంటారు. కాబట్టి కంపెనీలు తమ వ్యాపారాలు నడుపుకొనేందుకు ప్రచారంలోకితెచ్చే డొల్ల విలువల మాయలో పడి కొట్టుకుపోకుండా, శుభ సందర్భాల్లో మొక్కలను కానుకగా ఇవ్వటమనే అలవాటు పెంచుకొందాం. దేశానికి ఆరోగ్యాన్నిచ్చే సంస్కృతిని నెలకొల్పుదాం.

– సి. యాగంటీశ్వరప్ప

మరో పన్నెండు పేజీల ఆశలు

నా గదిగోడకు ఓ మూలకు
రెపరెపమంటూ కొట్టుకుంటున్న
క్యాలెండర్‌ను చూస్తానా...
సిలువ వేయబడ్డ ఏసులా కనిపిస్తుంది
ముఖానికి డిసెంబర్‌ను
తగిలించుకొని టాటా బైబై అంటుంది
మధుర స్మృతులు గుర్తొచ్చి
ఆలింగనం చేసుకుంటాను
అంతలోనే మరణ రాశులు
గుర్తొచ్చి విదుల్చుకొంటాను
తానుమాత్రం సజీవ సమాధిలోకి
సాగిపోయే యోగిలా
సుఖదుఃఖాల జ్ఞాపకాన్ని
మిగిల్చి వెళ్లే త్యాగిలా
కదిలిపోతుంది
ఓ నిట్టూర్పు విడుస్తూ
క్రిస్మస్ సంబరాలను
మూటగట్టుకొని
బహుదూరపు బాటసారిలా
వేగంగా వెళ్లిపోతుంది

చీకట్లను చీల్చుకుంటూ
నవోదయం అడుగిడుతుంది
నూతన వత్సరానికి సంతోషంగా
స్వాగతం పలుకుతాను
మరో పన్నెండు పేజీల ఆశల్ని
నా గది గోడకు దిగ్గొడతాను!

– కటుకోఝ్వల రమేష్


మాస్టర్ ఫిలిం మేకర్ మృణాల్ సేన్

భారతీయ సినిమా రంగానికి 2018 సంవత్సరం వెళ్తూ వెళ్తూ దుఃఖాన్ని మిగిల్చిపోయింది. ఒక టవరింగ్ పర్సనాలిటీ ఇక సెలవంటూ వెళ్లిపోయాడు. 'ఏది ఎప్పుడు ముగుస్తుందో ఎవరికీ తెలీదు' అని ఒకసారి అన్న మృణాల్ సేన్ తన 95వ ఏట తనువు చాలించాడు. ఆయన వీడ్కోలు భారతీయ సినిమా రంగానికే కాదు, మొత్తం సాంస్కృతిక రంగానికి తీవ్రమయిన లోటు. తన సినిమాలతో ఒక తరాన్ని ప్రభావితం చేసిన సేన్ తాను నమ్మిన అంశాల్ని తనదయిన సినిమాటిక్ భాషలో ఆవిష్కరించాడు.

భారతీయ నవ్యసినిమా ప్రపంచానికి ఆధునికతను, ప్రగతి శీల భావనలను కూర్చిన సినీ వైతాళికుడు మృణాల్ సేన్. ఆయన మొదట్లో సామాజిక వాస్తవవాద దృక్పథంతోనూ, తర్వాత అంతర్ముఖీనుడై ఆధునిక సినిమాకు భాష్యంగాను సినిమాలు తీసి లెజెండరీ ఫిలిం మేకర్‌గా నిలిచాడు. సెల్యులాయిడ్ పైన తాత్వికతను ఆవిష్కరించాడు. కలకత్తా నగరం భారతీయ సినిమా రంగానికి అందించిన ముగ్గురు క్లాసిక్ ఫిలిమ్ మేకర్స్‌లో రిత్విక్ ఘటక్, సత్యజిత్ రేలతోపాటు మృణాల్ సేన్ కూడా ఒకరు. 'కొత్త భావనలు, కొత్త ఆలోచనలు కలిగించడానికీ, వాటిని అభివృద్ధి పరిచి వాటి ద్వారా కళాత్మక ఆనందం పంచడానికీ సినిమా కృషి చేయాలి. అంతే తప్ప కేవలం సాంకేతిక మాయాజాలంతో మాజిక్కులు సృష్టించడం సినిమా పని కాదు' అని విశ్వసించిన వాడు మృణాల్ సేన్. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో ఆయన 30కి పైగా సినిమాలు రూపొందించాడు.

మృణాల్ సేన్ 1923 మే 14న తూర్పు బెంగాల్ (ప్రస్తుతం బంగ్లాదేశ్) లోని ఫరీద్‌పూర్‌లో జన్మించాడు. 1940లో ఇంటర్ విద్య పూర్తి చేసుకొని కలకత్తా చేరుకున్నాడు. యవ్వనంలోనే స్పానిష్ సివిల్ వార్, ఫాసిస్ట్ వ్యతిరేక పోరాటాల వల్ల ప్రభావితుడయిన మృణాల్ సేన్ ఎస్‌ఎఫ్‌ఐలో కార్యకర్తగా పనిచేసాడు. తన కార్యరంగాన్ని పూర్తిగా ఇండియన్ పీపుల్స్ థియేటర్‌తో పెన వేసుకున్నాడు. అక్కడే పరిచయమయిన గీతా శోంను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.

డిగ్రీ చదువు పూర్తి అయిన తర్వాత సేన్ ఆర్థిక స్థితి దయనీయంగా ఉండింది. రోజూ తన కాలాన్ని అధిక శాతం ఇంపీరియల్ లైబ్రరీలో గడుపుతూ సినిమాకు సంబంధించిన అనేక పుస్తకాలు చదవడంతో పాటు చార్లీ చాప్లిన్ పైన ఒక పుస్తకం కూడా రాసాడు. 1947లో సత్యజిత్ రే, చిదానందదాస్ గుప్తా, నిమాయ్ ఘోష్‌లు ఏర్పాటు చేసిన సొసైటీలో చేరి ప్రపంచ సినిమాలను చూడడం ఆరంభించాడు. వారితో సినిమా చర్చల్లో పాల్గొనేవాడు. 1952లో దేశంలో మొదటిసారి జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రషోమాన్, ఓపెన్ సిటీ, బైసికిల్ తీఫ్ లాంటి సినిమాలు చూసి తన దృక్పథానికి పదును పెట్టుకున్నాడు. 1956లో మొదటి సినిమా 'రాత్ భోరు' తీసాడు. తన మొదటి ప్రయత్నాన్ని విఫల ప్రయత్నంగానే మృణాల్ సేన్ భావించాడు. తర్వాత 'నీల్ ఆకాశార్ నీచే' రూపొందించాడు. చైనా యువకుడికి బెంగాల్ యువతికి నడుమ ప్రేమానుబంధం ఆధారంగా తీసిన ఈ సినిమాను భారత ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గొప్ప సినిమా అని అభినందించారు. తర్వాతి చైనా యుద్ధ సమయంలో ఆ సినిమాను నిషేధించారు. మృణాల్ సేన్ మూడవ సినిమా 'బైసే శ్రావణ్' వెనిస్, లండన్ తదితర ఫెస్టివల్స్‌లో ప్రశంసల్ని అందుకుంది.



భారతీయ నవ్య సినిమా ప్రపంచానికి ఆధునికతను, ప్రగతి శీల భావనలను కూర్చిన సినీ వైతాళికుడు మృణాల్ సేన్. మొదట్లో సామాజిక వాస్తవవాద దృక్పథంతోనూ, తర్వాత అంతర్ముఖీనుడై ఆధునిక సినిమాకు భాష్యంగానూ సినిమాలు తీసి లెజెండరీ ఫిలిం మేకర్‌గా నిలిచాడు. సెల్యులాయిడ్ పైన తాత్వికతను ఆవిష్కరించాడు. కలకత్తా నగరం భాతీయ సినిమా రంగానికి అందించిన ముగ్గురు క్లాసిక్ ఫిలిమ్ మేకర్స్‌లో రిత్విక్ ఘటక్, సత్యజిత్ రేలతోపాటు మృణాల్ సేన్ కూడా ఒకరు.

ఫ్రెంచ్ మాస్టర్స్ ప్రభావంతో ఆ తర్వాతి కాలంలో మృణాల్ సేన్ సినిమా నిర్మాణ సరళిలో పెద్ద మార్పు వచ్చింది. వివరణాత్మక ధోరణి నుండి వైదొలిగి తనదయిన క్లాసిక్ ధోరణికి మారిపోయాడు. తర్వాత ఉన్నత వర్గాల పైన పేరడీగా 1965లో 'ఆకాష్ కుసుమ' సినిమా నిర్మించాడు. తర్వాత ఒడియా భాషలో 'మథిర మనిష' సినిమా తీసాడు. 1969లో మృణాల్ సేన్ తన సిగ్నేచర్ ఫిలిం 'భువన శోం'ను రూపొందించాడు. ఉత్పల్ దత్, సుహాసిని మూలేలు ప్రధాన పాత్రల్ని ధరించిన ఈ సినిమా ప్రముఖ రచయిత బంఫూల్ రాసిన చిన్న కథ ఆధారంగా నిర్మితమైంది. గ్రామీణ నగర అంతరాల్ని, మొనాటనీ, ఒంటరితనం తదితర అంశాల్ని ఆవిష్కరించిన హిందీ సినిమా అది. భారతీయ నవ్య సినిమా చరిత్రలో 'భువన శోం'ది గొప్ప స్థానం. ఆ తర్వాత మృణాల్ సేన్ తన రాజకీయ విశ్వాసాల బహిరంగ ప్రకరణలుగా చెప్పుకొనే కలకత్తా ట్రయాలజీ సినిమాలు వచ్చాయి. అప్పటి కలకత్తా నగరంలో పెల్లుబికిన రాజకీయ అంతర్మథన స్థితులు, ఉడికిపోతున్న సామాజిక స్థితిగతుల్ని ఈ మూడు సినిమాలు ప్రతిభావంతంగా చూపించాయి. మొదట 1970లో 'ఇంటర్వ్యూ' వచ్చింది. 1972లో 'కలకత్తా 71', 1973లో 'పదాతిక్' సినిమాలు వచ్చాయి. ఈ మూడు సినిమాలు కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన విభజన, ఎగిసిన నక్సలైట్ ఉద్యమం నేపథ్యంలో రూపొందాయి. అత్యంత విశ్లేషణాత్మకంగా నిర్మాణమయిన ఈ సినిమాలు ఆనాటి పరిస్థితులను ఆవిష్కరించాయి. తర్వాత సేన్ 1974లో 'కోరస్' సినిమా తీసాడు. ఇది జాతీయ స్థాయిలో ఉత్తమ సినిమాగా అవార్డును గెలుచుకొంది.

1976లో కె. రాజేశ్వర్ రావు నిర్మాణంలో మృణాల్ సేన్ తీసిన 'మృగయా' 1930ల నాటి స్థితిగతుల పైన తీసిన సినిమా. అడవిలో మనుషుల్ని చంపుతూ వున్న మృగాల్ని చంపితే ఓ యువకునికి బహుమతిచ్చిన వారే మనుషుల్ని పీక్కు తింటున్న మానవ మృగాన్ని చంపితే ఉరి శిక్ష వేస్తారెందుకని ప్రశ్నిస్తాడు ఈ సినిమాలో మృణాల్ సేన్. ఈ సినిమాకు భగవతీ చరణ్ పాణిగ్రాహి రచించిన కథ మూలం. ఈ సినిమాకు ఉత్తమ సినిమాగాను, సినిమాలో మొట్టమొదటి సారిగా నటించిన మిథున్ చక్రవర్తికి ఉత్తమ నటుడిగాను అవార్డులు వచ్చాయి. ఇక తెలుగులో 1977లో మృణాల్ సేన్ 'ఒక ఊరి కథ' తీసాడు. ప్రేమ్ చంద్ కథ ఆధారంగా రూపొందిన ఈ సినిమాకు తిక్కవరపు పట్టాభి రాం రెడ్డి నిర్మాత.

తర్వాత సేన్ 'ఏక దిన్ ప్రతిదిన్' , 'అకాలేర్ సంధానే', 'చాలచిత్ర', 'ఖరీజ్', 'ఖండహార్' తదితర సినిమాల్ని తీసాడు. ఫ్రెంచ్ ప్రభుత్వ సహకారంతో ఆయన తీసిన 'జెనెసిస్' రాజస్థాన్ ఎడారుల్లో నిర్మితమయి వినూత్న సినిమాగా పేరొందింది. బెర్లిన్ గోడ పగులగొట్టడం, తూర్పు యూరప్ దేశాల్లో కమ్యూనిజం విఫలం చెందడం తదితర నేపథ్యాలతో సేన్ తీసిన సినిమా 'మహా పృథ్వీ'. కలకత్తాలోని ఒక మధ్యతరగతి కుటుంబ నేపథ్యం లోంచి అంతర్జాతీయ రాజకీయాల్ని సేన్ చర్చిస్తాడు. తర్వాత తన 76 ఏళ్ల వయసులో సేన్ 'అంతరీన్' సినిమా తీసాడు. తన మొత్తం సినీ కెరీర్‌లో 27 ఫీచర్ ఫిలిమ్స్, 13 ఎపిసోడ్స్ టివి సీరియల్ తీసిన మృణాల్ సేన్ ప్రపంచ వ్యాప్తంగా సినిమాకు సంబంధించి భారతీయ ప్రగతి శీల సంతకం. ఎన్నో ఫిలిం ఫెస్టివల్స్‌లో ఆయన సినిమాలు ప్రదర్శితమై అవార్డులు అందుకున్నాయి. దేశంలో కూడా జాతీయ స్థాయిలో ఆయన సినిమాలు తమ ప్రత్యేకతను చాటుకున్నాయి. ఫిలిం సొసైటీ ఉద్యమంలో కూడా ఆయన కృషి గొప్పది. భారతీయ సినిమాకు సంబంధించి మృణాల్ సేన్ ఓ లెజెండ్.

■ వారాల ఆనంద్

2019లో మరింత ముందుకు

చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018లో చాలా సాధించామని.. కొత్త ఏడాదిలో మరింత ముందుకెళ్తామని సోమవారం పేర్కొన్నారు. 'విజయవాడ, విశాఖ, తిరుపతిలను మహానగరాలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలకు 2018లో శ్రీకారం చుట్టాం. నూతన సంవత్సరంలో ప్రజలు, రాష్ట్రం మరింత బాగుండాలి. ప్రతి ఒక్కరు, వారి కుటుంబాలు, బంధుమిత్రులు ఆనందంగా, సంతోషంగా ఉండాలి' అని ఆకాంక్షించారు.

2019



పరంజ్యోతి

కాలోపాసన చేసినవారే కాలాతీతులు



అనంత కోటి బ్రహ్మాండాలలో ఏ జీవిని చూసినా ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉంటుంది. సమస్త విశ్వ వ్యాపారాలూ కాలానికి లోబడి ఉంటాయి. కాలం మన చేతిలో ఉన్నదని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. నిశితంగా ఆలోచిస్తే కాలం ఎవరి చేతిలో లేదు. అందరూ కాలానికి లోబడి ఉండేవారే. ఈ కాలస్వరూపాన్ని కించిత్తు తెలుసుకుంటే జీవితం సఫలమౌతుంది. సమూర్తకాలం, అమూర్తకాలం అని కాలానికి రెండు ముఖాలు. కాలం అనంతం. కాలం అనాది. దానికి రూపం లేదు. ఎవరూ లెక్కించనూ లేరు. అటువంటి కాలం అమూర్తకాలం. అంటే వ్యావహారిక రూపం లేని కాలమన్న మాట. సమూర్తకాలమంటే కాలమానంలో వివిధ ప్రమాణాలు కలిగిన స్థితి. ఈ సమూర్తకాలంలోని అంశాలే లిప్త, క్షణం, నిమేషం, ఘడియ, విఘడియ, రోజు, వారం, నెల, అయనం, సంవత్సరం, కలియుగం, ద్వాపరయుగం, త్రేతాయుగం, కృతయుగం, మహాయుగం, మన్వంతరం, కల్పం మొదలైనవి. ఇలా అవలీలగా అనంతకాలప్రవాహాన్ని కూడా లెక్కించిన ఘనత మన ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తలదే. అలా లెక్కించటమే కాక వాటికి ఆధారస్తంభాలలాగా అనేక మహాపురుషుల పేర్లతో శకగణనం కూడా చేశారు. వేదములు ఆవిర్భవించిన నాటి నుండి కాలం విలువ తెలుసుకొనే ప్రవర్తించారు భారతీయులు.

'కాలో అశ్వో వహతి సప్త రశ్మిః
సహస్రాక్షో అజరో భూరి రేతాః'

..అని ఋగ్వేదం చెబుతున్నది. కాలమనే అశ్వానికి ఏడు పగ్గాలట. వేయి కళ్లట. దానికి ముసలితనమే లేదట. గొప్ప వీర్యవంతమైనది. ఋగ్వేదంలోని కాలసూక్తంలోనిదీ మంత్రం. కాలానికి వేయి కళ్లంటే.. కాలం చూపుల నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరని అర్థం. ఈ కాలమనే అశ్వాన్ని అధిరోహించి పూర్ణకుంభమై భగవంతుడు పలురూపాలలో దర్శనమిస్తున్నాడు. ప్రతినిత్యం అన్ని పూజలలో ఉపయోగించే పూర్ణకుంభం సాక్షాత్తూ ఆ భగవంతుడే అనే విషయాన్ని ఈ సూక్తం ద్వారా తెలుసుకోవచ్చు. పూర్ణకుంభం అనే ప్రయోగం తొలిసారిగా కనబడేది ఈ సూక్తంలోనే. సమస్త జీవుల లోపల, బయటా వ్యాప్తమై ఉన్న వెలుగు, ఆకాశమూ ఇవన్నీ కాలమే. ఈ భూమి, ఆకాశం, జలాలు, శక్తి, దిక్కులు.. కాలానికి లోబడి కాల మహిమ చేత పుట్టినవే. భూతము (జరిగినది), భవ్యం (జరుగవలసినది).. ఈ రెండూ కాలానికి అవయవాలు. సమస్తజీవులు, అద్భుతాలకు ఆలంబనమైన అంతులేని విశ్వమూ, ఈ విశ్వాన్ని సృజించి, పాలించే దైవమూ అన్నీ కాలరూపాలే. కాలం నుంచి పుట్టిన సమస్త లోకాలు, వాటిని పాలించే లోకనాథులు తిరిగి కాలగర్భంలోనికే చేరిపోతారు. ఇటువంటి కాలాన్ని ఉపాసించడానికి ఉపాయమే యజ్ఞం. అది సర్వసిద్ధి ప్రదాయకమని కాల సూక్తం చెబుతోంది. ప్రతి జీవికీ ఆకలి అనేది తప్పని విషయం. ఆయా జీవులు తమకు తగిన ఆహారమును స్వీకరిస్తుంటాయి. అయితే విశ్వమంతటినీ నిర్విరామంగా భుజిస్తుంటుంది కాలం. ఈ విషయాన్ని తెలుసుకుని కాలాన్ని అమూర్తరూపంలో ఆరాధించేవారు కాలానికి ప్రతినిధులు కాగలుగుతారు. కాలాన్ని సమూర్తరూపంలో సేవించేవారు కాలగర్భంలో పెద్ద బహుబీజఫలంలో విత్తనాలలాగ ఇమిడి ఉంటారట. ఈ విషయాలను తెలుసుకుని కాలోపాసన చేసేవారికి కాలం వశమై ఉంటుంది. వారు కాలాతీతులు కాగలుగుతారు.

- ఆచార్య రాణి సదాశివ మూర్తి



కొత్త కొలువుల పండగ

- 1,386 పోస్టులు.. 7 నోటిఫికేషన్లు
- ఏపీపీఎస్సీ వెబ్‌సైట్లో వివరాలు

అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాది వస్తూనే రాష్ట్రంలోని నిరుద్యోగులకు కొలువుల పండగను తీసుకొచ్చింది. వివిధ ప్రభుత్వ విభాగాలు, పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 1,386 పోస్టులను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీ సోమవారం 7 నోటిఫికేషన్లు విడుదల చేసింది. గ్రూప్-1, గ్రూప్-2 సర్వీసెస్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్లు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ పోస్టులు ఉన్నాయి. నోటిఫికేషన్లను వెబ్‌సైట్(https://psc.ap.gov.in)లో ఉంచారు.

169 పోస్టులతో గ్రూప్-1

ప్రధానమైన గ్రూప్-1 సర్వీసెస్‌లో 169 పోస్టుల భర్తీకి సోమవారం నోటిఫికేషన్ విడుదలైంది. ఏదైనా డిగ్రీ చదివిన అభ్యర్థులు జనవరి 7 నుంచి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష ఫీజును జనవరి 27వ తేదీ రాత్రి 11.59లోపు చెల్లించాలి. జూన్ 10 నుంచి 22 వరకు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో మెయిన్స్ నిర్వహిస్తారు. మార్చి 10న నిర్వహించే స్ర్కీనింగ్ టెస్ట్‌లో 2 పేపర్లు 120 మార్కుల చొప్పున నిర్వహిస్తారు. కన్వెన్షన్ టైపులో నిర్వహించే మెయిన్స్‌లో 150 మార్కులకు తెలుగు, 150 మార్కులకు ఇంగ్లీషులో తప్పనిసరి ఉత్తీర్ణతా పరీక్షలు ఉంటాయి. అనంతరం, 150 మార్కుల చొప్పున 5 పేపర్లు నిర్వహిస్తారు. అంటే, 750 మార్కులకు మెయిన్స్ ఉంటుంది. ఇంటర్వ్యూ 75 మార్కులకు ఉంటుంది. అభ్యర్థులు దరఖాస్తు రుసుము రూ.250, పరీక్ష ఫీజు రూ.120 చెల్లించాలి.

446 పోస్టులతో గ్రూప్-2

446 పోస్టులతో గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ అయింది. వీటిలో 292 నాన్ ఎగ్జిక్యూటివ్, 154 ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి. డిగ్రీ అభ్యర్థులు జనవరి 10 నుంచి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష ఫీజును 30 రాత్రి 11.59లోపు చెల్లించాలి. మే 5న స్ర్కీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. జూలై 18, 19 తేదీల్లో మెయిన్స్ నిర్వహిస్తారు.ఆఫ్‌లైన్‌లో నిర్వహించే స్ర్కీనింగ్ టెస్ట్‌లో 150 ప్రశ్నలు ఉంటాయి. ఆన్‌లైన్‌లో నిర్వహించే మెయిన్స్‌లో 450 ప్రశ్నలు ఉంటాయి. దరఖాస్తు ఫీజు కింద రూ.250, ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.80 చెల్లించాలి.

43 పోస్టులతో ఎఫ్‌డీవో నోటిఫికేషన్

43 ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్(ఎఫ్‌డీవో) పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిషరీస్ సర్వీస్‌లో బ్యాచ్‌లర్ డిగ్రీ చేసిన అభ్యర్థులు అర్హులు. జనవరి 17 నుంచి ఫిబ్రవరి 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష ఫీజును ఫిబ్రవరి 7 రాత్రి 11.59లోపు చెల్లించాలి. మే 21, 22 తేదీల్లో మెయిన్స్ నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలు ఆబ్జెక్టివ్ టైపులోనే నిర్వహిస్తారు. ఆన్‌లైన్‌లో నిర్వహించే మెయిన్స్‌లో 450 ప్రశ్నలు ఉంటాయి. అప్లికేషన్ ఫీజు రూ.250, ప్రాసెసింగ్ ఫీజు రూ.120 చెల్లించాలి.

10 పోస్టులతో ఏఐఎఫ్ నోటిఫికేషన్

10 పోస్టులతో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ నోటిఫికేషన్‌ను ఏపీపీఎస్సీ జారీచేసింది. ఫిషరీస్ టెక్నాలజీలో డిప్లొమా లేదా పీజీ డిప్లొమా అభ్యర్థులు జనవరి 18 నుంచి ఫిబ్రవరి 8 వరకు దరఖాస్తు చేసుకోవాలి. ఫీజును ఫిబ్రవరి 7రాత్రి 11.59లోపు చెల్లించాలి. మే 21, 22 తేదీల్లో మెయిన్స్ నిర్వహిస్తారు. ఆన్‌లైన్‌లో నిర్వహించే మెయిన్స్‌లో 300 ప్రశ్నలు ఉంటాయి. ఫీజు రూ.250, ప్రాసెసింగ్ ఫీజు రూ.80 చెల్లించాలి.

అన్ని ఉద్యోగాలకు కామన్ నిబంధనలు

- 2018 జూలై ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండి 42 ఏళ్ల వయసు మించని అభ్యర్థులు అర్హులు.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు మరో 5 ఏళ్లు, పీహెచ్ అభ్యర్థులకు 10 ఏళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుంది.
- దరఖాస్తుల సంఖ్య 25 వేలకు మించితే స్ర్కీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు.
- స్ర్కీనింగ్ టెస్ట్ ఆఫ్‌లైన్‌లోను, మెయిన్స్‌ను ఆన్‌లైన్‌లోను నిర్వహిస్తారు
- దరఖాస్తులు 25 వేలలోపు వస్తే నేరుగా మెయిన్స్ ఒక్కటే ఉంటుంది.
- రాత పరీక్షలో నెగిటివ్ మార్క్ ఉంటుంది.

తాజా నోటిఫికేషన్ల వివరాలు..

	నోటిఫికేషన్ నెంబరు	పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	దరఖాస్తుల స్వీకరణ
1	23/2018	పాలిటెక్నిక్ లెక్చరర్లు	405	06.02.2019 నుంచి 27.02.2019
2	24/2018	ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్	43	17.01.2019 నుంచి 08.02.2019
3	25/2018	గ్రూప్-2 సర్వీసెస్	446	10.01.2019 నుంచి 31.01.2019
4	26/2018	గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్	308	05.02.2019 నుంచి 26.02.2019
5	27/2018	గ్రూప్-1 సర్వీసెస్	169	07.01.2019 నుంచి 28.01.2019
6	28/2018	అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్	10	18.01.2019 నుంచి 08.02.2019
7	29/2018	డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్స్	5	22.01.2019 నుంచి 12.02.2019

చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	9.5	27.5
ఏలూరు	11.0	31.0
విశాఖపట్నం	12.2	26.8
గుంటూరు	12.8	28.6
విజయవాడ	15.8	27.5
చిత్తూరు	19.0	29.0

చంపేస్తున్న చలి


రాష్ట్రంలో చలి చంపేస్తోంది. రాత్రితో పాటు పగటిపూట కూడా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ఉత్తర, ఈశాన్య నుంచి చలిగాలులు వీస్తుండటంతో గజగజలాడుతున్నారు. స్వెటర్లు, మాస్కులు లేకుండా ఇంటి నుంచి అడుగు తీసి బయట పెట్టేందుకు ప్రజలు భయపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 5 డిగ్రీలు, వికారాబాద్‌లో 5.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండు రోజుల పాటు చలిగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ డైరెక్టర్ వైకే రెడ్డి తెలిపారు. చలి తీవ్రతను తట్టుకోలేక సంగారెడ్డి జిల్లా కంగ్టిలో నెల రోజుల శిశువు ప్రాణాలు కోల్పోయింది. నిర్మల్ జిల్లా మందపల్లిలో చలి తీవ్రతతో ఎమ్మ సునీత(40) మరణించింది.



'తలాక్'తో బీజేపీ మా ఇళ్లలోకి చొరబడుతోంది

ట్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెట్టి బీజేపీ మా(ముస్లిం) ఇళ్లలో చొరబడేందుకు ప్రయత్నిస్తోంది. ఇది మా కుటుంబ జీవితాల్లో చిచ్చుపెడుతోంది. దీని వల్ల ముస్లిం మహిళలకు, పురుషులకు ఆర్థికంగా కూడా కష్టాలు తప్పవు. ఈ విషయం నాకూ తెలుసు. విడాకుల వల్ల ఇబ్బంది పడ్డ వారిలో నేను ఉన్నాను.

- మెహబూబా ముఫ్తీ, కశ్మీర్ మాజీ సీఎం



'సొహ్రాబుద్దీన్' దర్యాప్తును చంపేసిందెవరు?

'సొహ్రాబుద్దీన్‌ను ఎవరూ చంపలేదు' అనడం కంటే.. ఆ కేసు దర్యాప్తును ధ్వంసం చేసిందెవరు?' అని రాహుల్ అడిగి ఉండాల్సింది. అదే సరైన ప్రశ్న. వ్యవస్థలకు స్వాతంత్ర్యం కావాలని ఇంత ఆలస్యంగా ఆందోళన చెందుతున్న మీరు అధికారంలో ఉన్నప్పుడు సీబీఐతో ఎలా వ్యవహరించారో గుర్తు చేసుకోండి.

- అరుణ్ జైట్లీ, కేంద్ర మంత్రి



విద్యుద్దీపాలు, పుష్పాలంకరణలో శ్రీవారి ఆలయం

బోసిపోయిన తిరుమల!

తిరుమల, డిసెంబరు 31: తిరుమల కొండపై నూతన సంవత్సర సందడి కనపించడం లేదు. సాధారణంగా కొత్త ఏడాది ప్రారంభం రోజున శ్రీవారిని దర్శించుకుంటే మంచిదన్న ఉద్దేశంతో పెద్దసంఖ్యలో భక్తులు, వీఐపీలు తరలి వస్తుంటారు. ఈసారి మాత్రం అలాంటి వాతావరణం లేదు. జనవరి 1న ఆలయాల్లో ప్రత్యేక పూజలు వద్దంటూ గతేడాది ఏపీ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ సర్క్యులర్ జారీ చేసిన నేపథ్యంలో అప్పట్లో పెద్దగా అలంకరణలు చేయలేదు. అయితే హిందూ దేవాలయాల్లో నూతన సంవత్సరం వేడుకలు చేసుకోవచ్చని హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లకు మరికొన్ని అలంకరణలు జతచేసి ఆలయానికి పుష్ప, విద్యుత్ దీపాల అలంకరణలు చేశారు. వీఐపీ బ్రేక్‌పై పలు ఆంక్షలు విధించడంతో ఈసారి ప్రముఖుల రాక బాగా తగ్గింది. వీఐపీ స్వయంగా వస్తేనే బ్రేక్ టికెట్లు ఇస్తామని, సిఫారసు లేఖలు స్వీకరించబోమని టీటీడీ స్పష్టం చేయడంతో లేఖలతో భక్తులు రాలేదు. సామాన్య భక్తుల రద్దీ కూడా సాధారణ రోజుల కంటే తక్కువగా ఉంది. క్యూలైన్లు, కంపార్టుమెంట్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. సోమవారం 2- 3గంటల్లోనే శ్రీవారి దర్శనం పూర్తయింది.



శ్రీవారి దర్శనానికి జాన్వీ కపూర్

దివంగత సినీనటి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ సోమవారం రాత్రి తిరుమలకు వచ్చారు. నూతన ఏడాది సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి అలిపిరి మెట్లమార్గంలో తిరుమల చేరుకున్న ఆమె మంగళవారం శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. జాన్వీని ఆలస్యంగా గుర్తించిన అభిమానులు ఆమెతో మాట్లాడేందుకు ఉత్సాహం చూపారు.

ఆలస్యం వద్దు.. రైల్వే జోన్ ప్రకటించండి: అవంతి

న్యూఢిల్లీ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఏ మాత్రం ఆలస్యం చేయకుండా విశాఖపట్టణం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటును ప్రకటించాలని టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం లోక్‌సభ జీరో అవర్‌లో ఈ అంశంపై మాట్లాడారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్, వాల్తేర్ డివిజన్లతో రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తామని విభజన సమయంలో ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లోని వాల్తేర్ డివిజన్ అధిక రెవెన్యూ సాధిస్తున్నదని, పోర్టులతో పాటు అనేక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఈ ప్రాంతంలో ఉన్నాయని ఎంపీ అవంతి శ్రీనివాస్ వివరించారు.

నేడు విజయవాడకు పవన్

విజయవాడ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంగళవారం విజయవాడ వస్తున్నారు. ఇక్కడి రాష్ట్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలకు ఆయన అందుబాటులో ఉంటారు. నూతన సంవత్సర వేడుకలను ఆయన తొలిసారి విజయవాడలో నిర్వహించబోతున్నారు.

'బేడ, బుడగ' రిజర్వేషన్లపై జేసీ శర్మ నివేదిక

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): బేడ, బుడగ జంగాల యువతకు విద్యాసంస్థల్లో, ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై సిఫారసులను కోరుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సోమవారం నివేదిక సమర్పించింది. మాజీ ఐఏఎస్ అధికారి జేసీ శర్మ ప్రజావేదిక వద్ద ముఖ్యమంత్రిని కలిసి నివేదిక అందించారు.

కష్టించి పనిచేస్తున్నారు

- రాష్ట్రాభివృద్ధికి అధికారుల దన్ను
- కొత్త సంవత్సరంలో మరింత పురోగతి
- సీఎం చంద్రబాబు ఆకాంక్ష
- ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లకు హరిత బెర్మ్‌పార్క్‌లో న్యూ ఇయర్ ట్రీట్



అఖిల భారత సర్వీస్ అధికారుల విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ తదితర అధికారులు

విజయవాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేయనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఎంత గానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబసభ్యులు తోడుగా ఉండడం వల్ల వారంతా రాష్ట్రం కోసం కష్టించి పనిచేశారని అభినందించారు. నూతన సంవత్సరాగమనాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి హరిత బెర్మ్‌పార్క్‌లో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులకు ప్రత్యేక ట్రీట్ కార్యక్రమం జరిగింది. సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠా, డీజీపీ ఆర్పీ ఠాకూర్ సహా అధికారులందరినీ ఆయన పేరుపేరునా పలకరించారు. వారితో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా కొద్ది సేపు మాట్లాడారు. నూతన సంవత్సరంలో కూడా రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతుందని ఆకాంక్షించారు. హైదరాబాదును ఏ విధంగా మొదలు నుంచి అభివృద్ధి చేశామో.. రాజధాని అమరావతిని కూడా అభివృద్ధి చేసుకుంటున్నామని.. ఇందుకు అందరూ కృషిచేస్తున్నారని ప్రశంసించారు.

అలుపెరుగని నేత చంద్రబాబు: యూపీ మంత్రి



అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): 'అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో మీరే నాకు స్ఫూర్తి. ప్రజలకు సేవ చేయాలన్న తపనతో నిరంతరం శ్రమించే నేత మీరు. పాలన ద్వారా అనునిత్యం ప్రజలకు మంచి చేయడానికి మీరు పడుతున్న తపన ఆదర్శనీయం' అని ఉత్తరప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి సతీశ్ మహనా ఏపీ సీఎం చంద్రబాబును ప్రశంసలతో ముంచెత్తారు. సోమవారం ఉండవల్లిలోని సీఎం నివాసంలో చంద్రబాబును ఆయన కలిశారు. యూపీలోని ప్రయాగలో జనవరి 15 నుంచి జరిగే కుంభమేళ ఉత్సవంలో పాల్గొనాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తరపున ఆహ్వానపత్రిక అందజేశారు. వారణాసిలో జనవరి 21 నుంచి 3 రోజులు జరిగే 'ప్రవాస భారతి' దినోత్సవానికి కూడా హాజరు కావాలని చంద్రబాబును కోరారు. 'మీరు ఆ నాడు హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని, యూపీలో అమలు చేశాను. మీ హయాంలో రాష్ట్రాభివృద్ధి, పాలనా వ్యవహారాల్లో సాధిస్తున్న ప్రగతి దృష్ట్యా మిమ్మల్ని సీఈవో అని ముద్దుగా పిలుచుకునే వారం' అన్నారు.

భారీ ఆస్తులకు బినామీ!

- రాజకీయ నేతలతో సన్నిహిత సంబంధాలు
- ఉన్నతాధికారులకు నమ్మకస్తుడిగా గుర్తింపు
- వారు ఇచ్చే డబ్బుతో రియల్ వ్యాపారంలోకి...
- ఐదేళ్లలోనే పెద్దఎత్తున ఆస్తుల కొనుగోలు
- 110కోట్ల ఆస్తులతో ఏసీబీకి చిక్కిన దివాకర్ నేపథ్యం

ఏలూరు క్రైం/ఉండ్రాజవరం/తణుకు, డిసెంబరు 31: రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలు... ఉన్నతాధికారులతో పరిచయాలు.. అందరికీ నమ్మకస్తుడిగా గుర్తింపు. నీటిపారుదల శాఖలో జూనియర్ అసిస్టెంట్ దివాకర్‌కు ఇవే పెట్టుబడులయ్యాయి. తెర వెనుక ఉంటూ పెద్దలు ఇచ్చే సొమ్మును రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి భారీగా మళ్లించి వారికి బినామీగా మారాడు. ఐదేళ్లలోనే కళ్లు చెదిరే ఆస్తులు కూడబెట్టి చివరకు ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం పాలంగికి చెందిన రాంపల్లి సత్యఫణి దత్తాత్రేయ దివాకర్ అలియాస్ ఎస్.పి.డి.దివాకర్ రూ.110కోట్ల ఆస్తులతో పట్టుపడటం సంచలనం కలిగింది. సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదే చర్చ నడిచింది. జూనియర్ అసిస్టెంట్‌గా ఇండివిడ్యువల్ హౌస్‌హోల్డ్ శానిటరీ లెట్రిన్ స్కీమ్స్‌కు సంబంధించిన ఫైళ్లు మాత్రమే దివాకర్ చూసేవాడు. రోజూ రాత్రి 7, 8గంటల వరకు ఆఫీసులోనే ఉండేవాడని చెబుతున్నారు. అయితే అతని సీటుకు అంత ఆదాయం సంపాదించడం కష్టమని, ఎవరికో బినామీగా మారి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2017 అక్టోబరు నుంచి దీర్ఘకాలిక సెలవులో ఉండటంతో అతడిని మాతృశాఖ అయిన జిల్లా పరిషత్‌కు సరెండర్ చేస్తూ ఆరు నెలల క్రితమే నీటిపారుదల శాఖ అధికారులు లేఖ రాశారు. సాధారణ జీవనం సాగించే దివాకర్ కుటుంబం అకస్మాత్తుగా 2012నుంచి ఆస్తులను ఎడాపెడా కొనుగోలు చేసినట్లు ఏసీబీ తనిఖీల్లో వెల్లడైంది. దీంతో రూ.110కోట్ల విలువైన ఆస్తులు ఏ విధంగా సంపాదించాడనే దానిపై అధికారులు విచారణ చేపట్టారు. కాగా, జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి సోదరుడితో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో దివాకర్‌కు భాగస్వామ్యం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. భారీగా పెట్టుబడులు పెట్టి గుంటూరులో ఏడెకరాల భూములు కొని, లేఅవుట్లు వేశారని చెబుతున్నారు. కొంతమంది ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఇతనిపై నమ్మకంతో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయిస్తున్నట్లు సమాచారం. ఈ విధంగా ఐదేళ్ల వ్యవధిలో పెద్ద మొత్తంలో ఆస్తులు కూడబెట్టాడనే ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ నాయకులు, అధికారులతో పరిచయాల నేపథ్యంలోనే పెద్దఎత్తున వ్యాపార లావాదేవీలు జరిపినట్లు సమాచారం. కొన్నేళ్ల క్రితం పాలంగిలో ఇల్లు కొనుగోలు చేసిన దివాకర్ దాన్ని అధునాతనంగా తయారు చేసుకున్నాడు. ఆయనతో పాటు తల్లి సుబ్బలక్ష్మి, సోదరుడు నివసిస్తున్నారు. సోదరుడికి కొన్ని నెలల క్రితం వివాహమైంది. దివాకర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారని తెలియడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని ఏలూరులోని ఆ శాఖ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

దుర్గమ్మ దర్శనానికి సంప్రదాయ దుస్తులు

విజయవాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): బెజవాడ కనకదుర్గమ్మ భక్తులు ఇకపై సంప్రదాయ దుస్తుల్లో దర్శనానికి రావాల్సిందే. నూతన సంవత్సరం ప్రారంభం నుంచి ఈ నిబంధన అమలు కానుంది. జనవరి 1నుంచి సంప్రదాయ దుస్తుల్లో వచ్చినవారినే లోపలకు అనుమతించాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని ఈవో కోటేశ్వరమ్మ నిర్ణయించారు. పురుషులు పంచె, ధోవతి, ప్యాంటు, చొక్కా ధరించి వచ్చినా దర్శనానికి అనుమతిస్తారు. మహిళలు చీర, చుడీదార్‌లో రావచ్చు. జీన్స్ ప్యాంట్లు, టీషర్టులు, ఇతర పొట్టి దుస్తులతో వచ్చేవారిని మాత్రం అనుమతించరు. ఇలాంటివారు దుస్తులు మార్చుకోవడానికి వీలుగా కొండపై రిసెప్షన్ సమీపంలో ప్రత్యేకంగా ఓ గదిని కూడా ఏర్పాటు చేశారు. మహిళా భక్తులకు అమ్మవారి చీరలను తక్కువ ధరకే విక్రయించనున్నారు.

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం

ఫిట్‌గా ఉందాం...!

ఇలా చేయండి

'ఈ ఏడాది ఎట్లాగైనా ఎక్సర్‌సైజులు చేసి ఫిట్‌గా ఉండాలి'... ప్రతీ ఏడాది జనవరి 1కి ఫిట్‌నెస్‌కు సంబంధించి రెజల్యూషన్ పాస్ చేస్తుంటారు చాలామంది. అయితే ఆచరణలో చూపడంలోనే ఉంది అసలు సవాల్. ఎక్సర్‌సైజ్ చేయడం అలవాటు చేసుకుంటే అనుకున్న లక్ష్యాలు చేరుకోవడం అంత కష్టమేం కాదు. 'ఏదైనా ఒక అలవాటును కొనసాగించడానికి లేదా మానేయడానికి 21 రోజులు సరిపోతుంది. 21 రోజుల తర్వాత కూడా మీరు ఒక అలవాటును కొనసాగిస్తున్నారంటే మీరు గాడీలో పడి ఆరోగ్యకరమైన జీవనశైలికి అలవాటు పడతారని' అంటున్నారు ఫిట్‌నెస్ నిపుణుడు విజయ్ గంధం. న్యూ ఇయర్ సందర్భంగా ఆయన చెప్పిన కొన్ని ఫిట్‌నెస్ సూత్రాలు...

నిజాయితీ ముఖ్యం: తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండండి. వర్కవుట్స్ కోసం సమయం కేటాయించండి. బీజీగా ఉన్నప్పటికీ వీలు చేసుకొని ఫిట్‌నెస్‌పై ప్రతిరోజు దృష్టిసారించండి.

లక్ష్యాన్ని మర్చిపోవద్దు: బరువు తగ్గడం, ఫిట్‌గా ఉండటం... ఇలా మీ లక్ష్యం ఏదైనా కావొచ్చు. ఒక లక్ష్యం పూర్తయిన తర్వాత మరొక లక్ష్యం మీద ఫోకస్ చేయండి. అన్నీ కలగలిపి చేసేందుకు ప్రయత్నించకండి.

స్మార్ట్ టార్గెట్స్: సాధ్యమయ్యే వాటినే ముందుగా ఎంచుకోండి. మీరు ఎంత మెరుగయ్యారో అంచనా వేసుకోండి. శరీరంలో కొవ్వు ఎంత ఉంది? ఎముకల పరిమాణం, కండరాల సైజు, శరీరంలో నీటి పరిమాణం వంటి అంశాలను తెలుసుకోండి.

బాధ్యతగా ఉండండి: మిమ్మల్ని మీరే ఉత్సాహపర్చుకోవడం ద్వారా మీ లక్ష్యాలను తొందరగా చేరుకుంటారు. మీ ఫిట్‌నెస్ ప్రణాళికను అమలుచేసేందుకు అడుగులు వేయండి.

సెలబ్రేట్ ది సక్సెస్: రోజూ జిమ్‌కు వెళ్లడం, క్రమక్రమంగా ఫిట్‌గా మారడం మీరు సాధించే విజయాలన్న సంగతి మర్చిపోవద్దు.



కొత్తగా ప్రారంభిద్దాం!

నూతన సంవత్సరం వచ్చేసింది. జనవరి 1న శుభాకాంక్షల జల్లు... రోజంతా సరదాలు... ఒళ్లంతా తుళ్లింతలు... ఓహ్ చెప్పలేనంత జోష్! ఇది ఎప్పుడూ ఉండేదే! అలా కాకుండా ఈసారి కాస్త కొత్తగా ప్రయత్నించండి. మన చుట్టూ ఉన్నవారితోనే కాదు... మనతో బంధం కలుపుకున్న వారు, అనుబంధం పెంచుకున్న వారి గురించీ ఆలోచించండి. ఈ రోజును ఏడాదంతా గుర్తు పెట్టుకొనేలా ఉండాలంటే...

వేడుక



ఫ్యామిలీ గెట్ టుగెదర్

మీ కుటుంబమంతా ఒకే చోట కలిసి విందు చేసుకొని ఎన్నాళ్లయిందో ఒకసారి గుర్తు తెచ్చుకోండి. ఈ రోజుల్లో ఎవరికి వాళ్లు ఎవరి పనుల్లో వారు బిజీగా గడుపుతున్నారు. అందుకే కుటుంబంతో కలిసి గడిపేందుకు ఈ రోజును కేటాయించండి. పిల్లలతో గడిపేందుకు సమయం దొరకట్లేదనుకునేవాళ్లు కొత్త సంవత్సరాన్ని ఫ్యామిలీ గెట్ టుగెదర్‌తో ప్రారంభించండి. ఆ సంతోషం ఏడాదంతా మీకెంతో ఆత్మసంతృప్తినిస్తుంది.

సాయం

మీరు పార్టీకి ఖర్చు చేసే మొత్తంతో కొందరికి నెలంతా గడుస్తుంది. అలాంటి వారికి ఏదైనా సాయం చేయండి. నిరుపేద పిల్లలకు మంచి మంచి బొమ్మలు, దుస్తులు కొనివ్వండి. వారి కళ్లల్లో ఆనందం, హృదయంలో నుంచి పొంగే ప్రేమ మీకు ఏడాదంతా గుర్తుండిపోతుంది.

ఇంట్లో విందు

మీ బంధువుల్ని, స్నేహితుల్ని ఇంటికి పిలిచి చక్కని విందు ఏర్పాటు చేయండి. వారికి ఇష్టమైన డిషెస్‌ని మీరే స్వయంగా తయారు చేయండి. రుచి ఎలా ఉంటుందో అన్న ఆలోచన వద్దు. మీరే వండి వడ్డించారంటే... అతిథులకు ఆ ఆనందమే వేరు. అంతే కాదు... అతిథుల రాక వల్ల కొత్త సంవత్సరం ప్రారంభం నాడు స్నేహితులు, బంధువులతో మీ ఇల్లు కళకళలాడుతుంది.

బహుమతులు

'జాయ్ ఆఫ్ గివింగ్' తెలుసు కదా! ఏదైనా తీసుకుంటే వచ్చే ఆనందం కన్నా మనమే ఇతరులకు ఇస్తే ఆ ఫీలింగే వేరు. మీ కుటుంబ సభ్యులు, స్నేహితుల కోసం బహుమతులు కొనండి. వీలైతే వారి ఇంటికి వెళ్లి సర్‌ప్రైజ్ చేసి, బహుమతులు చేతులో పెట్టండి. ఇది మన సంప్రదాయం కూడా!

టూర్ ప్లాన్

టూర్ అంటే వారం పది రోజులు వెళ్లక్కర్లేదు. దగ్గర్లో ఏదైనా మంచి టూరిస్ట్ స్పాట్ ఉంటే వెళ్లిరావచ్చు. పార్టీకి కేటాయించిన బడ్జెట్‌తో ఫ్యామిలీతో కలిసి హాయిగా ఆ రోజంతా ఆస్వాదించవచ్చు. ఇంతకు మించిన ఆనందం మీకు మరే పార్టీలోనూ దొరకదు.



ఇంటి అలంకరణ

కొత్త సంవత్సరంలో మీ ఇంటిని కొత్తగా మార్చేయండి. జనవరి 1న సాధారణంగా అందరూ ఇంట్లోనే ఉంటారు. కాబట్టి ఇంటిని అలంకరించేందుకు ఇంతకంటే మంచి సమయం ఉండదు. పార్టీకి ఖర్చు చేసే డబ్బుతో ఏవైనా డెకొరేటివ్ ఐటెమ్స్ కొని, ఇంటిని చక్కగా అలంకరించండి. విద్యుత్ కాంతులు అద్దండి. పార్టీతో ఒక్క రోజు ఆస్వాదిస్తారేమో కానీ... ఇంటి అలంకరణ చూసినప్పుడల్లా మీ మనసు ఆనందంతో ఉప్పొంగుతుంది.

కొత్తగా ఏదైనా

కొత్తగా ఏదైనా నేర్చుకోవడానికి నూతన సంవత్సరానికి మించిన సందర్భం, ప్రేరణ ఇంకొకటి ఉండదు. కొత్త కొత్త ఆటలు ఆడటం మొదలు పెట్టండి. ఆ ఆటలను ఇకపై వీకెండ్స్‌లో క్రమం తప్పకుండా ఆడుతుంటే వినోదానికి వినోదం... శారీరక పరిశ్రమ... రెండూ కలుగుతాయి. దీనివల్ల రెట్టించిన ఉత్సాహంతో తిరిగి మీ దైనందిన కార్యకలాపాల్లో నిమగ్నమవగలుగుతారు.

బంధువులను కలవండి

బిజీ లైఫ్‌లో బంధువుల ఇళ్లకు వెళ్లడం కాదు కదా... కనీసం వారికి ఫోన్ చేసి పలకరించే తీరిక ఉండట్లేదు చాలామందికి. అందుకే ఈ రోజు బంధువుల ఇళ్లకు వెళ్లండి. వారితో కలిసి కాస్త సమయం గడపండి. మంచి బహుమతులు ఇవ్వండి. మీరు ఉండేది అక్కడ ఒక్క పూటే అయినా వారికి ఆ సమయం ఎప్పటికీ మధుర జ్ఞాపకంగా గుర్తుండిపోతుంది.

అమ్మ... నాన్నకు కానుక

ఉద్యోగాలు, చదువులు, పిల్లలు... రకరకాల కారణాలతో చాలా మంది సొంతూళ్లల్లో తల్లితండ్రులను వదిలేసి దూర ప్రాంతాల్లో ఉంటున్నారు. ఈ ఏడాది తొలి రోజున అమ్మానాన్నల్ని పలకరించి, వారి ఆరోగ్యం గురించి ఆరా తీయండి. ఆస్పత్రి ఖర్చులు, మందులు, ఇతర అవసరాలేంటో తెలుసుకోండి. ఇలాంటి సమయంలో వారికి తోడుగా ఉంటే వచ్చే ఆనందం... మీకు లక్షల రూపాయలు వెచ్చించినా రాదని గమనించండి.

అనాథలతో..

అనాథలు, వికలాంగులు, వృద్ధుల కోసం చాలా ఆశ్రమాలు ఉన్నాయి. వారి జీవితంలో ఏ వేడుకా ఉండదు. అలాంటి చోటికి వెళ్లి సెలబ్రేట్ చేసుకోండి. మీకు ఉన్నంతలో వారికి అవసరమైన వస్తువులు కొనివ్వండి. ఆ ఒక్క రోజు వారికి మీరిచ్చే ఆనందం వెలకట్టలేనిది.



మీకు తెలుసా?

గమ్మత్తుగా...

కొత్త సంవత్సరం వచ్చిందంటే ప్రపంచమంతా సందడే! స్థానిక సంప్రదాయాలూ, సంస్కృతులకు అనుగుణంగా న్యూ ఇయర్ సంబరాలు దేశదేశాల్లో ఘనంగా సాగుతాయి. ఈ వేడుకల్లో ఆసక్తికరమైన అంశాలూ, గమ్మత్తైన విశేషాలూ ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని..

ఫస్ట్ సమోవా... లాస్ట్ సమోవా!



ప్రపంచంలో మొట్టమొదట నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యే ప్రదేశం సమోవా. దాదాపు 3,500 ఏళ్ళ చరిత్ర కలిగిన దేశం ఇది. దీనికి తూర్పున సుమారు 220 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమెరికన్ సమోవా మాత్రం ఒక రోజు ఆలస్యంగా ఈ సంబరాలు జరుగుతాయి. అమెరికాలో అంతర్భాగం కాని భూభాగం ఇది. ఇంత దగ్గరలో ఉన్న ప్రాంతాల మధ్య అంత వ్యత్యాసం రావడానికి కారణం అంతర్జాతీయ తేదీ రేఖ! దానివల్ల రెండు ప్రాంతాల మధ్యా సుమారు 25 గంటల వ్యత్యాసం ఉంటోంది!

వేడుకల్లో మేలుబంతి!

న్యూ ఇయర్ సందర్భంగా న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్‌లో జరిగే ఈవెంట్ ఓ అద్భుతం. 12 అడుగుల వెడల్పుతో, సుమారు 5,400 కిలోల బరువు ఉండే వాటర్‌ఫోర్డ్ క్రిస్టల్ బాల్‌ను డెబ్భై అడుగుల పొడవైన జెండా స్తంభం మీద ఉంచుతారు. రాత్రి 11:59 గంటలకు ఆ బంతి కిందకు జారడం మొదలవుతుంది. సరిగ్గా 12 గంటలకు నేలకు తాకుతుంది. ఆ క్షణమే బాణాసంచా పేలుళ్ళూ, ప్రజల హర్షాతిరేకాలతో వేడుకలు ప్రారంభమవుతాయి. 1907 నుంచీ కొనసాగుతోంది.

108 గంటలు మోగాల్సిందే!



జపాన్‌లో కొత్త సంవత్సరాన్ని విలక్షణంగా స్వాగతిస్తారు. సంవత్సరంలో చివరి ఘడియల్లో మొదలుపెట్టి, కొత్త సంవత్సరంలో అడుగు పెట్టే సమయం వరకూ 108 సార్లు గంటలు మోగిస్తారు. బౌద్ధ మతాన్ని ఎక్కువమంది పాటిస్తారు. ఆ మతం ప్రకారం మనుషులు చేసే పాపాలు 108! లౌకికమైన పాపాల్నీ, కోరికలను వదిలించుకోవాలనే ఆలోచన, తొలగించుకున్నామన్న భావన ప్రజల్లో కలిగించడానికే ఈ ఘంటానాదాల్ని వినిపిస్తారట!

ఫుల్ పటాస్!

న్యూ ఇయర్ సంబరాలకు అంతర్జాతీయంగా పేరుపొందిన నగరం ఆస్ట్రేలియాలోని సిడ్నీ. అదరగొట్టే వాద్య సంగీతం, ఉగ్రూతలూగించే నృత్యాలూ, విందులతో సిడ్నీ హోరెత్తిపోతోంది. కళ్ళు చెదిరే లైటింగ్, అంబరాన్నంటే బాణాసంచా పేలుళ్ళతో అంగరంగవైభవంగా సాగే ప్రదర్శనలను 'బ్రిడ్జి ఎఫెక్ట్' అంటారు. ఎందుకంటే ఈ కార్యక్రమాలకు వేదిక సిడ్నీలోని హార్బర్ బ్రిడ్జి. ఒక్క రాత్రి సంబరాలకు దాదాపు రూ. 50 కోట్లు ఖర్చవుతుందంటే వీటి స్థాయి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

కొత్త వెలుగులో...!

గ్రీస్ దేశస్థులు న్యూ ఇయర్ ముందురోజున 'వసిలోపిటా' అనే కేక్ మాదిరి వంటకాన్ని తయారు చేస్తారు. ఒక నాణేన్ని అల్యూమినియం కాగితంలో చుట్టి, పిండిలో పెట్టి, బేక్ చేస్తారు. అర్ధరాత్రికి ముందు దీపాలు ఆర్పేసి, కళ్ళు మూసుకుంటారు. కొత్త ఏడాదిలో ప్రవేశించగానే కళ్ళు తెరిచి, దీపాలు వెలిగిస్తారు. వినూత్న కాంతిలో నూతన సంవత్సరాన్ని చూస్తున్నామన్నది దీని వెనుక భావన. తరువాత వసిలోపిటాని కట్ చేసి, తలో ముక్కా పంచుకుంటారు. నాణెం ఎవరికి వచ్చిందో వారిని ఆ ఏడాది అదృష్టం వరిస్తుందని వారి నమ్మకం!

తిరుప్పావై



అతడికే తొలి వందనం!

పదిహేడో పాశురం

అంబరమే తణ్ణీరే, శోరే అరం శెయ్యుమ్
ఎంబెరుమాన్ నన్దగోపాలా! ఎళున్దిరాయ్;
కొంబనార్క్కు ఎల్లామ్ కొళున్దే! కులవిళక్కే!
ఎంబెరుమాట్టి! యశోదాయ్! అరివురాయ్!
అంబరమ్ ఊడు అరుత్తు ఓంగి ఉలగళంద
ఉంబర్ కోమానే! ఉరంగాదు ఎళున్దిరాయ్;
శెంబొర్ కళ లడి చ్చెల్వా బలదేవా!
ఉంబియుమ్ నీయుమ్ ఉరంగేల్ ఓర్ ఎంబావాయ్!

పదహారో పాశురంలో ఆండాళ్ తన చెలులతో ద్వారపాలకులు నందగోపుని రాజప్రాసాదంలోకి ప్రవేశించేందుకు అనుమతి కోరింది. నందగోపుణ్ణీ, యశోదనూ, కృష్ణుని అగ్రజుడైన బలదేవుణ్ణీ, కృష్ణుణ్ణీ తమ సుప్రభాత సేవతో మేలుకొపాలని ఆమె మనోరథం. ఆండాళ్, గోపికలు నందగోపుని కుటుంబ శయన మందిరాల ముందు నిలిచి మేలుకొమ్మని ప్రార్థిస్తున్నారు.


"ఓ నంద గోపమహారాజా! ఆర్తులకు కోరినంత అన్నం, చల్లని నీరు, వస్త్రాలు దానం చెయ్యడంలో నీకు నీవే సాటి. దయచేసి నిదుర లే! అమ్మా, యశోదమ్మా! మహారాణీ! నువ్వు మహిళా రత్నాలలో మాణిక్యదీపానివి. కులదీపకుణ్ణి మాత్రమే కాకుండా లోకాలకే వెలుగునిచ్చే పరంజ్యోతిని ప్రసాదించిన తల్లివి. మాలాంటి వారికి నీవే దిక్కు. కరుణించి యజమానిని లేపవమ్మా! మహాబలి గర్వం అణచడానికి వామనావతారం ఎత్తి, ఐశ్వర్యశ్రీ పాణిగ్రహణం చేసిన నీ దివ్యహస్తాన్ని యాచన కోసం సాచిన ఓ ఆర్తత్రాణ పరాయణా! దేవాధిదేవా! లోకాలను రెండు అడుగులతో కొలిచిన త్రివిక్రమా! నిదుర చాలించి లేవయ్యా! సాక్షాత్తూ ఆదిశేషుడివైన బలరామమూర్తీ! నీ హలాయుధంతో హస్తిననే పెళ్లగించి వేసిన నీ శౌర్యం ఎంత గొప్పదో నీ పాదాలను ఆశ్రయించిన బంగారపు గండపెండేరం చెప్పకనే చెబుతున్నది. మేలుకోవయ్యా! నీవు, నీ ముద్దుల తమ్ముడు ఇక నిద్ర చాలించి లేచి మా మొరలాలకించండి" అని ఆండాళ్ వేడుకుంటోంది.

నందగోపుణ్ణి ఇక్కడ అత్యంత ప్రముఖునిగా సంభావిస్తున్నది ఆండాళ్. భగవానుడే నందగోపుని ఆజ్ఞలకు లోబడి ఉంటాడు. ఇక్కడ ఆచార్య పదవిలో వెలుగొందుతున్నాడు. భగవదారాధనలో తొలి నమస్కారాలు ఆచార్యునికే! శ్రీవైకుంఠంలో కూడా ఆచార్యునికి వందన సమర్పణ చేసిన తరువాతనే స్వామికి దేవేరులు నమస్కారాలు అర్పిస్తారు. ఈ పాశురంలో అదే సంప్రదాయం పాటించి నందగోపుణ్ణి ఆచార్యునిగా సంభావించడం జరిగింది.

ఆండాళ్ తిరువడిగళే శరణం!

• శ్రీదేవీ మురళీధర్

ముత్యాలముగ్గు



13 చుక్కలు
మధ్య చుక్క
7 వచ్చే వరకు



పి.వి.నాగేశ్వరి
అనంతపల్లి
పశ్చిమగోదావరి జిల్లా



నా దృష్టిలో ఇది అత్యద్భుత చిత్రం!

- విద్యాబాలన్

"ఒక వ్యక్తి గురించి చెప్పాలంటే పుంఖానుపుంఖాలుగా వివరించాల్సిన అవసరం లేదు. కీలక సమయాల్లో ఆ వ్యక్తి ప్రవర్తనను నిజాయతీగా చెబితే చాలు. 'యన్.టి.ఆర్'లో నా పాత్రను క్రిష్ అంతే అందంగా, అద్భుతంగా తీర్చిదిద్దారు" అని అన్నారు విద్యాబాలన్. నందమూరి తారక రామారావు సతీమణి బసవతారకం పాత్రలో విద్యాబాలన్ నటించిన చిత్రం 'యన్.టి.ఆర్'. ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా ఇది. మంగళవారం 40వ పుట్టినరోజును నిర్వహించుకుంటున్న విద్యాబాలన్ 'యన్.టి.ఆర్' గురించి 'చిత్రజ్యోతి'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆ విశేషాల సారాంశం.

"దక్షిణాదిన చాలా ఏళ్ల క్రితం ఓ మలయాళ సినిమా చేశాను. ఆ తర్వాత సౌత్‌లో ఏ సినిమా చేయలేదు. తెలుగులో నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. 'యన్.టి.ఆర్' నా దృష్టిలో అత్యద్భుతమైన చిత్రం. షూటింగ్ జరిగినన్నాళ్లూ ఉదయం 9.30కి సెట్లో అందరూ రెడీగా ఉండేవారు. అందరి సంగతి పక్కనపెడితే, అప్పటికే బాలకృష్ణగారు కూడా ఫుల్ మేకప్‌తో సిద్ధంగా ఉండటం చూసి ఆశ్చర్యపోయేదాన్ని. అందరం కలిసి రిహార్సల్స్ చేసి, టేక్స్ చేసేసేవాళ్లం. అంత వేగంగా షూటింగ్ ఎలా చేయగలుగుతున్నామా అనిపించేది. ఎందుకంటే హిందీలో వర్కింగ్ స్టైల్ వేరుగా ఉంటుంది. బాలీవుడ్‌లో చాలా నిదానంగానే పనిచేస్తాం. కానీ తెలుగులో చిటికె వేసినంత వేగంగా పనులు జరుగుతాయి మరీ ముఖ్యంగా దర్శకుడికీ, సినిమాటోగ్రాఫర్‌కీ మంచి కెమిస్ట్రీ ఉండటాన్ని 'యన్.టి.ఆర్' సెట్లో గమనించా. సినిమాటోగ్రాఫర్ బాబాగారి (జ్ఞానశేఖర్)కీ, క్రిష్‌కీ మధ్య చాలా మంచి ఈక్వేషన్ ఉంటుంది. క్రిష్ మెదడులో ఆలోచన పుట్టడమే తరువాయిగా సినిమాటోగ్రాపర్ ఆచరణలో పెడతారు. దీనివల్ల సమయం చాలా ఆదా అవుతుంది.

అది గొప్ప!

'యన్.టి.ఆర్' అవకాశం నా దగ్గరకు వచ్చినప్పుడు నేను ఆలోచించిన మొట్టమొదటి విషయం 'భాష'. 'నాకు తెలుగు రాదుగా' అని కాస్త భయపడ్డాను. నా ఆలోచనా ధోరణిని క్రిష్, బాలకృష్ణగారూ కనిపెట్టారు. నాలో భయాన్ని పోగొట్టారు. అనుక్షణం నేను సౌకర్యవంతంగా ఉండేలా చూసుకున్నారు. నా కోసం క్రిష్‌గారు తెలుగు డైలాగులను వాట్సాప్‌లో రికార్డు చేసి పంపించేవారు. నేను దాన్ని పూర్తిగా నేర్చుకునేదాన్ని. సెట్లో రిహార్సల్ చేయడానికి పల్లవి అని 23 ఏళ్ల అమ్మాయి నాతో ఎప్పుడూ ఉండేది. చాలా ప్రతిభావంతురాలు తను. ఆ అమ్మాయి మాత్రమే కాదు... క్రిష్ టీమ్ చాలా ఫెంటాస్టిక్‌గా ఉంటుంది. వాళ్ల మధ్య కో ఆర్డినేషన్ బావుంటుంది. ఏ యూనిట్‌లో అయినా సరే, డైరక్షన్ టీమ్, ప్రొడక్షన్ టీమ్ స్ట్రాంగ్‌గా ఉంటే, అక్కడ పనులన్నీ చాలా వేగంగా జరుగుతాయి. దానికి గొప్ప నిదర్శనం 'యన్.టి.ఆర్' చిత్రం. ఇంత పెద్ద చిత్రాన్ని ఇంత త్వరగా అనుకున్న సమయానికి పూర్తి చేయగలిగారంటే వాళ్లే కారణం. నాకు ఇప్పుడు తెలుగు అర్థమవుతోంది. 'బాగుంది, చాలా బావుంది. ఎలా ఉన్నారు' వంటి పదాలు మాట్లాడగలుగుతున్నా. కొన్ని డైలాగులు కూడా గుర్తున్నాయి.



అలా తెలుసుకున్నా!

బసవతారకమ్మగారి గురించి పబ్లిక్ డొమైన్‌లో ఎక్కువ సమాచారం లేదు. ఆమె అంత పెద్ద నటుడికి భార్య అయినప్పటికీ ఎక్కువగా బయటికి వచ్చేవారు కాదు. అప్పటి వాళ్లతో పోలిస్తే ఇప్పటి స్టార్ల భార్యల పరిస్థితి వేరు. ఇప్పటి వాళ్లకి సొంత ఐడెంటిటీ ఉంది. అప్పట్లో మహిళలు ప్రైవేట్ లైఫ్‌ని గడపడానికి ఎక్కువ ఇష్టపడేవారు. నెట్లో బసవతారకంగారిది ఒకే ఒక ఫొటో మాత్రమే అందుబాటులో ఉన్నప్పుడు ఆ విషయం నాకు ఇంకా బాగా అర్థమైంది. అయితే క్రిష్‌గారు నన్ను ఆమె సోదరుడు రుక్మాంగదరావుగారి దగ్గరకు తీసుకెళ్లారు. నందమూరి రామకృష్ణగారు, నందమూరి బాలకృష్ణ గారు, ఆయన భార్య వసుంధరగారు, నందమూరి ఆడపడుచులు లోకేశ్వరిగారు, పురంధేశ్వరిగారు, భువనేశ్వరిగారు... ఇంకా కొందరిని నేను బాలకృష్ణగారి ఇంటికి వెళ్లి కలిశాను. వాళ్లందరి మాటల వల్ల నాకు బసవతారకంగారి స్వభావం, వ్యక్తిత్వం చక్కగా అర్థమయ్యాయి. దానికి తగ్గట్టే క్రిష్ చాలా మంచి సీన్లు రాశారు. ఆ సీన్లు ఎంత అందంగా ఉన్నాయో మాటల్లో చెప్పలేకపోతున్నా. ఈ సినిమాలో నా నటనకు పేరు వస్తే దానికి కారణం క్రిష్. నాతో ఎంత ఈజీగా పని చేయించుకున్నారంటే, అసలు చేసినట్టు కూడా నాకు అనిపించలేదు. తనతో మళ్లీ చేయాలని ఉంది. రాజమౌళితోనూ పనిచేయాలనుకుంటున్నా. మంచి స్క్రిప్ట్‌లు వస్తే ఇతర దర్శకులతోనూ పని చేయడానికి సిద్ధమే.



షాక్ అయ్యా

బాలయ్యబాబుగారికి ఉన్న ఎనర్జీ చూసి షాక్ అయ్యా. ఆయన తమిళ్, హిందీ, ఇంగ్లిష్.. అన్నీ భాషల్లోనూ సునాయాసంగా మాట్లాడగలరు. భగవంతుడు ఆయన్ని గొప్ప ఉత్సాహంతో, ప్రతిభతో ఆశీర్వదించాడు. ఆయన ఎల్లకాలం ఇదే ఎనర్జీతో ఉండాలని నేను దేవుడిని ప్రార్థిస్తున్నా. ఆయన్ని ఉదయం చూస్తే ఎలా ఉండేవారో, సాయంత్రం చూసినా అలాగే కనిపించేవారు. ఎక్కడా అలసిపోయినట్టు కనిపించేవారు కాదు. ఎన్నోసార్లు ఆయన యన్టీఆర్ వీడియోలు, ఫొటోలు, డైలాగులు చూపించేవారు. ఎన్టీఆర్ పొలిటికల్ స్పీచ్‌ల గురించి చెప్పేవారు. పబ్లిక్ డొమైన్‌లో ఎన్టీఆర్ గురించి ఉండటం వేరు. అదే 'యన్.టి.ఆర్' కుమారుడు ఆయన్ని డెమీ గాడ్ గా చూడటం వేరు. లోకేశ్వరిగారు తొలి సారి కలిసినప్పుడు 'తెరమీద మా అమ్మ మీరే' అని అన్నారు. ఆ క్షణాన్ని నేను మర్చిపోలేను. వసుంధరగారు కాంచీపురం చీరపెట్టి 'మా కుటుంబంలోకి మిమల్ని ఆహ్వానిస్తున్నాం' అని అన్నారు. వాళ్లు పంచిన ఆత్మీయత చాలా గొప్పది.


నాలుగు పదుల వయసులో...!

నాకు మంగళవారానికి 40 ఏళ్లు. మా వారు సిద్ధార్థ్ రాయ్ కపూర్ నా కోసం ప్రత్యేకంగా పార్టీని అరేంజ్ చేశారు. చాలా క్లోజ్ ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్ మాత్రం ఈ పార్టీలో పాల్గొంటారు. పార్టీకి పెట్టిన థీమ్ చాలా గమ్మత్తైంది. ఆ థీమ్ పేరు '1979'. పార్టీకి వచ్చే వారందరూ 1979లో వ్యక్తులు ఎలాంటి దుస్తులు ధరించేవారో.. అలాంటి వస్త్రాలు ధరించి వస్తారు. అందరినీ ఆ వస్త్రధారణలో చూడాలని, ఫొటోలు ఇన్‌స్టాలో పోస్ట్ చేయాలని చాలా ఆత్రుతగా ఉంది.

నేనూ విన్నా!

జయలలిత బయోపిక్ కోసం కొందరు అప్రోచ్ అయ్యారు. 'అమ్మ' మీద చాలా సినిమాలు వస్తున్నాయని అర్థమైంది. నేను ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు.

● డా. చల్లా భాగ్యలక్ష్మి


సంక్రాంతికి మీ పేటకి వస్తున్నా..
SUN PICTURES
కళానిధి మారన్
సమర్పించు
జనవరి
10
విడుదల
'సూపర్ స్టార్' రజినికాంత్
పేట
అశోక్ వల్లభనేని - కార్తిక్ సుబ్బరాజ్ చిత్రం - అనిరుధ్ సంగీతం
ఎస్. తిరునవుక్కరసు , వివేక్ హర్షన్ , సురేష్ సెల్వరాజన్ , పీటర్ హెయిన్
SONY MUSIC


DIL RAJU PRESENTS
SRI VENKATESWARA CREATIONS
A 'DIL' RAJU PRODUCTION
HAPPY NEW YEAR 2019
FUN F2 FRUSTRATION
సంక్రాంతి అల్లుళ్ళు
SHIRISH - LAXMAN ANIL RAVIPUDI DEVI SRI PRASAD
HARSHITH REDDY SAMEER REDDY
AS PRAKASH TAMMIRAJU VENKAT BANDI RATNA KUMAR
S KRISHNA
జనవరి
12
సంక్రాంతి
విడుదల
WORKING TITLE
ADITYA MUSIC


HAPPY NEW YEAR
2 0 1 9
PDV PRASAD PRESENTS
SITHARA ENTERTAINMENTS
NATURAL STAR NANI IN
JERSEY
SURYADEVARA NAGA VAMSI GOWTAM TINNANURI
SANU JOHN VARUGHESE NAVIN NOOLI AVINASH KOLLA S.VENKATARATHNAM (VENKAT)
AN ANIRUDH MUSICAL
APRIL 2019


అల్లు అర్జున్


మహేశ్‌బాబు


నాని


శ్రీవిష్ణు


ఈశ్వర్

Happy New Year లుక్కు... కిక్కు!

కథానాయకులు కొత్త ఏడాది కానుకలతో డిసెంబర్ 31 అర్ధరాత్రికి ముందే అభిమానులకు కిక్కిచ్చారు. కొత్త ఏడాది క్యాలెండర్‌లో ఒకటో నంబర్ రావడానికి కొన్ని గంటల ముందే తమ తమ సినిమాల సంగతులు చెప్పారు. మహేశ్‌బాబు నటిస్తున్న తాజా సినిమా 'మహర్షి' సెకండ్ లుక్‌ను సోమవారం విడుదల చేశారు. నాని కథానాయకుడిగా 'మళ్ళీ రావా' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న సినిమా 'జెర్సీ'. క్రికెటర్ అర్జున్‌గా నాని ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు 4 నెలల ముందే సినిమాలో తన లుక్కును చూపించారు దర్శక నిర్మాతలు. ఇక, 'పీఎస్వీ గరుడవేగ' విజయం తర్వాత రాజశేఖర్ నటిస్తున్న సినిమా 'కల్కి'. ఇందులో కథానాయకుడి అవతారాన్ని మంగళవారం ఐదు గంటలకు ప్రేక్షకులకు చూపించనున్నారు. అయితే... సోమవారమే 'కల్కి ఫస్ట్ అవతార్' టీజర్ విడుదల చేశారు. దాంతో ఒకటో తేదీకి ముందే రాజశేఖర్ 'కల్కి' సందడి మొదలైంది. 'మెంటల్ మది'లో తర్వాత హీరో శ్రీవిష్ణు, దర్శకుడు వివేక్ ఆత్రేయ కలయికలో రూపొందుతోన్న 'బ్రోచేవారెవరురా...' టైటిల్ లోగోనూ సోమవారం విడుదల చేశారు. వీటితో పాటు ఓ చిన్న సినిమా '4 లెటర్స్' ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈశ్వర్‌ని హీరోగా పరిచయం చేస్తూ ఆర్. రఘురాజు దర్శకత్వంలో దొమ్మరాజు హేమలత, ఉదయ్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'కుర్రాళ్ళకు అర్థమవుతుందిలే...' ఈ సినిమా క్యాప్షన్!

ముచ్చటగా మూడోసారి!

ఇప్పటివరకూ అల్లు అర్జున్, త్రివిక్రమ్ కలిసి 'జులాయి', 'సన్నాఫ్ సత్యమూర్తి' చిత్రాలు చేశారు. రెండూ హిట్టే! ముచ్చటగా మూడోసారి వీరిద్దరూ కలిసి పని చేయనున్నారని కొన్ని రోజులుగా వార్తలొస్తున్నాయి. సోమవారం ఈ సినిమాను ప్రకటించారు. హీరోగా అల్లు అర్జున్‌కి 19వ చిత్రమిది. అల్లు అరవింద్, సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) నిర్మించనున్న ఈ సినిమా చిత్రీకరణ ఈ నెలలోనే ప్రారంభించనున్నారు.


వాణీ కపూర్, రాశీఖన్నా

ఎవరు? ఎక్కడ?

కొత్త ఏడాదికి తెలుగు తారలు ఎక్కడ స్వాగతం చెప్పారో తెలుసా? ప్రస్తుతం ఎవరు ఎక్కడ ఉన్నారో తెలుసా? మహేశ్‌బాబు దుబాయ్‌లో 2018కి బైబై చెప్పారు. కొత్త ఏడాది ప్రారంభానికి కొన్ని రోజులు ముందే కుటుంబంతో, స్నేహితులతో కలిసి దుబాయ్ వెళ్ళిన ఆయన... అక్కడే నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికారు. అల్లు సోదరులు అర్జున్, శిరీష్ కూడా అరబిక్ కంట్రీ వెళ్ళారు. లెబనాన్ దేశ రాజధాని బీరుట్‌లో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. మహేశ్ మాత్రమే కాదు... కథానాయికలు రాశీ ఖన్నా, నిధీ అగర్వాల్ సైతం నూతన ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం పలకడానికి దుబాయ్ వెళ్ళారు. రాశీ ఖన్నాతో ఆమె స్నేహితురాలు వాణీ కపూర్ ఉన్నారు. నిధీ అగర్వాల్ డిసెంబర్ 31న బోట్ ఎలా నడపాలో నేర్చుకున్నారు. దుబాయ్ సముద్రంలో చక్కర్లు కొట్టారు. పూజా హెగ్డే న్యూయార్క్‌లో న్యూ ఇయర్‌కి వెల్కమ్ చెప్పారు. కొత్త ఏడాదికి అమెరికాలో ఉన్న మరో తార శ్రుతీ హాసన్. ఆమె లాస్ ఏంజిల్స్‌లో ప్రియుడు మైఖేల్ కోర్సలేతో సెలబ్రేట్ చేసుకున్నారు. ఓ తమిళ సినిమా కోసం ఫిజి దేశం వెళ్ళిన 'ఆర్ఎక్స్ 100' భామ పాయల్ రాజ్‌పుత్ అక్కడే కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. స్నేహితులతో కేథరిన్ ట్రెసా సౌతాఫ్రికాలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. మెహరీన్ ముంబైలోని సొంతింట్లో కుటుంబ సభ్యుల మధ్య సెలబ్రేట్ చేసుకున్నారు. భర్త ముస్తఫా రాజ్‌తో ప్రియమణి కొత్త ఏడాది వేడులక కోసం బాలి వెళ్ళారు. విజయ్ దేవరకొండ కూడా విదేశాలు వెళ్ళారని సమాచారం! మరికొంతమంది తారలు గోవా వెళ్ళారట!!


కేథరిన్ ట్రెసా


పూజా హెగ్డే

కార్తికేయ వెడ్స్ పూజ!

దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్.ఎస్. కార్తికేయ, జగపతిబాబు సోదరుడు రామ్‌ప్రసాద్ కుమార్తె పూజ వివాహం ఆదివారం రాత్రి జైపూర్‌లో జరిగింది. సన్నిహితుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ వివాహ వేడుకకు పలువురు తెలుగు చలనచిత్ర ప్రముఖులు హాజరయ్యారు. పెళ్ళికి రెండు మూడు రోజుల ముందే నాగార్జున, ప్రభాస్, చిన్న ఎన్టీఆర్, రామ్‌చరణ్, రానా, అనుష్క తదితర స్టార్స్ జైపూర్ చేరుకున్నారు. వీరంతా మెహందీ, సంగీత్ వేడుకల్లో సందడి చేశారు. హీరోలు డ్యాన్సులు చేసిన వీడియోలు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి. అన్నిటి కంటే ముఖ్యంగా రాజమౌళి దంపతులతో రామ్‌చరణ్ డ్యాన్స్ చేసిన వీడియో, చిన్న ఎన్టీఆర్ 'జై బాలయ్య' అంటూ సందడి చేసిన వీడియో, పెళ్ళి కుమార్తె పల్లకి ప్రభాస్ మోసిన వీడియో వైరల్ అయ్యాయి.



ప్రేమ... పెయిన్!

ప్రేమ ఉన్నచోట పెయిన్ కూడా ఉంటుందనీ, ప్రేమతో పాటు పెయిన్ కూడా ఉందని దర్శకుడు శివ నిర్వాణ అంటున్నారు. 'నిన్ను కోరి' తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'మజిలీ'. 'దేర్ ఈజ్ లవ్... దేర్ ఈజ్ పెయిన్' ఉపశీర్షిక. వివాహానంతరం అక్కినేని నాగచైతన్య, సమంత తొలిసారి జంటగా నటిస్తున్న చిత్రమిది. ఇందులోనూ భార్యాభర్తలుగా కనిపించనున్నారు. విశాఖ నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ ఆదివారం విడుదల చేశారు. దివ్యాంక కౌశిక్ ద్వితీయ నాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ పతాకంపై సాహూ గారపాటి, హరీశ్ పెద్ది నిర్మిస్తున్నారు. బావోద్వేగభరిత ప్రేమకథా చిత్రంగా శివ నిర్వాణ 'మజిలీ'ని మలుస్తున్నారని నిర్మాతలు తెలిపారు. రావు రమేశ్, సుబ్బరాజు, పోసాని కృష్ణమురళి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీత దర్శకుడు.



నిప్పు కణిక...

నల్ల ధనాన్ని, హవాలా డబ్బుని పట్టుకున్న ఓ వ్యక్తి సంఘవిద్రోహులను ఎలా అరికట్టాడనే కథాంశంతో రూపొందిన మలయాళ చిత్రం 'కణల్'. మోహన్‌లాల్ హీరోగా నటించారు. 'కణల్' అంటే నిప్పు కణిక అని అర్థం! ఈ చిత్రాన్ని 'మహా పల్లవ' పేరుతో కె.వి.ఎస్. మూవీస్ పతాకంపై కల్లూరు శేఖర్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ నెలలోనే విడుదల చేయాలనుకుంటున్నారు.



నవ్విస్తూ... కవ్విస్తూ!

ప్రేమ్ భగీరథ్ దర్శకత్వంలో మాగాపు సూర్యకమల, వై. రాజేంద్ర నిర్మించిన సినిమా 'అజయ్ పాసయ్యాడు'. అజయ్ అమన్, సాయికిరణ్, అంబిక హీరో హీరోయిన్లు. ఝాన్సీ, శివన్నారాయణ కీలక పాత్రల్లో నటించారు. జనవరి 4న సినిమా విడుదల కానుంది. "ప్రేక్షకుల్ని నవ్విస్తూ.. కవ్విస్తూ.. ఆలోచింపజేసే ఈ చిత్రం అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది. మా అజయ్ డిస్టింక్షన్‌లో పాసవుతాడు. బి.కె. ఈశ్వర్ రచన, సాహిణి శ్రీనివాస్ సంగీతం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి" అని నిర్మాతలు తెలిపారు.



న్యూ ఇయర్ జోష్





విశాఖపట్నంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన నూతన సంవత్సర వేడుకలో యువత జోష్. 2019కి ఘన స్వాగతం..

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2019

www.andhrajyothy.com



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు

నేటి నుంచి విజయవాడలో పుస్తక మహోత్సవం

- హాజరుకానున్న మహాత్మా గాంధీ మనవడు
- 300 స్టాల్స్ ఏర్పాటు.. 29 రాష్ట్రాల నుంచి పబ్లిషర్ల రాక
- రోజూ వివిధ అంశాలపై సదస్సులు

విజయవాడ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): విజయవాడలో ఏటా నిర్వహించే పుస్తక మహోత్సవం మంగళవారం ప్రారంభం కానుంది. స్వరాజ్య మైదానం(పీడబ్ల్యూడీ గ్రౌండ్)లో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుక్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. మహాత్మాగాంధీ మనవడు, మాజీ ఎంపీ రాజ్‌మోహన్ గాంధీ, ఆయన సతీమణి ఉషా గాంధీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారు. మొత్తం 300 స్టాల్స్ ఏర్పాటు చేశారు. దేశంలోని 29 రాష్ట్రాల నుంచి పబ్లిషర్లు విజయవాడకు వస్తున్నారు. ఈనెల 11వ తేదీ వరకు ఈ మహోత్సవం కొనసాగనుంది. రెండో తేదీ నుంచి ప్రతిరోజూ వివిధ అంశాలపై సదస్సులు నిర్వహిస్తారు. ఐదో తేదీన విజయవాడ ప్రెస్‌క్లబ్ నుంచి స్వరాజ్య మైదానం వరకు వాక్ ఫర్ బుక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. కార్యక్రమానికి ఆంధ్రజ్యోతి సంపాదకుడు కె.శ్రీనివాస్, సీనియర్ సంపాదకుడు రామచంద్రమూర్తి, పద్మశ్రీ అవార్డు గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ హాజరవుతారు.

75 లక్షల ఎకరాలకు సాగునీరు

- పోలవరం పరిధిలో పెరగనున్న విస్తీర్ణం
- ప్రాథమిక అంచనాలకు మించి సాగులోకి
- 13 జిల్లాలకూ ఈ ప్రాజెక్టుతో లబ్ధి
- ప్రకాశం జిల్లాకు అధిక ప్రయోజనం
- ప్రాజెక్టు పనులు 63.27% పూర్తి
- 7న 28-30 వేల క్యూ.మీటర్ల కాంక్రీటు పనులు
- ప్రపంచ రికార్డుకు యత్నాలు: అధికారులు
- ప్రాజెక్టుపై సీఎం వర్చువల్ సమీక్ష
- మార్చికల్లా కాలనీలు పూర్తికావాలని నిర్దేశం



పరరరపరంపపర

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రంలో 75.38 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని జలవనరులశాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజేశారు. ప్రాజెక్టుపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి రాష్ట్రంలో ఏ జిల్లాకు ఎంత మేర ప్రయోజనం చేకూరుతుందో తేల్చినట్లు చెప్పారు. 13 జిల్లాలకూ లబ్ధి చేకూరుతుందని, అత్యధికంగా ప్రకాశం జిల్లాకు సాగునీరు అందుతుందని వివరించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం సోమవారమిక్కడ ఉండవల్లి ప్రజావేదికలో వర్చువల్ రివ్యూ నిర్వహించారు. ప్రాజెక్టును 41.15 మీటర్ల ఎత్తువరకు నిర్మించడం వల్ల ముంపునకు గురయ్యే ప్రాంతాల వారికి ఆర్‌ఆర్ కాలనీల నిర్మాణం మార్చి నాటికి పూర్తిచేయాలని సీఎం ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ ప్రాజెక్టుతో కొత్తగా 32.2లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి రావడంతో పాటు 43.18 లక్షల ఎకరాల స్థిరీకరణ జరుగుతుందని అధికారులు తెలిపారు. 'విశాఖ నగరం తాగునీటి అవసరాలకు 7.32 టీఎంసీలు, విశాఖ పరిసరాల్లోని పరిశ్రమలకు 16.12 టీఎంసీలు అందుతాయి. కాలువల ద్వారా 540 గ్రామాల్లోని 28.5 లక్షల మందికి తాగునీరు అందుతుంది. పొరుగు రాష్ట్రాలైన ఒడిశాకు 5 టీఎంసీలు, ఛత్తీస్‌గఢ్‌కు 1.5 టీఎంసీలు అందుతాయి. ఇప్పటివరకూ మొత్తం ప్రాజెక్టు పనులు 63.27 శాతం పూర్తవ్వగా... తవ్వకం పనులు 83.6 శాతం, కాంక్రీటు పనులు 57.9శాతం పూర్తయ్యాయి. కుడి ప్రధాన కాలువ 90 శాతం, ఎడమ ప్రధాన కాలువ 66.77శాతం, కాఫర్ డ్యాం పనులు 6.04 శాతం పూర్తయ్యాయి. స్టిల్లింగ్ బేసిన్‌కు సంబంధించి 51 వేల క్యూబిక్ మీటర్ల వరకూ కాంక్రీటు పనులు పూర్తయ్యాయి. తవ్వకం పనులు 1115.59 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 933 లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తయ్యాయి' అని వివరించారు. జనవరి 7వ తేదీన 28 వేల నుంచి 30 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తిచేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు అధికారులు సీఎంకు చెప్పారు. 'పోలవరం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.15,380కోట్లు ఖర్చుచేయగా, జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత రూ.10,245 కోట్లు వ్యయం చేశాం. ఆ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా రూ.3517 కోట్లు ఇవ్వాల్సి ఉంది. 252 రోజుల్లో 4.36 లక్షల మంది రైతులు, ప్రజలు, విద్యార్థులు పోలవరాన్ని సందర్శించారు' అని వెల్లడించారు. అనంతరం రాష్ట్రంలోని ఇతర ప్రాధాన్య ప్రాజెక్టులపైనా సీఎం సమీక్షించారు.

నివేదికిస్తేనే నిధులు

- 393.51 కోట్లు విడుదలపై కేంద్ర మంత్రి
- పోలవరం అంచనాలు రూ.7158.53 కోట్లు
- ఇప్పటికే 6764.16 కోట్లు రాష్ట్రానికిచ్చాం: మేఘ్వాల్

న్యూఢిల్లీ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): "పోలవరం ప్రాజెక్టు ప్రస్తుత అంచనా వ్యయాల ప్రకారం ఇరిగేషన్ కాంపోనెంట్ రూ.7158.53 కోట్లు. అందులో ఇప్పటి వరకు రూ.6764.16 కోట్లు విడుదల చేశాం" అని కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పేర్కొన్నారు. రాజ్యసభలో టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్ర కుమార్, సుజనా చౌదరి అడిగిన ఓ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. "రూ.393.51 కోట్లకు సంబంధించి పీపీఏ ప్రతిపాదనలను ఆర్థికశాఖకు పంపించాం. అయితే, ఈ ఏడాది జూలై 26వ తేదిన రెండు అంశాలపై ఆర్థికశాఖ స్పష్టత కోరింది. 2014 మార్చి 31 వరకు ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధుల అడిట్ నివేదిక, 2013-14 ధరల ప్రకారం అంచనా వ్యయాల సవరణ స్థితి వివరాలు అడిగింది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్ నివేదిక సమర్పించలేదు. ఆ నివేదికపైనే నిధుల విడుదల ఆధారపడి ఉంది. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ద్వారా ఎప్పటికప్పుడు రీయింబర్స్ చేస్తున్నాం" అని చెప్పారు.



ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి అత్త అల్లూరు కౌసల్యమ్మ అంత్యక్రియలు సోమవారం నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని శ్రీరామపురంలో ముగిశాయి. కౌసల్యమ్మ భౌతికకాయాన్ని సోమవారం మధ్యాహ్నం నెల్లూరు నుంచి ప్రత్యేక వాహనంలో శ్రీరామపురంలోని వారి ఇంటికి తీసుకొచ్చారు. నివాళి అర్పించిన తర్వాత అంత్యక్రియలు నిర్వహించారు. - వెంకటాచలం

నవంబరులో మళ్లీ బోట్ రేసింగ్

- 17 నుంచి అరకులో బెలూన్ ఫెస్టివల్
- 'ఆంధ్రజ్యోతి'తో ఏపీటీడీసీ ఎండీ హిమాన్షు శుక్లా

అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పర్యాటకానికి 2018 సంవత్సరం మధురానుభూతి మిగిల్చిందని పర్యాటక సాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఏపీటీడీసీ ఎండీ హిమాన్షు శుక్లా తెలిపారు. అంతర్జాతీయంగా గుర్తింపు ఉన్న ఎఫ్1హెచ్2వో పవర్ బోట్ రేస్ పోటీలు నిర్వహించడంతో పాటు వరుసగా రెండు సార్లు 'ఉత్తమ పర్యాటక రాష్ట్రం'గా ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయి అవార్డు సాధించిందన్నారు. విజయవాడలోని పర్యాటక శాఖ కార్యాలయంలో సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడారు. 2019లో మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్రాంతి తర్వాత ఈ నెల 17,18,19 తేదీల్లో అరకు వేదికగా బెలూన్ ఫెస్టివల్‌తో పాటు అడ్వంచర్ టూర్ ఆపరేటర్లతో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు వివరించారు. 2019 నవంబర్‌లోనూ ఎఫ్1హెచ్2వో బోట్ రేసింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అదే నెలలో జల ఉత్సవాలు, ఆక్వాబైక్ రేసింగ్, పారా సెయిలింగ్ వంటివి నిర్వహిస్తామన్నారు.

రాష్ట్రంలో త్వరలో సుపరిపాలన

- ప్రజల జీవితాల్లో ఈ ఏడాది నూతన మార్పు: జగన్

వజ్రపుకొత్తూరు, డిసెంబరు 31: 'రాష్ట్ర ప్రజలకు 2019 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది... తెలుగు ప్రజలకు ఆనందాల సంవత్సరం కావాలి. ప్రతి ఇంటా నూతన సంవత్సరం వెల్లివిరియాలి. ప్రజల జీవితాల్లో మంచి మార్పులకు దారి తీయాలి. విలువలు లేని అవకాశవాదుల నుంచి రాష్ట్రానికి విముక్తి కలుగుతుంది. రాష్ట్రంలో త్వరలో సుపరిపాలన అందుతుంది' అని వైసీపీ అధినేత జగన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో సోమవారం ఆయన పాదయాత్ర సాగింది. ఉద్దానం గ్రామాలైన రాజాం, అక్కుపల్లి, గరుడభద్ర, ధర్మపురం, ఎం.గడూరు, డెప్పూరు గ్రామాల మీదుగా ఒంకులూరు వరకూ పాదయాత్ర చేశారు. రాత్రిబస అక్కడే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జగన్ మాట్లాడారు. రాజకీయాల్లో, పరిపాలనలో కొత్త దారులకు నూతన సంవత్సరం శ్రీకారం చుడుతుందని వ్యాఖ్యానించారు. అక్కుపల్లి జంక్షన్ వద్ద జగన్‌కు మహిళలు స్వాగతం పలకగా వారితో ఆయన సెల్ఫీలు తీసుకొని ఉత్సాహ పరిచారు. గుణుపల్లి గ్రామానికి చెందిన ప్రజలు జగన్‌ను కలుసుకొని కిడ్నీవ్యాధులతో తాము బాధపడుతున్నామని, డయాలసిస్‌కు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. బాధితులకు బస్సు పాసులు ఇవ్వడం లేదని, ఆసుపత్రికి వెళితే మందులు లేవంటున్నారని తెలిపారు. దీనిపై జగన్ స్పందిస్తూ... తాను అధికారంలోకి వస్తే రూ.10వేలు పింఛను ఇస్తామన్నారు. 108 వాహన ఉద్యోగులు గరుడభద్రలో జగన్‌ను కలుసుకొని తమ బాధను వినిపించారు. జగన్ సమక్షంలో అనంతపురం మాజీ ఎమ్మెల్యే డి.గురునాథరెడ్డి వైసీపీలో చేరారు.



ధర్మపురం వద్ద మహిళలతో మాట్లాడుతున్న జగన్

రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తే... టీడీపీలో చేరండి

- సీఎం చంద్రబాబు పిలుపు
- 'దేశం'లో చేరిన నటి దివ్యవాణి,

అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): "భావితరాల బంగారు భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీతో కలిసి రావాలి. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే వారు, సమాజసేవ చేయాలనుకునే వ్యక్తులు తమ అనుయాయులతో ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు తెలుగుదేశం పార్టీలో చేరడం అభినందనీయం. వివిధ వర్గాలు, పేదలు తెలుగుదేశం పార్టీలో చేరి సహకారం అందించాలి" అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి ఉండవల్లి ప్రజావేదికలో సినీ నటి దివ్యవాణి, కృష్ణా జిల్లా పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన భర్త, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవీప్రసాద్‌లకు సీఎం చంద్రబాబు పచ్చ కండువాలు కప్పి, తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

కేబినెట్‌ను ఏర్పాటు చేసుకోలేని కేసీఆర్

- మంత్రులు దేవినేని, పత్తిపాటి, నక్కా విమర్శ

అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): "కేబినెట్‌ను ఏర్పాటు చేసుకోలేని కేసీఆర్ తనకు రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబును దూషిస్తున్నారు. అధికారం చేపట్టి 20 రోజులైనా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది" అని మంత్రి దేవినేని ఉమా ఎద్దేవా చేశారు. ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసం వద్ద మంత్రి విలేకర్లతో మాట్లాడారు. "తెలంగాణలోని తాజా మాజీ మంత్రులు చంద్రబాబును తిట్టడం మాని, మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తే మంచిది. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారంతా టీడీపీతో కలిసి పని చేయాలి" అని ఉమా అన్నారు. "బాధ్యతగల సీఎం పదవిలో ఉండి... స్థాయి మరచి పక్క రాష్ట్రంలోని వైసీపీ అధికార ప్రతినిధిలా కేసీఆర్ మాట్లాడడం దుర్మార్గం. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన సీనియర్ నేతపై అసభ్య పదజాలంతో చేసిన తీవ్ర వ్యాఖ్యలను ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు చీదరించుకుంటున్నారు. కేసీఆర్ తన భాష, బుద్ధి మార్చుకోవాలి. ధైర్యముంటే మోదీ, కేసీఆర్, జగన్ కలసి బహిరంగంగా ముందుకు రావాలి. కేసీఆర్ వ్యాఖ్యలను అందరూ ఖండిస్తూంటే... జగన్ సమర్థించడం సిగ్గుచేటు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుంది" అని మంత్రులు పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు గుంటూరులో మాట్లాడుతూ మండిపడ్డారు.



పశుపోషకులకు స్టీల్ క్యాన్లు అందజేస్తున్న హెరిటేజ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి

పాడిరైతుల సంక్షేమమే ధ్యేయం

- హెరిటేజ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి

పులిపాడు (ముండ్లమూరు), డిసెంబరు 31 : పాడిరైతుల సంక్షేమమే హెరిటేజ్ ఫుడ్స్ లక్ష్యమని హెరిటేజ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి అన్నారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం పులిపాడులోని హెరిటేజ్ ఫుడ్స్ పాలకేంద్రాన్ని సోమవారం సందర్శించారు. అనంతరం రైతు సంక్షేమ నిధి ద్వారా పశుపోషకులకు పాలక్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పాడిపై ఆధారపడిన వారందరికీ సరైన ధర ఇచ్చి ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. రైతు సంక్షేమ నిధి ద్వారా పశుపోషకులకు ప్రమాదబీమాతో పాటు ఉచిత పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని భువనేశ్వరి తెలిపారు.

రైతు రుణమాఫీని లాలీపాప్‌తో పోల్చడం దురదృష్టం

- తులసి రెడ్డి

విజయవాడ (చుట్టుగుంట), డిసెంబరు 31: "ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అగ్రనేతలు రైతు రుణమాఫీ పథకాన్ని లాలీపాప్‌తో పోల్చడం దురదృష్టకరం. బీజేపీకి రైతుల పట్ల ఎంత చిన్నచూపో దీన్ని బట్టి అర్థమవుతుంది. రైతు వ్యతిరేక నిర్ణయాల వల్ల నేడు దేశంలో వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయింది. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదంటూ ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం పసలేని పథకం అయింది. ఇది రైతులకు కాకుండా బీమా కంపెనీలకు ఉపయోగపడుతోంది" అని ఏపీసీసీ ఉపాధ్యక్షుడు ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
36068.33	10862.55	31,710	38,245	69.77	53.87
8.39 ↓	2.65 ↑	35 ↑	120 ↑	↑	↑

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

'చిన్న' షేర్లు చుక్కలు చూపించాయ్

» 24 శాతం పడిపోయిన సూచీలు

న్యూఢిల్లీ: ఇన్వెస్టర్లకు 2018లో స్మాల్ అండ్ మిడ్ క్యాప్ స్టాకులు చుక్కలు చూపించాయి. విదాసరమైన మార్కెట్లు, వాల్యుయేషన్, మార్కెట్ పరిస్థితుల కారణంగా ఈ స్టాకులు 24 శాతం వరకు కుప్పకూలాయి. బడా సంస్థల షేర్ల పని తీరు మెరుగ్గా ఉండటం స్మాల్, మిడ్ క్యాప్ రంగ షేర్లపై ప్రభావం చూపించింది. 2018లో బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఏకంగా 23.52 శాతం (4532.09 పాయింట్లు) కుప్పకూలగా మిడ్‌క్యాప్ ఇండెక్స్ 13.37 శాతం (2383.95 పాయింట్లు) పడిపోయింది. 2017లో బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఏకంగా 59.64 శాతం (7184.59 పాయింట్లు) పెరిగి ఇన్వెస్టర్లకు లాభాలను పంచింది. సెబీ, ఆర్‌బీఐ.. ట్రేడర్లకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేర్పులు చేయటంతో గత ఏడాది స్మాల్, మిడ్ క్యాప్స్ ఆటుపోట్లకులోనయ్యాయి.

ఆరంభంలో ఆల్‌టైమ్ హై..

మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2018 జనవరి 9న 18231.37 పాయింట్లతో ఆల్‌టైమ్ స్థాయిని తాకగా అక్టోబరు 9 నాటికి 13538.62 పాయింట్లతో 52 వారాల కనిష్ఠానికి పడిపోయింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ జనవరి 15న 20183.45 పాయింట్లతో రికార్డు స్థాయిని తాకగా అక్టోబరు 9 నాటికి ఏడాది రికార్డు స్థాయి అయిన 13396.84 పాయింట్లకు పడిపోయింది.

గరిష్ఠ స్థాయిల్లో అప్రమత్తం

టెక్ వ్యూ

మార్కెట్ సోమవారం 10920 వరకు వెళ్లినా ఇంట్రాడే కరెక్షన్‌లో పడి చివరికి డే కనిష్ఠస్థాయిలో ముగిసింది. గరిష్ఠ స్థాయిల్లో అప్రమత్తతకు ఇది సంకేతం. టెక్నికల్‌గా అప్‌ట్రెండ్ కొనసాగుతూనే ఉన్నా కీలక స్థాయి 11000 వద్ద అమ్మకాల వత్తిడి కనిపిస్తోంది. నాలుగురోజుల అప్‌ట్రెండ్ అనంతరం ప్రస్తుత స్థాయిల్లో కన్సాలిడేట్ కావచ్చు. అప్‌ట్రెండ్ కొనసాగాలంటే మాత్రం ప్రస్తుత స్థాయిల్లో మరింత బలాన్ని ప్రదర్శించడం అవసరం.

మంగళవారం స్థాయిలివే...

నిరోధం : 10920 మద్దతు : 10850

- మైనర్ మద్దతు స్థాయి 10850 కన్నా దిగజారితే ఇంట్రాడే బలహీనతను ప్రదర్శిస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 10800. అంతకన్నా దిగజారితే కరెక్షన్ కొనసాగుతుంది. మరో ప్రధాన మద్దతు స్థాయి 10700. ఆ దిగువన మాత్రమే స్వల్పకాలిక కరెక్షన్ ఉంటుంది.
- మరింత అప్‌ట్రెండ్‌లో పురోగమించాలంటే ఇంట్రాడే నిరోధం 10920 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 11000.
- బ్యాంక్ నిఫ్టీ మైనర్ కరెక్షన్‌లో పడింది. ప్రధాన మద్దతు స్థాయి 27000. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఇక్కడ నిలదొక్కుకోవాలి.

■ వి.సుందర్ రాజా

మిడ్‌సెషన్ మెరుగు

ఆస్ట్రో వ్యూ

తిథి: మార్గశిర బహుళ ఏకాదశి

నక్షత్రం: మూల

రోహిణి, హస్త, శ్రవణం నక్షత్ర జాతకులు, మకర, వృషభ రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ: 10862.55 (-2.65)

ట్రెండ్ మార్పు వేళలు: 12.30

ధోరణి: నిఫ్టీ నిస్తేజంగా ప్రారంభమై 10-11 గంటల మధ్యలో నిస్తేజంగా ఉండి తదుపరి 1.30 వరకు మెరుగ్గా ట్రేడయ్యే ఆస్కారం ఉంది. ఆ తర్వాత 1.45 నుంచి 2.30 వరకు నిలకడగా ఉండి తిరిగి చివరిలో నిస్తేజంగా మారవచ్చు.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 9 గంటల సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 11 గంటల సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 11.30 తర్వాత ఎటిపి కన్నా పైకి వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 2.30 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే తిరిగి షార్ట్ పొజిషన్లు తీసుకుని 3.30 సమయానికి క్లోజ్ చేసుకోవచ్చు.

నిరోధం: 10900, 10935

మద్దతు స్థాయిలు: 10820, 10785

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంత కన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి

www.thefinanciala strologer.blogspot.in



బులియన్


బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	32,590	---	32,710	32,450	31,630
క్రితం ముగింపు	32,620	---	32,650	32,480	31,680
22 క్యారెట్లు	30,170	---	30,090	30,110	30,170
క్రితం ముగింపు	30,200	---	30,030	30,110	30,220
వెండి (కిలో)	39,300	---	39,500	39,400	41,500
క్రితం ముగింపు	39,100	---	39,200	39,400	41,400

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 5.00 **నెక్** (100 గుడ్లు)



హైదరాబాద్	439	చిత్తూరు	438
వరంగల్	441	చెన్నై	455
విజయవాడ	453	నమక్కల్	430
గోదావరి	453	బెంగళూరు	445
విశాఖపట్నం	458	ముంబై	494

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. **వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**



హైదరాబాద్	92	విజయవాడ	94
కరీంనగర్	92	గుంటూరు	95
వరంగల్	92	ఒంగోలు	96
మహబూబ్‌నగర్	92	చిత్తూరు	99
కర్నూలు	92	నెల్లూరు	99
విశాఖపట్నం	85	అనంతపురం	98
గోదావరి	92		

కొత్త ఏడాదిలోనూ అంతేనా..

కీలకంకానున్న సార్వత్రిక ఎన్నికలు, వాణిజ్య యుద్ధం, క్రూడాయిల్ ధరలు

స్టాక్ మార్కెట్లు కొత్త ఏడాదిలో ఆటుపోట్లతో సాగే అవకాశం ఉంది.

దేశీయ, అంతర్జాతీయ పరిణామాలు మార్కెట్లను ప్రభావితం చేయనున్నాయి.

సార్వత్రిక ఎన్నికలు, ముందస్తు బడ్జెట్, వాణిజ్య యుద్ధం, ముడి చమురు ధరలు.. ఇవన్నీ స్టాక్ మార్కెట్ గమనాన్ని నిర్దేశించే అవకాశాలున్నాయి.

మొత్తం మీద 2018లో సెన్సెక్స్ 5 శాతం వరకు లాభపడిందని, 2019లోనూ ఇదే స్థాయిలో లాభాలను ఆర్జించే అవకాశాలున్నాయని మార్కెట్‌వర్గాలు అంచనా వేస్తున్నాయి.



2019

ఎస్సెల్ మ్యూచువల్ ఫండ్

కొత్త ఏడాదిలో మొదటి కొద్ది నెలలు స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకుల్లోనే సాగే అవకాశం ఉందని ఎస్సెల్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ విరాల్ బెరావాలా అంటున్నారు. 2019 ఆరంభంలో వచ్చే బడ్జెట్ కార్యక్రమం మార్కెట్లపై ప్రభావం చూపించవచ్చని, ఆ తర్వాత నిలదొక్కుకుని నిలకడగా కొనసాగొచ్చని భావిస్తున్నట్లు విరాల్ పేర్కొన్నారు. 2019లో ప్రథమార్థంలో సార్వత్రిక ఎన్నికలు, ఇతరత్రా అంశాలు ప్రభావం చూపించనున్నాయని, ప్రధానంగా స్థూల అంశాలపై మార్కెట్లు దృష్టి సారించే అవకాశాలున్నాయని బీఎన్‌పీ పారిబా అసెట్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ సీఈఓ ఆనంద్ షా అంటున్నారు. అయితే ద్వితీయార్థంలో పరిస్థితి మారి, మార్కెట్లు పూర్తిగా సూక్ష్మ అంశాలపైనే ఆధారపడి తమ గమనాన్ని కొనసాగించవచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. మార్కెట్లు 2018లో ఎదుర్కొన్న సవాళ్లు.. 2019లోనూ కొనసాగే అవకాశాలున్నాయని విరాల్ అంటున్నారు. ఇరాన్ చమురు దిగుమతులకు సంబంధించిన అనుమతులు మే నెలలో ముగియనుండటం, బ్రెగ్జిట్, సాధారణ ఎన్నికలు.. ఇలా స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించనున్నాయన్నారు.

జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్

సమీప భవిష్యత్తులో మార్కెట్లు పూర్తి స్థాయిలో ఆటుపోట్లతో సాగొచ్చని అంచనా వేస్తున్నట్లు జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ఇప్పటికే మార్కెట్లు ఒడిదుడుకుల్లో సాగుతున్నాయని, కొత్త ఏడాదిలో ఇది ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ప్రధాన మార్కెట్‌లో ప్రీమియం వాల్యుయేషన్ స్తబ్ధుగా ఉండటం, దేశీయ ఆర్థిక వ్యవస్థలో మందగమనం, వచ్చే రెండు త్రైమాసికాల్లో కార్పొరేట్ లాభాల్లో స్తబ్ధత నెలకొనటం వంటి అంశాలు కొత్త ఏడాదిలో మార్కెట్ గమనాన్ని నిర్ధేశించనున్నాయని నాయర్ చెప్పారు. నగదు సంక్షోభ ప్రభావం.. పట్టణ, గ్రామీణ మార్కెట్లపై తీవ్ర ప్రభావాన్ని చూపించనుందని అన్నారు. ప్రజాకర్షక పథకాలు, అంతర్జాతీయ మార్కెట్లలోని అనిశ్చిత పరిస్థితులు, సార్వత్రిక ఎన్నికలతో స్వల్పకాలంలో మార్కెట్‌కు రిస్కులు ఎదురయ్యే అవకాశం ఉందని వినోద్ నాయర్ అంటున్నారు. అయితే సానుకూల ఫలితాలు వస్తే మార్కెట్లో కొంత స్థిరత్వం వచ్చే అవకాశం ఉండటమే కాకుండా పెట్టుబడులకు సానుకూల ధోరణి ఏర్పడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులను అంచనా వేస్తే 2019, డిసెంబరు నాటికి నిఫ్టీ టార్గెట్ 11500గా ఉంటుందని నాయర్ చెప్పారు. అంతర్జాతీయంగా పరిస్థితులు మెరుగుపడితే ఐటీ, ఫార్మా, కెమికల్స్ రంగాలు రాణించే అవకాశాలున్నాయన్నారు.

ఇండియాబుల్స్ వెంచర్స్

బడ్జెట్, లోక్‌సభ ఎన్నికల కారణంగా 2019లో మార్కెట్లలో ఆటుపోట్లు ఎక్కువగా ఉండే చాన్సుందని ఇండియాబుల్స్ వెంచర్స్, ఈక్విటీ రీసెర్చ్ హెడ్ మానవ్ చోప్రా అంటున్నారు. గరిష్ఠ స్థాయిల వద్ద మార్కెట్లు కన్సాలిడేషన్ అయ్యే అవకాశాలున్నాయని, నిఫ్టీ 10400 వద్ద అటుఇటుగా కన్సాలిడేట్ కావచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ మార్కెట్లలో ఏదేనీ అప్‌సైడ్ కనిపిస్తే మాత్రం దేశీ స్టాక్ మార్కెట్లు బుల్లిష్‌గా మారుతాయని, దీంతో 2019 సంవత్సరాంతం నాటికి నిఫ్టీ 11600-11850 స్థాయిలు, సెన్సెక్స్ 39300-39650 స్థాయిలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నట్లు మానవ్ చోప్రా తెలిపారు.

ఎపిక్ రీసెర్చ్

దేశీ స్టాక్ మార్కెట్లు కొద్ది సంవత్సరాలుగా ఒడిదుడుకుల్లో సాగుతూనే ఉన్నాయని, కొత్త ఏడాదిలోనూ ఎన్నికలు, అంతర్జాతీయ పరిణామాల కారణంగా అదే ధోరణిలో సాగొచ్చని ఎపిక్ రీసెర్చ్ సీఈఓ ముస్తఫా నదీమ్ అంటున్నారు. ఒకవేళ ముడి చమురు ధరలు 42 డాలర్లకు చేరితే భారత ఆర్థిక వ్యవస్థకు కలిసొస్తుందని, దీంతో మార్కెట్లో బుల్ దూకుడు మొదలుకావచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. అన్నీ కలిసి వస్తే నిఫ్టీ 12100 స్థాయికి చేరే అవకాశం ఉందని, ఒకవేళ పరిస్థితులు తలకిందులైతే 9400 స్థాయికి పడిపోవచ్చన్నారు. ఇక సెన్సెక్స్ 39800-32300 శ్రేణిలో ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు నదీమ్ తెలిపారు. మొత్తంగా స్టాక్ మార్కెట్లలో సెంటిమెంట్.. రూపాయి, ముడి చమురు ధరల పతనం, పెరుగుదలపైనే ఆధారపడి ఉంటుందన్నారు.

2018.. 6% లాభంతో సరి

గత సంవత్సరం (2018) చివరి ట్రేడింగ్ రోజున దేశీయ స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్, నిఫ్టీ స్తబ్ధుగా ముగిసాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, రూపాయి పటిష్ఠత వంటి అంశాలతో వరుసగా మూడో ఏడాది లాభాలతో ముగిసి కొంత సంతోషాన్ని మిగిల్చాయి. మూడు రోజులుగా నష్టాలతో ముగుస్తూ వస్తున్న స్టాక్ మార్కెట్లు సంవత్సరం ముగింపు రోజైన సోమవారం ఫ్లాట్‌గా ముగియటం విశేషం. బీఎస్ఈ సెన్సెక్స్ 8.39 పాయింట్ల (0.02 శాతం) నష్టంతో 36068.33 పాయింట్ల వద్ద ముగియగా నిఫ్టీ 2.65 పాయింట్ల (0.02 శాతం) లాభంతో 10862.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. వార్షిక ప్రాతిపదికన 2018లో సెన్సెక్స్ 2,011 పాయింట్లు (6 శాతం) పెరిగింది. 2017లో సెన్సెక్స్ 28 శాతం రిటర్నులను అందించగా 2018లో కేవలం 5.9 శాతం మాత్రమే పెరగటం గమనార్హం. 2016లో సెన్సెక్స్ 2 శాతం మేర లాభపడింది. మరోవైపు ఎన్ఎస్ఈ నిఫ్టీ 332 పాయింట్ల లాభం (3.2 శాతం)తో 2018కి ముగింపు పలికింది. నిఫ్టీ 2017లో 28.65 శాతం వృద్ధి చెందగా 2016లో 3 శాతం పెరిగింది.

రూ.7 లక్షల కోట్ల సంపద హరీ..

గత ఏడాది (2018)లో మార్కెట్లు ఆటుపోట్లకు లోనుకావటంతో ఇన్వెస్టర్ల సంపద భారీగా హరించుకుపోయింది. మార్కెట్ పరిస్థితుల ఆశాజనకంగా లేకపోవటంతో 2018లో ఇన్వెస్టర్ల సంపద రూ.7.25 లక్షల కోట్లు హరించుకుపోయింది. దీంతో గత ఏడాది బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7,25,401.31 కోట్లు తగ్గి రూ.1,44,48,465.69 కోట్లకు చేరింది. సోమవారం నాడు 30 షేర్ ఇండెక్స్‌లోని 15 షేర్లు నష్టాల్లోనే క్లోజయ్యాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే నాటికి రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ రూ.7,10,584.48 కోట్లుగా ఉండగా టీసీఎస్ మార్కెట్ క్యాప్ రూ.7,10,532.81 కోట్లుగా ఉండగా.. హెచ్‌డీఎఫ్‌సీ (రూ.5.77,309.35 కోట్లు), హిందుస్థాన్ యూనీలివర్ (రూ.3,93,544 కోట్లు), ఐటీసీ (రూ.3.44,934 కోట్లు)గా ఉన్నాయి.

సంక్షిప్తంగా..

ఎన్‌సీడీ: 2018లో కంపెనీలు రిటైల్ ఇన్వెస్టర్లకు రూ.29,300 కోట్ల విలువైన నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లను (ఎన్‌సీడీ) జారీ చేశాయి. వ్యాపార అవసరాలకు ఈ నిధులను సమీకరించాయి. అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఎన్‌సీడీల ద్వారా కంపెనీల ఎన్‌సీడీ నిధుల సమీకరణ మూడింతలైంది. 2017లో కంపెనీలు ఎన్‌సీడీల ద్వారా రూ.9,779 కోట్లు మాత్రమే సమీకరించాయి. 2018లో ఎన్‌సీడీలు జారీ చేసిన కంపెనీల్లో ముత్తూట్ ఫైనాన్స్, శ్రేయీ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ తదితర కంపెనీలున్నాయి.

భెల్: పశ్చిమ బెంగాల్‌లో 660 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి పశ్చిమ బెంగాల్ పవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (డబ్ల్యూబీపీడీసీఎల్) నుంచి భెల్ రూ.3,500 కోట్ల విలువైన ఆర్డర్ పొందింది. ప్లాంట్‌ను రూపొందించి, నిర్మించి, ఉత్పత్తి ప్రారంభించి డబ్ల్యూబీపీడీసీఎల్‌కు అప్పగిస్తుంది.

ఎల్ అండ్ టీ: ఎల్ అండ్ టీ నిర్మాణ విభాగానికి రూ.2,084 కోట్ల విలువైన పనులు లభించాయి. పవర్ ట్రాన్స్‌మిషన్, పంపిణీ విభాగాల్లో ఈ ఆర్డర్లు లభించినట్లు కంపెనీ తెలిపింది.

ఫోర్టిస్ హెల్త్‌కేర్: ఫోర్టిస్ హెల్త్‌కేర్ వైస్ చైర్మన్‌గా శిరీష్ మోరేశ్వర్ ఆప్టే నియమితులయ్యారు. ఈయన నియామకానికి కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. నాన్ ఎగ్జిక్యూటివ్ నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ కేటగిరీ కింద ఈ నియామకం జరిగింది.

అలహాబాద్ బ్యాంక్, ఎస్‌బీఐ లైఫ్: ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలను విక్రయించేందుకుగాను ఈ సంస్థతో అలహాబాద్ బ్యాంక్ జట్టుకట్టింది. ఈ మేరకు 3,200కు పైగా శాఖల్లో బీమా పాలసీలను అలహాబాద్ బ్యాంక్ విక్రయిస్తుంది. ఇందుకు సంబంధించిన బ్యాంక్‌అష్యూరెన్స్ ఒప్పందంపై ఒప్పందాలు జరిగాయి.

బీఎస్ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM .58(.56)8054
ADITYA SPIN. 7.89(7.9)3000
AGRO TECH FO 604.75(589)3241
AISHWARYA TE 2.55(2.45)205
ALPHAGEO (I) 474.8(477.45)231
ALU FLUORIDE 123.1(122.2)2895
AMAR RAJA BA 742.75(736.35)6185
ANDHRA BANK 29.3(29.5)27084
ANDHRA CEMEN 5.95(5.94)7176
ANDHRA PETRO 57.4(56.25)41259
ANJANI PORTL 130(134.95)1000
ASTRA MICRO 77.35(77.85)13554
AUROB.PHARMA 730.95(723.35)80972
AVANTEL LTD 230.25(228.9)653
AVANTI FEEDS 385.55(388)20263
B.N.RATHI SE 27.35(26.1)1193
BALAJI AMINE 459.35(448.35)1649
BAMBINO AGRO 191.35(194.5)398
BARTRONICSIN 7.39(7.5)16309
BCG 2.68(2.69)1736203
BHAGIRA.CHEM 449.45(438.95)3749
BHAGYA INL 32.3(29.6)6619
BHARATFIN 1012.7(1005.15)10600
BNR UDYOG 14.2(13.93)25
CAMBRIDGE 41.6(42)603
CAT TECHN. .72(.72)10
CCHHL 7.43(7.41)9179
CCL PRODUCTS 270.25(271.55)618
CELESTIAL 8.74(9)2444
COROM INTER 450.05(449.7)2225
CUBEX TUBING 14.5(14.3)248
CYBERMATE 2.33(2.39)21566
CYIENT 619.05(613.2)8951
DANLAW TECH. 106.15(103.85)582
DECAN CEMENT 419.5(402.5)161
DHAN ROTO SP 30.5(30.5)152
DIAMONPOWER 1.5(1.45)4664
DIVI'S LAB. 1482.2(1465.85)16383
DIVYA.GRANIT 90.4(86.45)455
DQ ENT 7.85(8.01)337
DR.REDDY'S 2617(2622.05)41774
EMPEE SUGARS 1.33(1.27)5360
EVEREST ORG. 103.5(105)1858
FACOR ALLOYS 2.11(2.07)24808
GATI LTD. 86.9(86.95)75640
GAYATRI BIO 3.22(3.07)252
GAYATRI PROJ 175.85(181)1479
GENNEX LAB 3.81(3.7)63851
GMR INFRASTR 16.4(16.2)1152429
GODAVARI DRU 23.5(22.7)100
GOLDSTONE EN 16.7(16.8)2469
GRANULES (I) 89.65(89.7)18103
GVK POWERINF 7.75(7.87)201456
HBL P SYS 28.8(28.75)44093
HERITGFOOD 527.6(533.3)4022
HIND.FLUROCA 17.3(17.25)457
IKF TECHNO .31(.32)69045
INCAP LTD. 42.4(42.4)11
IPAPPM 444.15(445.35)9507
IVRCL LTD 1(.98)26093
KAKATIYA CEM 202.9(202.65)6751
KALLAM 18.2(18)16819
KAVERI SEED 574.25(576.65)20360
KCP LTD 92.35(92.3)3783
KERNEX MICRO 23.9(23.95)531
KNR CONST 213.5(212.15)9001
KREBS BIOCHM 108.25(109)150
LOKESH MACH 48.05(45.7)16128
LOTUS CHOC 24.45(25.45)1226
MADHUCON PRJ 6.66(6.98)8406
MOLD-TEK TEC 42.5(42.5)2041
MOSCHIP SEMI 25.8(24.85)46038
MSR INDIA 12.35(12.95)6189
N C L IND. 135.75(134.05)1566
NACLIND 27.7(28.45)2305
NATCO PHARM 680.8(684.2)2558
NCC 88.1(86.5)911509
NEHA INTER. 4.89(4.83)21060
NETTLINX LTD 50(50.4)42100
NEULAND LAB. 459(466.6)170
NIHAR INFO 13.65(13)275
NILE LTD. 385.65(380)1645
NTL 1(.97)2900
OIL COUNTRY 16.58(16.5)8553
OLECTRA 233.45(244.6)37843
PADMALAYA TE 2.44(2.45)1200
PALRED 40.3(33.6)7651
PANYAM CEMEN 13.4(13.83)3126
PENNAR STEEL 36.4(36.45)6766
PFL INFOTECH 8.5(8.5)17882
PHYTOCHEM I. 49(48.95)887
PITTIENG 72.85(74.7)14487
POKARNA LTD 166.45(161.15)666
PRAJAY ENGS. 8.88(9)2165
PREMIER EXPL 240.25(244.1)1302
PRSMJOHNSN 88.9(88.25)28777
RAIN 134.25(132.95)89079
RAJ PACKAGIN 28.05(28.2)3303
REG.CERAMIC 3.06(2.92)10
RESTILE CER. 4.19(4.25)409
SAGAR CEM. 683.25(684)103
SAMKRG PIST. 192.5(191.05)2507
SAMPRE NUTRI 39(37.25)406
SANGHI IND. 60.65(60.05)30584
SATVAH.ISPAT 9.98(9.78)12517
SAVEN TECHNO 22.3(21.7)1284
SIBAR AUTO 38(39.45)1
SMS PHARMACE 67.5(68.5)1701
SREE RAYALA 155.95(155.7)93
STEEL EXCH 15.4(15.1)459
SURANATP 4.6(4.65)20166
SURYACHAKRA .36(.36)18126
SURYAMBA SP 66(66.65)1155
SURYLAK.COTT 42.1(42.1)198
SUVEN LIFE S 227.35(229.9)26956
TAJ GVK HOTL 175.4(179.8)7201
TANLA 30.55(30.75)8953
TCI INDUS. 695(695)10
TRANSCORP IN 22.4(21.8)3319
TRANSGENE BI 3.32(3.31)517
TRANSPORT CO 286.35(289.1)2148
USHER AGRO 2.55(2.53)7190
VICEROY HOTE 5.15(4.92)36433
VIJAY TEXTIL 43.9(41.65)450
VIMTA LABS 314.25(310)2652
VIRAT CRANE 33(32.35)710
VIRINCHI 82.8(83.05)9218
VISAKA IND. 430.2(427.55)655
VISTA PHARMA 29(29.5)2732
VIVIMED LABS 36.85(37.05)67523
VST INDUS. 3279.2(3262.6)74
WATERBASE 164.5(165.65)43488
XLENERGY .95(.98)34
ZEN TECH 78.7(80)2949
ZENOTECH 37.85(37.3)1716

ఎన్ఎస్ఈ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 576.65(574.3)5703
AARTIIND 1443.7(1421.2)21774
ABAN 74.75(75.1)316609
ABB 1336.75(1313.3)104257
ABFRL 202.5(204.85)531390
ABGSHIP 2.1(2)57811
ACC 1508.1(1479.7)791436
ADANIENT 161(161.55)3890636
ADANIPORTS 387.7(387.4)2062181
ADANIPOWER 50.95(50.95)5589391
ADANITRANS 198.4(197.05)127476
AEGISCHEM 204.1(192.35)276250
AHLUCONT 326.5(305)119452
AIAENG 1677.15(1679.65)28576
AJANTPHARM 1185.7(1187.55)288410
AKZOINDIA 1749.3(1679.6)25407
ALBK 46.1(46.85)3134007
ALLCARGO 108.5(108.5)33046
ALOKTEXT 3.9(3.75)3684129
AMARAJABAT 742.85(734.8)226200
AMBUJACEM 225.1(220.95)2836456
AMTEKAUTO 3.25(3.4)61878
ANANTRAJ 36.35(36.3)252945
ANDHRABANK 29.4(29.5)386323
APARINDS 660.25(660.05)2177
APLLTD 599.7(572.25)96449
APOLLOHOSP 1258.3(1241.85)559848
APOLLOTYRE 235.95(234.5)1888044
ARVIND 97.8(97.6)1260606
ASHIANA 121.2(114.7)60264
ASHOKA 124.4(125)46569
ASHOKLEY 102.5(102.75)11768308
ASIANPAINT 1373.05(1366)698593
ASTRAL 1127.5(1161.75)35300
ASTRAZEN 1451.6(1470.25)6621
ATUL 3436.95(3426.5)5084
AUROPHARMA 732.95(723.95)1869123
AXISBANK 619.9(625.05)6030093
BAJAJ-AUTO 2720.15(2717.5)406069
BAJAJCORP 369.15(359.85)19141
BAJAJELEC 504.5(497.4)406908
BAJAJFINSV 6476.95(6502.9)204888
BAJAJHIND 8.7(8.7)1831074
BAJAJHLDNG 2950(2934.95)29552
BALKRISIND 923.9(913.2)666867
BALLARPUR 5.5(5.4)346984
BALMLAWRIE 203.3(200.95)62532
BALRAMCHIN 102(99.65)2481004
BANKBARODA 118.8(118.35)10237262
BANKINDIA 104.1(102.95)11927697
BASF 1539.45(1601.55)35478
BATAINDIA 1134.3(1136.8)585584
BBTC 1324.1(1319.45)77870
BEML 905.2(908.5)1525828
BERGEPAINT 330.3(330.15)528273
BFUTILITIE 216.5(208.3)884144
BGRENERGY 61.15(60.7)40148
BHARATFIN 1012.7(1004.8)195145
BHARATFORG 508.7(507.25)842419
BHARTIARTL 312.5(316.55)3795043
BHEL 73.1(72.05)7130426
BIOCON 629.05(620.8)1385682
BIRLACORPN 600.2(597.8)25354
BLISSGVS 165(157.1)1824501
BLUEDART 3371.45(3309.95)6260
BLUESTARCO 622.9(618.05)92016
BOMDYEING 113.75(114.15)594018
BOSCHLTD 19611.2(19629.75)9793
BPCL 362.75(361.9)3391001
BRFL 8.5(8.7)421808
BRIGADE 217.95(220.65)250935
CADILAHC 348.45(345.3)1171717
CANBK 275.05(277.45)4258488
CARERATING 986.7(978.8)44116
CASTEXTECH 1.25(1.2)322427
CASTROLIND 151.25(151.85)872578
CCL 269.4(271.95)81669
CEATLTD 1306.4(1300.35)362367
CENTRALBK 36.65(36.05)1409898
CENTURYPLY 177.85(177)489464
CENTURYTEX 922.95(918.9)675580
CERA 2373.3(2360.3)2141
CESC 668.35(674.75)540330
CHAMBLFERT 148.2(147.65)167972
CHENNPETRO 296.5(289.75)1106434
CHOLAFIN 1259.7(1246.9)244064
CIPLA 519.5(522)1897948
CLNINDIA 419.25(410.8)12317
COALINDIA 240.75(242.3)3549194
COLPAL 1343.55(1320.15)538109
COROMANDEL 450.25(449.8)86090
CORPBANK 28.9(29.45)280445
COX&KINGS 166.3(163.35)131723
CRISIL 1613.55(1608.65)4023
CUB 195.05(187.55)936491
CUMMINSIND 849.7(859.65)744466
CYIENT 620(614.5)124662
DABUR 430.65(433.25)2076007
DBCORP 169.3(168.35)26630
DBREALTY 28.3(28.8)436615
DCBBANK 169.25(166.45)1152826
DCMSHRIRAM 338.4(339.15)60709
DEEPAKFERT 148.65(150.05)117022
DELTACORP 253.6(250.65)1914223
DEN 70.3(70.55)88939
DENABANK 17.1(17.05)476796
DHANUKA 464.75(462.2)36898
DHFL 249.4(240.35)17694140
DISHTV 38.25(38)3866785
DIVISLAB 1482.65(1467.2)420785
DLF 177.55(177.95)4653719
DREDGECORP 440.8(371.75)8070710
DRREDDY 2616.5(2621.9)1026529
DYNAMATECH 1503(1511.85)682
ECLERX 1074.35(1095.1)3680
EDELWEISS 182.2(180.75)913554
EICHERMOT 23158.35(23124.1)43103
EIDPARRY 206.65(204.65)60799
EIHOTEL 197.95(198.35)200800
ELECTCAST 21.65(21.35)109875
ELGIEQUIP 261.25(269.45)23691
EMAMILTD 420.1(409.15)213267
ENGINERSIN 125(126.7)1185657
EROSMEDIA 87.75(87.1)210590
ESCORTS 706.1(701.85)1189097
ESSDEE 21.05(20.05)14406
ESSELPACK 109.7(108.35)143034
EVEREADY 187.6(186.7)102047
EXIDEIND 267.95(265.45)1250437
FCONSUMER 45.55(45.85)1334136
FDC 172.1(172.95)49746
FEDERALBNK 93.25(93.25)5026123
FINCABLES 454.2(458.55)47976
FINPIPE 544.55(551.8)8309
FLFL 420.95(393.25)34843
FORTIS 140.5(137.4)1851994
FSL 46.9(46.9)1331532
GAIL 360.3(356.3)2659906
GATI 86.95(86.95)300594
GDL 129.5(130.05)68088
GEPIL 835.1(820.55)4513
GESHIP 315.75(309.85)26523
GET&D 292.65(296.25)40907
GILLETTE 6498.95(6497.7)2464
GLAXO 1515.35(1512.05)13299
GLENMARK 693.05(696.75)991436
GLOBOFFS 14.3(13.7)14790
GMDCLTD 89.2(88.25)84614
GMRINFRA 16.4(16.25)11417461
GODFRYPHLP 887.05(886.45)173906
GODREJCP 810.65(810.85)482685
GODREJIND 546.45(538)422924
GODREJPROP 652.7(668)187097
GPPL 102.65(102.25)91632
GRANULES 89.75(89.85)383217
GREAVESCOT 118.55(118.8)210866
GREENPLY 138(138.85)28293
GRINDWELL 561.1(555.65)22347
GRUH 316.05(312.15)219390
GSFC 116.2(112.7)2872762
GSKCONS 7645.25(7669.15)31297
GSPL 175.85(174.75)204232
GUJFLUORO 908.85(898.95)34742
GUJGASLTD 670.05(664)111815
GULFOILLUB 821.2(820.65)4073
GVKPIL 7.75(7.85)691968
HATHWAY 30.8(30.9)120840
HAVELLS 691.5(690.1)485613
HCC 13.1(10.95)62158748
HCL-INSYS 25.05(25.2)452852
HCLTECH 964.35(958.35)718502
HDFC 1968.35(1979.95)2289993
HDFCBANK 2121.7(2122.9)1466632
HDIL 26.3(25.05)10966530
HEIDELBERG 151.15(151)76231
HEROMOTOCO 3104.25(3122.6)279055
HEXAWARE 332.9(329.95)739629
HFCL 21.2(21.1)945114
HIMATSEIDE 213.35(216.7)35761
HINDALCO 226.2(223.5)6944360
HINDCOPPER 52.45(50.75)2986914
HINDPETRO 253.25(255.9)4248514
HINDUNILVR 1819.65(1822.05)757071
HINDZINC 278.65(275.4)1085705
HMT 20.95(20.3)113
HMVL 128.5(126.6)4615
HONAUT 21995.65(21879.45)682
HOTELEELA 15.45(15.35)880308
HSIL 234.8(230.95)86410
HTMEDIA 39.8(40.55)1169623
IBREALEST 87.45(87.25)1146911
IBULHSGFIN 853.85(849.25)5424039
ICICIBANK 360.15(360.75)7314108
ICRA 3198.7(3185.05)529
IDBI 61.25(61.45)2651128
IDEA 37.75(37.5)7315409
IDFC 43.6(43.4)2011877
IFBIND 845.6(836.3)4646
IFCI 14.95(14.85)3619680
IGARASHI 568.4(568.95)17058
IIFL 504.2(495.2)48112
IL&FSTRANS 13.95(14.65)110456
INDHOTEL 147.7(148.45)568173
INDIACEM 96.1(95.2)4017238
INDIANB 243.55(242.6)868633
INDOCO 216.55(216.5)9675
INDUSINDBK 1599.3(1583.25)933039
INEOSSTYRO 691.75(684.8)790
INFRATEL 259(263)1577464
INFY 658.95(656.95)3373319
INGERRAND 604.75(585.95)50601
INOXLEISUR 247.35(240.65)130867
INOXWIND 76.8(77)19795
INTELLECT 224.6(223.55)125427
IOB 14.95(14.95)290179
IOC 137.05(138.2)7360454
IPAPPM 443.35(446.65)37941
IPCALAB 802.1(781.2)79435
IRB 164.15(161.85)1557868
ITC 281.65(282.25)5452405
J&KBANK 37.7(37.3)282142
JAGRAN 116.75(113.15)80973
JAICORPLTD 111.3(112.4)726674
JBCHEPHARM 305.9(300.25)33632
JBFIND 22.45(21.4)74442
JCHAC 1820.75(1780.9)8167
JETAIRWAYS 277.45(276.6)5634160
JINDALPOLY 232.4(232.15)13124
JINDALSTEL 164.9(161.05)12798461
JISLJALEQS 69.8(69.2)3317840
JKCEMENT 713.55(708.2)11366
JKIL 132.95(132.45)77720
JKLAKSHMI 293(288.15)61473
JKTYRE 103.7(104.35)332241
JMFINANCIL 93.85(92)515321
JPASSOCIAT 7.7(7.6)17684192
JPINFRATEC 3.8(3.85)2114080
JPPOWER 2.05(2.05)1056047
JSWENERGY 68.65(69.35)512406
JSWHL 2305.6(2332.25)537
JUBILANT 710.6(705.95)190524
JUBLFOOD 1252(1248.65)1508620
JUSTDIAL 501.8(502.5)1231015
JYOTHYLAB 213.7(208.65)253317
KALPATPOWR 392.2(378.5)112565
KANSAINER 490.75(482.1)81148
KEC 301.45(299.15)417147
KESORAMIND 86.65(86.8)167535
KIRLOSENG 205.55(203.8)10154
KITEX 111.05(109.65)24520
KOLTEPATIL 238.4(239.45)21132
KOTAKBANK 1256.5(1241.35)2324352
KPIT 218.1(217.9)451922
KRBL 281.65(281.05)42546
KSCL 574.65(576.25)269555
KSK 1.55(1.6)577405
KTKBANK 112.2(112.5)1141455
KWALITY 8.25(8.2)1032617
L&TFH 152.6(154.45)4509762
LAKSHVILAS 87.15(86.95)484925
LAOPALA 219.95(219.65)53898
LAXMIMACH 5738.8(5742.85)1052
LICHSGFIN 488.7(488.75)1752029
LT 1437.55(1439.4)1487860
LUPIN 844.3(840.3)1149648
M&M 803.85(803.55)2232551
M&MFIN 473.65(476.15)836362
MAGMA 110(109.8)33338
MAHINDCIE 257(249.3)323941
MAHLIFE 390.15(391.4)6584
MANAPPURAM 93(92.35)2542629
MANPASAND 88.85(88.6)165973
MARICO 373.4(378.1)842223
MARKSANS 27.85(27.8)757163
MARUTI 7465.5(7505.55)547975
MAYURUNIQ 388.4(387.55)7775
MCLEODRUSS 118.55(115.95)254551
MERCK 3078.7(3051)32090
MHRIL 211.95(207.75)283552
MINDACORP 147.7(145.3)104464
MINDTREE 864.5(864.1)317152
MMTC 30.9(30)5039323
MOIL 171.15(170.6)70729
MONSANTO 2621.7(2624.75)522
MOTHERSUMI 166.85(162.7)4595515
MOTILALOFS 670.15(681.9)51655
MPHASIS 1018.45(1004.05)494151
MRF 66984.7(67036.95)5943
MRPL 75.5(74.9)1736432
MTNL 16.2(14.1)11190294
MUTHOOTFIN 516(504.5)1775209
NATCOPHARM 680.05(683.3)71116
NATIONALUM 65.8(63.9)5419202
NAUKRI 1440.65(1454.25)95188
NAVKARCORP 56.7(55.75)1137154
NCC 88.15(86.55)11380623
NETWORK18 40.8(40.35)233603
NHPC 26(25.95)1357499
NIITTECH 1149.3(1154.35)313126
NITINFIRE 1.8(1.8)44580
NLCINDIA 69.65(69.8)259253
NMDC 96.85(95.5)2112880
NTPC 149.05(149.85)4175741
OBEROIRLTY 440.85(451.3)256403
OFSS 3707.75(3660.85)20750
OIL 174.8(177.8)761462
OMAXE 213.75(213.75)262160
ONGC 149.9(150.5)5778308
ORIENTBANK 95.65(95.6)2845956
ORIENTCEM 81.35(81.5)36092
ORISSAMINE 976.9(958.65)31877
PAGEIND 25238.85(24973.4)47176
PARSVNATH 7.35(7.4)55235
PCJEWELLER 86.2(87.8)10626428
PEL 2381.75(2358.15)823504
PERSISTENT 622.65(630.45)223468
PETRONET 224.15(226.1)1227510
PFC 107.35(105.1)10352909
PFIZER 2854.35(2796.25)163580
PFS 17.35(17.35)331032
PGHH 9884.1(9884.1)2708
PHOENIXLTD 563.6(556.5)15897
PIDILITIND 1107.85(1101.95)401950
PIIND 862.45(857.15)169432
PNB 78.1(78.45)13924275
POWERGRID 198.65(197.05)3553755
PRAJIND 109.7(106.1)892830
PRESTIGE 219.9(214.2)172310
PRSMJOHNSN 88.6(88.2)158959
PTC 92.85(91.9)1664986
PUNJLLOYD 4.2(4.15)974150
PURVA 72.5(72.45)43301
PVR 1604.55(1585.1)485188
RADICO 400.45(403.2)350643
RAIN 133.9(132.95)458647
RAJESHEXPO 571(570.3)633389
RALLIS 178.65(179.15)311395
RAMCOCEM 639.9(637.9)304260
RAMCOSYS 274.75(276.8)10390
RATNAMANI 943.2(940.75)2200
RAYMOND 844.75(837.05)605339
RCF 64(63.95)743758
RCOM 14.4(14.7)71586882
RECLTD 122.15(122)8343680
REDINGTON 88.65(88)76991
RELAXO 732.8(731.85)9803
RELCAPITAL 229.55(228.05)6544557
RELIANCE 1121.25(1125.55)7222817
RELINFRA 316.2(311.95)3852359
RENUKA 10.7(10.75)647036
REPCOHOME 399.15(401.45)444408
RIIL 338.3(340.55)138076
RKFORGE 537.6(509.4)49351
RNAVAL 13.95(14.1)1080867
ROLTA 8.4(8.45)1149608
RPOWER 28.65(29.1)9823948
RTNPOWER 3.45(3.4)1160489
RUCHISOYA 8.95(8.55)401051
SADBHAV 211.2(207.8)57218
SADBHIN 99.6(101.15)5392
SAIL 56.35(54.65)21021929
SANOFI 6370.5(6339.4)13500
SBIN 295.9(294.8)9526067
SCHAEFFLER 5697.75(5624.75)4114
SCHNEIDER 101.35(101.1)46768
SCI 48.15(47.7)740764
SHARDACROP 302.25(307.2)7280
SHILPAMED 385.55(382.5)5120
SHK 171.8(171.95)65836
SHOPERSTOP 540.2(529.75)81493
SHREECEM 17236.1(17227.05)10698
SHRIRAMCIT 1589.85(1592)3770
SIEMENS 1046.9(1043.35)480175
SIMPLEXINF 197.65(196)9359
SINTEX 11.8(11.75)794810
SITINET 11(11.15)30444
SJVN 25.55(25.2)922842
SKFINDIA 1907.25(1899.1)2757
SMLISUZU 664.5(665.7)6427
SNOWMAN 34.95(35.1)95212
SOBHA 455.3(447.45)64714
SOMANYCERA 328.7(325.5)25125
SONATSOFTW 302.65(300.1)42897
SOUTHBANK 15.55(15.35)7436595
SPARC 188.05(190.35)736319
SREINFRA 36.2(35.75)2051558
SRF 1999.65(2001.7)293685
SRTRANSFIN 1239.95(1224.45)1141657
STAR 461(464.55)522917
STCINDIA 146.4(136)2502705
SUNDARMFIN 1438.7(1423.2)29236
SUNDRMFAST 534.9(532.2)132370
SUNPHARMA 430.5(425.2)6368707
SUNTV 607.75(615.3)2495824
SUPREMEIND 1174.75(1196.95)32347
SUVEN 226.55(230.2)139514
SUZLON 5.4(5.45)6991627
SWANENERGY 101.2(101.35)282344
SYMPHONY 1166.65(1175.8)20658
SYNDIBANK 39.3(39.5)5333761
SYNGENE 560.2(562.15)117359
TAKE 148.95(147.85)71420
TATACHEM 706.7(709.5)704148
TATACOFFEE 97.3(97.1)134543
TATACOMM 524.3(522.2)224554
TATAELXSI 1020.4(1012.7)384489
TATAGLOBAL 219.4(220.8)965858
TATAMOTORS 172.7(170.85)8511388
TATAMTRDVR 92.65(91.95)1474160
TATAPOWER 76.8(77.1)3602334
TATASPONGE 857.7(861.95)77064
TATASTEEL 521.05(512.85)7965812
TATASTLBSL 39.65(39.25)1225418
TBZ 66.55(68.25)113485
TCS 1893.05(1896.05)1879740
TECHM 723.15(714)1814655
TEXRAIL 59.05(58.65)269541
THERMAX 1120.25(1078.75)42851
THOMASCOOK 234.2(230.85)71324
TIDEWATER 5435.1(5398.5)712
TIMKEN 581(567.65)14474
TITAN 931(922.7)4917511
TNPL 257.4(254.1)40588
TORNTPHARM 1771.4(1779.3)128854
TORNTPOWER 261.8(258.65)605373
TREEHOUSE 4.7(4.65)2274
TRIDENT 66.4(65.45)335043
TRITURBINE 110.5(113.5)17259
TTKPRESTIG 7488.45(7463.85)1479
TTML 4(3.95)689077
TV18BRDCST 38.2(38.35)4432798
TVSMOTOR 571.25(564.2)1059089
TVSSRICHAK 2506.45(2486)1726
TVTODAY 372.95(370.2)10244
UBL 1377(1377.55)645534
UCOBANK 20.3(20.55)446958
UFLEX 283.3(278.6)93945
ULTRACEMCO 3990.95(4004.95)157905
UNICHEMLAB 191.3(192.1)39700
UNIONBANK 85.9(85.95)6966710
UNITECH 2.05(2.05)1252104
UPL 758.25(758.4)1499975
VAIBHAVGBL 714.6(713.35)9040
VAKRANGEE 33.3(34.45)5169551
VEDL 202.2(199.4)9580784
VIDEOIND 3.25(3.1)140288
VIJAYABANK 50.05(50.25)291169
VINATIORGA 1653.4(1625.15)27660
VIPIND 516.4(508.95)186534
VOLTAS 553.5(551.3)1100958
VRLLOG 293.05(291.35)24250
VSTIND 3272.85(3268.5)695
VTL 1114(1029.35)34198
WABAG 259.2(260.2)123310
WABCOINDIA 6965.8(6993.6)3638
WELCORP 139.3(139.05)126335
WELSPUNIND 59.8(59.6)311387
WHIRLPOOL 1390.55(1365.8)64297
WIPRO 330.85(330.05)2136121
WOCKPHARMA 523.25(518)1166420
WONDERLA 269.95(270)21648
ZEEL 476.45(474.45)2663133
ZEELEARN 35.75(35.1)71848
ZYDUSWELL 1360.45(1356.75)5026

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2018-19)లో దేశీయ స్టీల్ వినియోగం 7 శాతం మేర వృద్ధి నమోదు చేసుకోవచ్చని ఇక్రా అంచనా వేసింది. 2019-20లోనూ ఇదే ట్రెండ్ కొనసాగవచ్చని పేర్కొంది. మౌలిక సదుపాయాల పెంపుపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించడం స్టీల్ వినియోగం పెరగడానికి దోహదపడుతోందని రేటింగ్ ఏజెన్సీ అంటోంది.

'ప్రీమియం' సందడి!

స్మార్ట్ ఫోన్ల మార్కెట్లో కొత్త ఒరవడి

» భారీగా కొత్త మోడళ్లు

» మొత్తం మొబైల్ విక్రయాల్లో 12% వృద్ధి అంచనా



కొత్త ఏడాది భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ప్రీమియం బ్రాండ్లు సందడి చేయనున్నాయి. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్ అయిన భారత్‌లోకి పెద్ద సంఖ్యలో ప్రీమియం మోడళ్లు వచ్చే వీలుంది. అయితే.. అందుబాటు ధరల్లో లభించే స్మార్ట్‌ఫోన్లు, ఎంట్రీ లెవెల్ ఫోన్లే విక్రయాలకు ప్రధాన చోదకం కాగలవని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు 2018 అత్యంత ఆశాజనక సంవత్సరమని విశ్లేషిస్తున్నారు. 2018లో దేశీయ మార్కెట్‌లో మొబైల్ ఫోన్ల విక్రయాలు 11 శాతం వృద్ధితో 15 కోట్ల యూనిట్లకు పెరగవచ్చని,. వచ్చే ఏడాదిలో ఈ వృద్ధి 12 శాతంగా నమోదుకావచ్చని అంచనా. స్మార్ట్‌ఫోన్ విక్రయాల్లో చైనా తర్వాత స్థానంలో ఉన్న భారత్‌లో ఇప్పటికీ అందుబాటు ధరల్లో ఉండే మోడళ్లకే ఆదరణ ఎక్కువ. అయితే, మున్ముందు ఈ ట్రెండ్ మారనుందని అంచనా.

- కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం.. మధ్య శ్రేణి ధర (దాదాపు రూ.14,000-28,000) స్మార్ట్ ఫోన్ మోడళ్ల విక్రయాలు 2018లో 20 శాతం పెరగవచ్చు. వచ్చే ఐదేళ్లలో నాలుగింతలయ్యే అవకాశం ఉంది.

- ఇప్పటివరకు ప్రీమియం మోడళ్లలో మాత్రమే ఉండే ఫుల్ స్క్రీన్ డిస్‌ప్లే, బయోమెట్రిక్ సెక్యూరిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్స్ ఇప్పుడు మధ్య ధర శ్రేణి మోడళ్లలోనూ అందుబాటులోకి రావడంతో వీటి విక్రయాలు పెరుగుతున్నాయి.

- కొత్త ఏడాదిలో ప్రీమియం బ్రాండ్లైన వన్ ప్లస్, యాపిల్ విక్రయాలు కూడా మెరుగైన వృద్ధి నమోదు చేసే వీలుంది.

- ఐటెల్, ఇన్ఫినిక్స్, టెక్నో బ్రాండ్‌నేమ్‌తో రూ.7000-15,000 ధర శ్రేణిలో ఫోన్లను విక్రయిస్తున్న చైనా కంపెనీ ట్రాన్షన్ కూడా 2019పై ఆశాజనకంగా ఉంది.

ఫోల్డబుల్ ఫోన్లు వచ్చేస్తున్నాయ్!

5జీ సేవలు, మడతపెట్టే స్క్రీన్ కలిగిన స్మార్ట్‌ఫోన్లు (ఫోల్డబుల్ ఫోన్లు) వంటి నూతన ఆవిష్కరణ కోసం అంతర్జాతీయ కొనుగోలుదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే శామ్‌సంగ్‌తోపాటు పలు కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లను తయారు చేసే పనిలో ఉన్నాయి. భారత కస్టమర్లు మాత్రం వీటికోసం మరికొన్నేళ్లు వేచి చూడాల్సిందే.

ఆన్‌లైన్ విక్రయాలు తగ్గుతాయా?

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి బడా ఈ-కామర్స్ పోర్టళ్లలో మొబైళ్ల ఎక్స్‌క్లూజివ్ సేల్స్, భారీ డిస్కౌంట్ ఆఫర్లకు ఇక కాలం చెల్లినట్లే. ఎందుకంటే, ప్రభుత్వం ఈ-కామర్స్ మార్కెట్ ప్లేస్ సంస్థల విక్రయ నిబంధనలను కఠినతరం చేసింది. ఈ సంస్థలపై విధించిన ఆంక్షలు 2019, ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి.

2018-19పై ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అంచనాలు

రూ.1.65 లక్షల కోట్లు - దేశంలో మొబైళ్ల తయారీ విలువ
29 కోట్లు - దేశంలో తయారు కానున్న హ్యాండ్‌సెట్ల సంఖ్య
రూ.3 లక్షల కోట్లు - దేశంలో మొబైల్ తయారీ యూనిట్ల ఏర్పాటుతో భారత్‌కు ఆదా
268 - దేశంలోని మొబైల్ తయారీ యూనిట్ల సంఖ్య
6.7 లక్షలు - మొబైల్ తయారీ యూనిట్లలో లభించిన ఉద్యోగాలు

44 శాతం - జూలై-సెప్టెంబర్ త్రైమాసిక విక్రయాల్లో చైనా కంపెనీలైన షామీ, వివో, ఒప్పోల మార్కెట్ వాటా
హెచ్‌టీసీ, కామియో - 2018లో భారత మార్కెట్ నుంచి వైదొలిగిన మొబైల్ బ్రాండ్లు
రియల్‌మీ - 2018లో ఇండియన్ మార్కెట్లోకి ప్రవేశించిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్

పీసీ మార్కెట్‌కూ ఆశాజనకమే..

కొత్త ఏడాదిలో వ్యాపార పరిస్థితులపై పర్సనల్ కంప్యూటర్ (పీసీ) ఇండస్ట్రీ వర్గాలు సైతం ఆశాజనకంగా ఉన్నారు. భారత్‌లో పీసీ మార్కెట్ భారీ మార్పులకు లోనవుతోందని.. ప్రీమియం, గేమింగ్ కంప్యూటర్ల విక్రయాల వాటా గణనీయంగా పెరుగుతోందని హెచ్‌పీ ఇండియా సీనియర్ డైరెక్టర్ విక్రమ్ బేడీ తెలిపారు. 2019లో సన్నని, పలుచని, తక్కువ బరువుండే మోడళ్లదే ఆధిపత్యం కానుందని ఆసుస్‌లో పీసీ విభాగ హెడ్ అర్నాల్డ్‌సు అన్నారు. అందుబాటు ధరల్లోనే అత్యంత శక్తిమంతమైన ల్యాప్‌టాప్‌లను తయారు చేయడంపై ఇండస్ట్రీ దృష్టి సారించిందన్నారు.

23 వస్తువులు, సేవలపై నేటి నుంచి పన్ను తగ్గింపు

న్యూఢిల్లీ: సామాన్య, మధ్యతరగతికి కొత్త సంవత్సర కానుకగా కేంద్రం 23 వస్తువులు, సేవలపై జీఎస్‌టీని మంగళవారం నుంచి తగ్గిస్తోంది. డిసెంబరు 22న ప్రకటించిన ఈ తగ్గింపు కొత్త ఏడాది మొదటి రోజు నుంచే అమల్లోకివస్తుంది.

28 శాతం నుంచి 18 శాతానికి తగ్గేవి

● భారీవాహనాల చక్రాల రిమ్ముల్లో వాడే పుల్లీలు, ట్రాన్స్‌మిషన్ రాడ్లు, గేరు బాక్సులు ● 32 అంగుళాల టీవీలు ● లిథియం బ్యాటరీల పవర్ బ్యాంకులు ● డిజిటల్ కెమెరాలు, వీడియో కెమెరా రికార్డర్లు
● వీడియో గేమ్ కన్సోల్స్, ఇతర క్రీడా సామాగ్రి ఉపకరణాలు

18 నుంచి 12 శాతం శ్లాబులోకి వచ్చేవి

● రూ. 100 వరకు ఉండే సినిమా టిక్కెట్లపై ఇక 12 శాతం జీఎస్టీయే ఉంటుంది. (రూ.100 పైన టికెట్లపై 18 శాతం)
● సరుకు రవాణా చేసే వాహనాల థర్డ్ పార్టీ ప్రీమియం
● రబ్బరు బిరడా మూతలు

18 నుంచి 5 శాతం

● పాలరాతి ధూళి, ముక్కలు

12 నుంచి 5 శాతం

● వాకింగ్ స్టిక్స్ (ఊతకర్రలు)
● ఫ్లైయాష్ బ్లాకులు

జీఎస్‌టీ లేనివి

● మ్యూజిక్ బాక్సులు ● కూరలు (వండినవి లేదా డబ్బాల్లో పెట్టి అమ్మేవి కూడా)
● కూరలు, ఆహార దినుసులు పాడవకుండా వాడే ప్రిజర్వేటివ్స్

జన్‌ధన్‌యోజన సేవలు

పుణ్యక్షేత్రాలకు ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం నడిపే రవాణా సేవలకు 5 శాతమే వసూలు చేస్తారు.

పాత డెబిట్ కార్డులకు ఇక చెల్లు

న్యూఢిల్లీ: మీ దగ్గరున్న డెబిట్ కార్డు పనిచేస్తుందా? మీ కార్డులో ఈఎంవీ చిప్ ఉంటేనే నేటి నుంచి లావాదేవీలు జరిపే వీలుంటుంది. పాత మాగ్నెటిక్ స్ట్రిప్ కార్డుల యుగం 2018తోనే ముగిసిపోయింది. ఈ తరహా డెబిట్ కార్డులు జనవరి 1 నుంచి ఏటీఎంలలో, పాయింట్ ఆఫ్ సేల్స్ (పీఓఎస్) యంత్రాలలో, ఆన్‌లైన్ షాపింగ్‌కు పనిచేయవు. అయితే.. ఆన్‌లైన్ బ్యాంకింగ్‌కు మాత్రం ఇబ్బందులు ఉండబోవని బ్యాంకర్లు చెబుతున్నారు. వినియోగదారులు కొత్త ఈఎంవీ చిప్ కార్డులను తీసుకునేదాకా ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో నగదు బదిలీ సందర్భంగా సెక్యూరిటీ అథెంటికేషన్‌గా వీటిని వాడవచ్చని వెల్లడించారు.

16 నెలల కనిష్ఠానికి కీలక రంగాల వృద్ధి

న్యూఢిల్లీ: దేశంలోని ఎనిమిది (బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఫెర్టిలైజర్స్, ఉక్కు, సిమెంట్, విద్యుత్) కీలక పరిశ్రమల వృద్ధి నెమ్మదించింది. నవంబరు నెలలో ఈ రంగాల్లో వృద్ధి 3.5 శాతంగా నమోదైంది. ఇది 16 నెలల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. ముడిచమురు, ఫెర్టిలైజర్స్ ఉత్పత్తి తగ్గడమే వృద్ధి నెమ్మదించడానికి కారణమైనట్టు ప్రభుత్వ గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. ఇంతకు ముందు 2017 జూలైలో ఈ కీలక పరిశ్రమ వృద్ధి 2.9 శాతంగా నమోదైంది. గత నవంబరులో నమోదైన వృద్ధి 6.9 శాతంగా ఉంది. 2018 నవంబరులో ముడిచమురు, ఫెర్టిలైజర్ ఉత్పత్తిలో వరుసగా 3.5 శాతం. 8.1 శాతం ప్రతికూల వృద్ధి నమోదైంది. సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఉక్కు, సిమెంట్ రంగాల వృద్ధి వరుసగా 0.5 శాతం, 2.3 శాతం, 6 శాతం, 8.8 శాతానికి తగ్గింది. ఈ రంగాల్లో వృద్ధి తగ్గడం వల్ల పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)పైనా ప్రభావం పడుతుంది. మొత్తం పారిశ్రామికోత్పత్తిలో ఈ రంగాల వాటా 41 శాతంగా ఉంది. ఇక నవంబరులో బొగ్గు, విద్యుత్ ఉత్పత్తి 3.7 శాతం, 5.4 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-నవంబరు మధ్యకాలంలో ఈ ఎనిమిది రంగాల్లో వృద్ధి 5.1 శాతంగా నమోదైంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో వృద్ధి 3.9 శాతంగా ఉంది.

టెక్ మహీంద్రాకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): ఐటీ దిగ్గజ సంస్థ టెక్ మహీంద్రాకు హైకోర్టులో ఊరట లభించింది. సత్యం కంప్యూటర్స్ కుంభకోణంలో అక్రమ ఆస్తులుగా పేర్కొంటూ 2012లో టెక్ మహీంద్రాకు చెందిన రూ.822 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను మనీలాండరింగ్ చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. ఈడీ ఉత్తర్వులు చెల్లవని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి రామసుబ్రమణియన్, జస్టిస్ జే ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం సోమవారం ఆదేశాలు జారీచేసింది. 2009లో సత్యం కంప్యూటర్స్ కుంభకోణం వెలుగులోకి వచ్చాక ఆ సంస్థను టెక్ మహీంద్రా స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.

హ్యాపీ న్యూ ఇయర్!

పునరుద్ధరణ బాటలో బ్యాంకింగ్

ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

ఆర్థిక స్థిరత్వ నివేదిక విడుదల


ముంబై: దేశీయ బ్యాంకింగ్ రంగానికి మంచి రోజులొస్తున్నాయని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సంకేతాలిచ్చారు. మొండి బకాయిల సమస్య తగ్గుముఖం పడుతుండటంతో ఈ రంగం పునరుద్ధరణ బాటలో పయనిస్తోందన్నారు. సోమవారం విడుదల చేసిన అర్ధ సంవత్సరపు ఆర్థిక స్థిరత్వ నివేదిక(ఎఫ్ఎస్ఆర్)లో రాసిన ముందుమాటలో ఆయన ఈ మాట పేర్కొన్నారు. దాస్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టాక విడుదలైన మొదటి ఎఫ్ఎస్ఆర్ ఇది. ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) పాలన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు మరిన్ని సంస్కరణలు, బలహీన పీఎస్‌బీలకు మూలధన పునర్వ్యవస్థీకరణ ద్వారా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన మూడేళ్లలో తొలిసారిగా బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) తగ్గుముఖం పట్టాయి. బ్యాంకుల ఎన్‌పీఏ ప్రొవిజనింగ్ కవరేజీ నిష్పత్తి కూడా మెరుగుపడింది. బ్యాంకులు ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం పెరిగిందనడానికి ప్రొవిజనింగ్ కవరేజీ రేషియో పెరగడమే నిదర్శనం అన్నారు.

మొండి బకాయిలు తగ్గుముఖం

2018 మార్చి చివరినాటికి మొత్తం బ్యాంకింగ్ ఆస్తుల్లో 11.5 శాతంగా నమోదైన స్థూల ఎన్‌పీఏలు.. సెప్టెంబరు ముగిసేసరికి 10.8 శాతానికి తగ్గాయి. కేవలం పీఎస్‌బీల విషయానికొస్తే.. ఈ వాటా 15.2 శాతం నుంచి 14.8 శాతానికి తగ్గింది. ప్రైవేట్ రంగ బ్యాంకుల స్థూల ఎన్‌పీఏలు 4 శాతం నుంచి 3.8 శాతానికి తగ్గాయి. సమీక్ష కాలానికి దేశంలోని మొత్తం బ్యాంకుల నికర ఎన్‌పీలు 6.2 శాతం నుంచి 5.3 శాతానికి జారుకున్నాయి. ఆర్‌బీఐ జరిపిన పరిశీలనల ప్రకారం.. మున్ముందు ఎన్‌పీఏలు మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. 2019 మార్చి చివరినాటికి 10.3 శాతానికి తగ్గవచ్చని అంచనా. పీఎస్‌బీల స్థూల ఎన్‌పీఏలు 14.8 శాతం నుంచి 14.6 శాతానికి.. ప్రైవేట్ బ్యాంకుల విషయంలో 3.8 శాతం నుంచి 3.3 శాతానికి తగ్గవచ్చు.

మోసాలతో రూ.41,167 కోట్ల నష్టం

గడిచిన ఆర్థిక సంవత్సరం (2017-18)లో మోసాల కారణంగా బ్యాంకులు రూ.41,167 కోట్లు నష్టపోయాయి. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2016-17)తో నమోదైన రూ.23,933 కోట్ల నష్టంతో పోలిస్తే 72 శాతం పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో 5,917 బ్యాంక్ మోసాలు వెలుగు చూశాయి.



విదేశీ రుణాల సేకరణ 51,040 కోట్ల డాలర్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో భారత విదేశీ రుణాల సేకరణ 1,930 కోట్ల డాలర్ల (3.6 శాతం) మేర తగ్గి 51,040 కోట్ల డాలర్లకు తగ్గింది. కార్పొరేట్ కంపెనీలు విదేశాల నుంచి రుణాల సేకరించడం, ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ) డిపాజిట్లు తగ్గడంతోపాటు డాలర్‌తో రూపాయి విలువ పెరగడం కూడా ఇందుకు కారణం.

రూ.26 లక్షల కోట్లకు ఎన్‌బీఎఫ్‌సీల ఆస్తులు

సెప్టెంబరునాటికి దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల ఆస్తులు వార్షిక ప్రాతిపదికన 17.2 శాతం పెరిగి రూ.26 లక్షల కోట్ల స్థాయికి చేరుకున్నాయి. గత ఏడాది సెప్టెంబర్ చివరినాటికి ఈ విలువ రూ.22.2 లక్షల కోట్లుగా ఉంది.

నియంత్రణ మండళ్ల మధ్య సహకారం

దేశ ఆర్థిక రంగ నియంత్రణ మండళ్లు మరింత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ ఆర్థిక సంక్షోభంతో పాటు, గడిచిన కొన్నేళ్లలో పలు చిట్‌ఫండ్ మోసాలు వెలుగుచూసిన నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ వ్యాఖ్యలు చేసింది.

ఐదేళ్లలో గృహాల ధరలు తగ్గుముఖం

గృహ రుణాలు అధిక వృద్ధి నమోదు చేసుకుంటుండటంతోపాటు వడ్డీ రేట్లు తగ్గినప్పటికీ గడిచిన ఐదేళ్లలో దేశంలో ఇళ్ల ధరలు తగ్గుముఖం పట్టాయని ఆర్‌బీఐ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో దేశవ్యాప్త ఇళ్ల ధరల సూచీ 5.3 శాతానికి జారుకుంది. ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టింగ్ సేవల సంస్థ జేఎల్ఎల్ ఇండియా నివేదిక ప్రకారం.. 2018లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో గృహ విక్రయాలు 47 శాతం పెరిగాయి.

ఈపీఎఫ్ఓ చందాదారులకు ఈక్విటీ వాటా పెంపు!

న్యూఢిల్లీ: రిటైర్మెంట్ ఫండ్ నిర్వహణ సంస్థ ఈపీఎఫ్ఓ ఖాతాదారులు తమ ఖాతాల్లో జమ అయ్యే మొత్తంలో మరింత ఎక్కువ వాటా ఈక్విటీ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు అనుమతించే స్వేచ్ఛ కొత్త సంవత్సరంలో పొందవచ్చు. అలాగే వారికి కొన్ని సామాజిక భద్రతా ప్రయోజనాలు అందడంతో పాటు తమ నిధుల నిర్వహణ కోసం డిజిటల్ సాధనాలు కూడా పొందవచ్చు. ప్రస్తుతం ఈపీఎఫ్ఓ సంస్థ తన వద్ద ఉండే నిధుల్లో ఇన్వెస్ట్ చేయగల మొత్తంలో 15 శాతం మాత్రమే ఎక్స్ఛేంజి ట్రేడెడ్ ఫండ్స్‌లో (ఈటీఎఫ్) ఇన్వెస్ట్ చేసే వీలుంది. ప్రస్తుతం ఇలా ఇన్వెస్ట్ చేస్తున్న నిధుల పరిమాణం రూ.55,000 కోట్ల వరకు ఉంది. ప్రస్తుత విధానం ప్రకారం సభ్యులు వేర్వేరుగా తమ ఖాతాల నుంచి ఎంత మొత్తంలో ఇన్వెస్ట్ చేయవచ్చు అని ఎంచుకునే స్వేచ్ఛ గాని, ఆ వాటాను ఐచ్ఛికంగా పెంచుకునే అవకాశం గాని లేదు. ఇపుడు ఖాతాలో నిల్వ ఉన్న నగదును, ఈటీఎఫ్‌లో పెట్టిన వాటా సొమ్మును వేర్వేరుగా చూపించేందుకు సహాయపడే కొత్త సాఫ్ట్‌వేర్ ఈపీఎఫ్ఓ తయారుచేస్తోంది. ఇది గనుక అందుబాటులోకి వస్తే తమ నిధుల నుంచి స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయగల నిధుల పరిమాణం పెంచుకునే లేదా తగ్గించుకునే స్వేచ్ఛ ఖాతాదారులకే ఇవ్వడం సాధ్యపడుతుంది. ఇప్పటికే ఎన్నో డిజిటల్ సాధనాల ద్వారా ఖాతాదారులకు సేవలను ఎంతగానో మెరుగుపరిచామని ఈపీఎఫ్ఓ ట్రస్టీల సెంట్రల్ బోర్డు చైర్మన్ కూడా అయిన సంతోష్ గంగ్వార్ అన్నారు.

బీమా: టెక్నాలజీ మెరుగులు

2019పై అంచనా



న్యూఢిల్లీ: కొత్త సంవత్సరంలో బీమా రంగం సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాలే అండగా కొత్త బాటలో పయనించనుంది. ఇతర దేశాలతో పోల్చితే బీమా విస్తృతి ఇప్పటికీ తక్కువగానే ఉన్న కారణంగా మరింత మందికి బీమా విస్తరించడమే లక్ష్యంగా ఈ రంగం ముందడుగు వేయబోతోంది. 2018 సంవత్సరంలో ఈ రంగంలో చోటు చేసుకున్న సంస్కరణల జాబితా చాలా పెద్దదే. హెచ్ఐవీ, మానసిక రుగ్మతలకు కూడా బీమా కవరేజ్ విస్తరించడంతో పాటు దీర్ఘకాలిక థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి చేయడం, 50 కోట్ల మందికి విస్తరించేలా ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పేరిట కొత్త పథకం ఆవిష్కరించడం, ఆన్‌లైన్‌లో కస్టమర్‌కు తేలిగ్గా అర్థం కాగల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం, డిజిటలైజేషన్ వంటివి వాటిలో కొన్ని. కాగా వచ్చే ఏడాది కొత్త టెక్నాలజీలను అభివృద్ధి చేయడం ద్వారా పాలసీలను మరింత ఆకర్షణీయంగా, కస్టమర్‌కు తేలిగ్గా అర్థం కాగలవిగా మార్చాలని బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏ) బీమా కంపెనీలను కోరింది. ఐఆర్‌డీఏ చేపట్టిన పలు సంస్కరణలు రానున్న 12 నెలల కాలంలో ఆచరణీయం కానున్నాయి. బీమా పట్ల అవగాహన, ఆసక్తి తక్కువగా ఉన్న సమాజంలో ఆయుష్మాన్ భారత్ చాలా పెద్ద మార్పు తీసుకురానుంది. ఆరోగ్య బీమా రంగం మరింతగా విస్తరించనున్నదని, రానున్న సంవత్సరాల్లో మరిన్ని కస్టమర్ ప్రధాన పాలసీలు మార్కెట్‌లోకి రావచ్చునని కెనరా హెచ్ఎస్‌బీసీ ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ అనుజ్ మాథుర్ అన్నారు. వరుసగా మూడు సంవత్సరాలుగా బీమా మార్కెట్‌లో ప్రైవేటు రంగం వాటా పెరుగుతూ వస్తున్నదని హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేశ్ బాదామి అన్నారు. కస్టమర్లు చెమటోడ్చి సంపాదించిన సొమ్ముకు మరింత విలువ చేకూర్చగల విధంగా మరింత సరళమైన ఉత్పత్తులు మార్కెట్‌లోకి రావచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. ఇతర వర్ధమాన దేశాలతో పోల్చితే భారతదేశంలో బీమా విస్తరణ 3 శాతం కన్నా తక్కువగానే ఉంది.

యాక్సిస్ బ్యాంక్ ఎండీ అమితాబ్ చౌదురి



న్యూఢిల్లీ: యాక్సిస్ బ్యాంక్ నూతన మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓగా అమితాబ్ చౌదురి నియమితులయ్యారు. ఈయన నియామకం జనవరి ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. బ్యాంక్ ఎండీ, సీఈఓగా ఉన్న శిఖాశర్మ డిసెంబరు 31న పదవీ విరమణ చేయడంతో అమితాబ్ నియామకం జరిగింది. చౌదరి ఇంతకు ముందు హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎండీ, సీఈఓగా ఉన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి యాక్సిస్ బ్యాంక్ ఎండీ, సీఈఓగా ఈయన బాధ్యతలు చేపడతారని గత సెప్టెంబరులోనే ప్రకటించారు. డిసెంబరు 8న ఈయనను అదనపు డైరెక్టరుగా బోర్డులోకి తీసుకున్నారు.

ఆర్‌కామ్-జియో ఒప్పంద గడువు పొడిగింపు


న్యూఢిల్లీ: గతంలో కుదుర్చుకున్న ఒప్పంద గడువును 2019 జూన్ 28 వరకు పొడిగించుకున్నట్లు అంబానీ సోదరులకు చెందిన టెలికాం కంపెనీలైన ఆర్‌కామ్, రిలయన్స్ జియో ప్రకటించాయి. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) తన వైర్‌లెస్ ఆస్తులను ముకేశ్ అంబానీకి చెందిన జియోకు విక్రయించేందుకు 2017 డిసెంబర్ 28న ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, ఈ ఒప్పందం పూర్తి కావడానికి ఇంకా పలు అనుమతులు రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో విక్రయ ఒప్పంద గడువును పెంచుకున్నట్లు ఇరు కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించాయి.

30శాతం సెల్‌ఫోన్లు ఏపీలో తయారీ

"రాష్ట్రం ఏర్పడే నాటికి ఇక్కడ ఒక్క సెల్‌ఫోన్ పరిశ్రమ లేదు. ఇప్పుడు... దేశంలో తయారయ్యే సెల్‌ఫోన్లలో 30 శాతం మన రాష్ట్రంలోనే తయారవుతున్నాయి. రాబోయే రోజుల్లో దీన్ని 50 శాతానికి తీసుకెళ్తాం" అని చంద్రబాబు ప్రకటించారు. ప్రపంచంలో ప్రసిద్ధిచెందిన ఎలక్ట్రానిక్స్ కంపెనీలన్నీ రాష్ట్రానికి వచ్చాయన్నారు. తిరుపతిని ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ హబ్‌గా చేస్తున్నామని తెలిపారు. "విశాఖపట్నాన్ని పర్యాటక, ఫినెటెక్ హబ్‌గా... అమరావతిని ఇన్నోవేటివ్ హబ్‌గా... మొత్తం రాష్ట్రాన్ని ఒక ఇన్నోవేటివ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. జనవరిలోనే రిలయన్స్ జియో సెజ్‌ను తిరుపతిలో ప్రారంభించనున్నాం" అని తెలిపారు.

ఫలిస్తున్న పరి'శ్రమ'

810 పరిశ్రమల్లో 2.51 లక్షల ఉద్యోగాలు



"మేం పెట్టం, మీ దగ్గర ఎవరినీ పెట్టుబడులు పెట్టనీయం అన్నట్లుగా ప్రధాని మోదీ వ్యవహరించారు. మిడిల్ మోదీ కేసీఆర్, జూనియర్ మోదీ జగన్ ఆయనతో జతకట్టారు. అయినా... కష్టపడి, ఏళ్లతరబడి సంపాదించుకున్న విశ్వసనీయత దన్నుతో అన్నీ మనమే చేసుకున్నాం!"
- చంద్రబాబు

- ఇవి భాగస్వామ్య ఒప్పందాల్లోనివే
- మరెన్నో భారీ, మధ్యతరహా సంస్థలు
- కియ నుంచి హీరో దాకా ఎన్నెన్నో!
- 'ముగ్గురు మోదీ'లు మోకాలడ్డు
- అయినా సొంతంగా సాధిస్తున్నాం
- 62 వేల కోట్లతో పెట్రో కాంప్లెక్స్
- 4వ తేదీనే కాకినాడలో భూమిపూజ
- 9న రామాయపట్నం పోర్టుకు శ్రీకారం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన
- 'పరిశ్రమల'పై శ్వేతపత్రం విడుదల

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): "ముగ్గురు మోదీలు కలిసి మోకాలడ్డినా... నాకున్న విశ్వసనీయత, ఉత్తమ విధానాలతో రాష్ట్రానికి భారీ పరిశ్రమలు తీసుకువచ్చాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. పరిశ్రమలు, సేవారంగం, నైపుణ్యాభివృద్ధిపై సోమవారం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. "కడప ఉక్కు పెడతామని పెట్టలేదు. మనం శంకుస్థాపన చేసుకున్నాం. దుగరాజపట్నం పోర్టు పెడతామన్నారు. పెట్టలేదు. దానికి ప్రత్యామ్నాయంగా మనమే రామాయపట్నం పోర్టు పెట్టుకుంటున్నాం. కాకినాడలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ పెడతామన్నారు. దాని కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని శక్తికి మించి భారీగా ప్రోత్సాహకాలు ఇవ్వాలని షరతు పెట్టారు. తగ్గించమంటే తగ్గించలేదు. చివరకు మనమే ప్రైవేటు పెట్టుబడి తెచ్చాం. రూ.25వేల కోట్లు కాదు.. రూ.62వేల కోట్ల పెట్టుబడితో పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌కు జనవరి 4న శంకుస్థాపన చేస్తున్నాం. మరోవైపు జనవరి 9 తేదీన రామాయపట్నం పోర్టు, ప్రకాశం జిల్లాలో పేపర్‌మిల్‌కు శంకుస్థాపన చేస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు. కియ, హీరో మోటార్స్, అపోలో టైర్స్, టీసీఎల్, రిలయన్స్ సెజ్, హెచ్‌సీఎల్ తదితర భారీ కంపెనీలను రాష్ట్రానికి తెచ్చుకోగలిగామని తెలిపారు. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లకు కేంద్రం ఏమాత్రం సహకరించలేదన్నారు. సొంత కృషితో ఈ పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేస్తున్నామని... విశాఖపట్నంలో 7680 ఎకరాలు, శ్రీకాకుళంలో 11వేల ఎకరాల్లో రెండు నోడ్‌లను సిద్ధం చేశామని చెప్పారు. కృష్ణపట్నం, నెల్లూరు. ఓర్వకల్లు, హిందూపురం నోడ్‌లను చెన్నై-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

అమలు దిశగా ఒప్పందాలు...

భాగస్వామ్య సదస్సుల్లో రూ.15.42 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు జరిగాయని చంద్రబాబు తెలిపారు. అందులో రూ.1.77లక్షల కోట్ల పెట్టుబడితో 810 పరిశ్రమలు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. వీటిద్వారా 2.51లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. "ఎంఎస్ఎంఈల ద్వారా 3.3 లక్షల మందికి, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా 1.78 లక్షల మందికిపైగా, ఎపిటా ద్వారా 13 వేల మందికి ఉద్యోగాలొచ్చాయి. భాగస్వామ్య సదస్సు ఒప్పందాల్లోని మరో 5.27 లక్షల కోట్ల పెట్టుబడితో 1211 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇవి పూర్తయితే 7.66 లక్షల మందికి ఉద్యోగాలొస్తాయి" అని చంద్రబాబు వివరించారు. వీటికితోడు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈల స్థాపన ద్వారా లక్షల సంఖ్యలో ఉపాధి కల్పించనున్నామన్నారు. ఇప్పటికే ఇప్పటికే 31నియోజకవర్గాల్లో పూర్తయ్యాయని చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి ఇంటికీ ఒక స్మార్ట్‌ఫోన్ ఇస్తామని, ఫైబర్ గ్రిడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ వస్తుందని... రాబోయే రోజుల్లో ఇంటి దగ్గరి నుంచే పని, ఏదైనా వ్యాపారం చేసుకునే అవకాశాలు కల్పిస్తామని ప్రకటించారు.

మైనస్ నుంచి ప్లస్‌కు

"2013-14నాటికి పారిశ్రామిక ప్రగతి మైనస్‌లో ఉంది. జాతీయ స్థాయిలో 2013-14లో 17.9శాతం పారిశ్రామిక ప్రగతి వృద్ధిరేటు ఉంటే... ఏపీలో మైనస్ నాలుగుశాతం ఉంది. నాలుగేళ్ల తర్వాత జాతీయ స్థాయిలో 7.1శాతం ఉంటే.. రాష్ట్రంలో 9.52శాతం వృద్ధిరేటు సాధించాం" అని చంద్రబాబు తెలిపారు. ఏళ్లతరబడి సంపాదించుకున్న విశ్వసనీయత వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అదే సమయంలో అధికారులు వినూత్న విధానాలతో పనిచేశారని ప్రశంసించారు. "69 అనుమతుల్ని సింగిల్ డెస్క్ నుంచి అందించాం. ఏ రాష్ట్రానికీ రానన్ని భారీ పరిశ్రమలు తెచ్చుకున్నాం. రూ.12,918కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందించాం. బకాయి ఉన్న రూ.3,675కోట్ల పారిశ్రామిక రాయితీలు చెల్లించాం. రూ.14,290 కోట్ల పెట్టుబడులతో 33,309ఎంఎస్ఎంఈలు వచ్చాయి" అని వివరించారు. నాలుగు మెగా ఫుడ్‌పార్కులు, ఐదు ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్కులు, వేల సంఖ్యలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులు, చిన్న పరిశ్రమలు రాష్ట్రంలో ప్రారంభ దశలో ఉన్నాయని తెలిపారు.

వచ్చిన పరిశ్రమలు ఇవీ...

ఆటోమొబైల్ రంగం: ఇసుజు, కియ మోటార్స్, అపోలో టైర్స్, అశోక్ లేలాండ్, భారత్ ఫోర్జ్, హీరో మోటార్స్. ఈ రంగంలో మొత్తం 24,800 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

ఫుడ్ ప్రాసెసింగ్: ఈ రంగంలో 202 సంస్థలు ఉత్పత్తులు ప్రారంభించాయి. వాటిలో ముఖ్యమైనవి... లావజ్జా, అవంతి సీడ్స్, పతంజలి, జైన్ ఇరిగేషన్, పార్లే, జెర్సీ, ఇండస్ కాఫీ, ఫ్యూచర్ గ్రూప్, కాంటినెంటల్ కాఫీ, ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్, గోద్రెజ్, ఎస్‌హెచ్ గ్రూప్, టాటా ఫుడ్స్, ఐటీసీ, కాన్ ఆగ్రో, మన్‌పసంద్.

ఐటీ, ఎలక్ట్రానిక్స్: రాష్ట్ర విభజన తర్వాత 376 లీడ్‌లను ట్రాక్ చేశారు. కాంటినెంటల్, ఫైడేటా, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, విప్రో, మిరాకిల్ సాఫ్ట్ స్వేర్, ఫాక్స్‌కాన్, షామీ, జియోనీ, వన్ ప్లస్, ల్యూమినా, ఆసూస్, ఇన్ ఫోకస్ వంటి సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయి. ఫ్లెక్స్‌ట్రానిక్స్, డిక్సన్ ఎలక్ట్రానిక్స్ ఎల్ఈడీ టీవీలు తయారు చేస్తున్నాయి. టీసీఎల్‌కు శంకుస్థాపన జరిగింది. రిలయన్స్, వోల్టాస్ త్వరలో రానున్నాయి.

ఫార్మా: హాస్పిరా హెల్త్‌కేర్, రెడ్డి ల్యాబ్స్, లుపిన్, లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా, వెస్ట్ ఫార్మా, దివీస్ ల్యాబ్స్. నాట్కో.

టెక్స్‌టైల్స్: టోరే, టెక్స్‌పోర్ట్, మోహన్ స్పింటెక్స్, ఇండియన్ డిజైన్, షాహి ఎక్స్‌పోర్ట్స్, శ్రీగోవిందరాజా టెక్స్‌టైల్స్, ఎస్ఏఆర్ డెనిమ్, పేజ్ ఇండస్ట్రీస్(జాకీ), అరవింద్ గ్రూప్, నిషా డిజైన్స్, గుంటూరు టెక్స్‌టైల్ పార్క్, తారకేశ్వర టెక్స్‌టైల్ పార్కులు.

పర్యాటకం: విజయవాడలో నోవాటెల్, తిరుపతిలో తాజ్ గేట్‌వే, హాలిడే ఇన్, గుంటూరులో ఐటీసీ మై ఫార్చ్యూన్, విశాఖపట్నంలో జేడబ్ల్యూ మారియట్ హోటళ్లు ప్రారంభమయ్యాయి, సన్ రే రిసార్ట్ వచ్చింది.

ఇవీ విశేషాలు...

- మొత్తం 15.45 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 2622 భారీ, మెగా ప్రాజెక్టుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 210 ప్రాజెక్టులు రూ.1.77 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టి ఉత్పత్తిని ప్రారంభించాయి. ఈ సంస్థల్లో 2.51 లక్షల మందికి ఉద్యోగాలొచ్చాయి. మొత్తం అన్ని ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే .. 32.35 లక్ష మందికి ఉద్యోగాలొస్తాయి.
- ముఖ్యమంత్రి యువనేస్తం పథకం కింద 3.3 లక్షల మంది యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరికి డిసెంబరు 25వ తేదీ వరకూ 81 కోట్ల అలవెన్సుల రూపంలో యువతకు అందింది.
- రాష్ట్రంలో ఐటీ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం అందిస్తూ.. 2018-20 ఐటీ విధానాన్ని ప్రకటించారు. దీంతోపాటు... స్టార్టప్ విధానం, గ్లోబల్ ఇన్ హౌస్ కేంద్రాల పాలసీ, సమీకృత సృజనాత్మక సాంకేతిక విధానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ విధానం, యానిమేషన్ గేమింగ్, విజువల్ ఎఫెక్ట్ కామిక్ పాలసీలను ప్రకటించారు.
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధి మండలి (ఏపీఈడీబీ)ని ఏర్పాటు చేసింది. వ్యాపార సంస్కరణలు, సాంకేతికతలను ప్రోత్సహించే చర్యలను ఏపీఈడీబీ చేపడుతోంది.
- రాష్ట్రంలో ప్రభుత్వ సేవలు గ్యారెంటీగా అందేలా పాలసీనీ తీసుకొచ్చింది. వ్యాపారాభివృద్ధి సంస్కరణలూ తీసుకొచ్చింది. చెన్నై బెంగళూరు పారిశ్రామిక కారిడార్, పారిశ్రామిక పార్కులు, క్లస్టర్లు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తోంది.

అమరావతిలో 13 సంస్థలకు 34.85 ఎకరాలు

- కొన్నిటికి విక్రయం.. మరికొన్నిటికి లీజు
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో కార్యాలయాలు, శాఖల స్థాపన కోసం 13 సంస్థలకు భూములను 34.85 ఎకరాలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కొన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రైవేటు కంపెనీలు, విద్యాసంస్థలు ఉన్నాయి. కొన్నిటికి లీజు ప్రాతిపదికన ఈ కేటాయింపులు జరుగగా.. ఇంకొన్నిటికి మాత్రం నిర్ణీత ధరలు నిర్ణయించి విక్రయిస్తారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు 7.50 ఎకరాలు ఇచ్చారు. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆల్టర్నేటివ్ డిస్‌ప్యూట్ రిజల్యూషన్ (ఐసీఏడీఆర్)కు ఎకరాకు రూ.కోటి లీజు ప్రీమియంతోపాటు చదరపు అడుగుకు ఏడాదికి రూ.1 నామమాత్రపు అద్దె చెల్లించే ప్రాతిపదికన 60 ఏళ్లపాటు లీజుకు ఇచ్చారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌కు 4.23 ఎకరాలు కేటాయించారు. ప్రజా గ్రంథాలయ శాఖకు చ.మీ.కు రూ.1 చొప్పున అద్దె ప్రాతిపదికన ఎకరం కేటాయించారు. రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్‌కు ఎకరా రూ.2 కోట్ల చొప్పున మూడెకరాల విక్రయించారు. రాష్ట్ర సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్‌కు చ.మీ.కు రూ.1 చొప్పున 4 ఎకరాలు లీజుకు ఇచ్చారు. విజయాబ్యాంకుకు 1.55 ఎకరాలు, కెనరా బ్యాంకు అర ఎకరం... ఎకరా రూ.4 కోట్ల చొప్పున కేటాయించారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా, అమరావతి ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అకాడెమీ, నైపుణ్యాభివృద్ధి సంస్థ స్థాపన కోసం ఎల్ అండ్ టీ సంస్థకు భూములు కేటాయించారు.

రాజధానిలో నిర్వాసితులకు పరిహారంలో సవరణ..

అమరావతిలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల కోసం సేకరించే గృహాలు, స్థలాల యజమానులకు అందజేయాల్సిన పరిహారాన్ని సవరిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులిచ్చింది. గతంలో ప్రాజెక్టుల వల్ల ప్రభావితులయ్యే చేతివృత్తుల కార్మికులు, చిన్నతరహా వ్యాపారులకు మాత్రమే నెలకు రూ.2,500 చొప్పున పింఛను ఇస్తుండగా.. తాజాగా ప్రాజెక్టుల కారణంగా జీవనోపాధిని కోల్పోయే అందరికీ (ఎల్పీఎస్ పింఛన్లను తీసుకోని వారై ఉండాలి) పెన్షన్ అందజేస్తారు. ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులయ్యే వారికి తగినంత మొత్తాన్ని ఇస్తామని మాత్రమే గతంలో పేర్కొనగా.. తాజాగా నెలకు రూ.3,000 చొప్పున 12 నెలలపాటు ఇస్తామని పేర్కొన్నారు.

లోక్‌సభలో టీడీపీ ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదా కోసం లోక్‌సభలో తెలుగుదేశం ఎంపీలు పోరాటం కొనసాగించారు. స్పీకర్ పోడియం చుట్టూ వచ్చి ఆందోళన చేపట్టారు. ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని ప్రారంభించినా వారు నిరసనలు కొనసాగించారు. రెండుసార్లు వాయిదా పడినా జీరో అవర్‌లోనూ, తరువాత రోజంతా నిరసనలలానే కొనసాగించారు.



ముఖ్యమంత్రిని కలిసిన ఏపీ ఎన్జీవో నేతలు

ఐఆర్‌పై త్వరలో నిర్ణయం

- ఎన్జీవో నేతలకు ముఖ్యమంత్రి హామీ

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు 35 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలన్న విజ్ఞప్తిని పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోమవారం ఏపీ ఎన్జీవో చైర్మన్ అశోక్‌బాబు ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగ సంఘాల నేతలు ఆయన్ను కలిసి ఐఆర్‌తో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. 'సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానం అమల్లోకి తెచ్చేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అసెంబ్లీలో తీర్మానం చేసినట్లుగా మన శాసనసభలో కూడా తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. నాలుగో తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయసు గతంలోనే 60 ఏళ్లుగా ఉంది. మిగతా ఉద్యోగులకు పెంచినట్లుగా వారికీ అదనంగా రెండేళ్లు పెంచాలి. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ పెండింగ్‌లో ఉంది.. దానినీ పరిష్కరించాలి. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల రెండు డీఏలను వెంటనే మంజూరుచేయాలి. సీపీఎస్‌పై ఆందోళన చేసిన ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి. డిపార్ట్‌మెంట్ పరీక్షల్లో పాత డిస్క్రిప్టివ్ విధానాన్నే తిరిగి అమలు చేయాలి. ప్రభుత్వ రంగ ఉద్యోగులకూ పీఆర్సీ ఇవ్వాలి. 70 ఏళ్లు దాటిన పెన్షనర్లకు అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్ ఇవ్వాలి' అని అభ్యర్థించారు. అధికారులతో చర్చించి త్వరలోనే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ సుధీర్‌బాబు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్‌రెడ్డి, పలువురు జేఏసీ నేతలు ఉన్నారు.

ఉత్తమ టీచర్లకు బొనాంజా!

- పదవీ విరమణ వయసు ఏడాది పెంపు

అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసును ఏడాది పాటు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం సర్వీసులో ఉన్న వారికే ఈ పెంపు వర్తిస్తుందని ఉత్తర్వులో పేర్కొంది. ఇదిలావుంటే, జేఎన్‌టీయూకే నరసరావుపేట క్యాంపస్‌కు 80 టీచర్ పోస్టులు మంజూరు చేస్తూ మరో ఉత్తర్వు జారీ అయింది. 9 మంది ప్రొఫెసర్లు, 18 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 53 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు.

దుగరాజపట్నంపై ప్రతిపాదనలు ఇవ్వలేదు: కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): దుగరాజపట్నం పోర్టుకు బదులుగా మరో ప్రాంతంలో పోర్టును అభివృద్ధి చేయడానికి ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంకా ప్రతిపాదనలు రాలేదని కేంద్ర నౌకాయానశాఖ సహాయ మంత్రి మన్సుక్ ఎల్ మాండవీయ తెలిపారు. రాజ్యసభలో టీడీపీ ఎంపీలు సుజనాచౌదరి, కనకమేడల రవీంద్ర కుమార్, కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

ఏపీలో ఐదు ఫిషింగ్ హార్బర్లు

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఫిషరీ అండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్' కింద రాష్ట్రంలో 5 ఫిషింగ్ హార్బర్లను ఏపీ ప్రభుత్వం అభివృద్ధి చేయనుందని కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి కృష్ణరాజ్ తెలిపారు. రాజ్యసభలో టీడీపీ ఎంపీ టీజీ వెంకటేశ్ అడిగిన ఓ ప్రశ్నకు ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



పోలీసులకు పంపిణీ చేసిన కొత్త వాహనాలు

'స్టార్' తిరిగింది!

- పోలీసు శాఖలో కొత్త ఉత్సాహం
- పదోన్నతులు, వాహనాలతో జోష్
- చంద్రబాబుకు ఘన సన్మానం
- శాంతి భద్రతలు కాపాడండి
- మీ సంక్షేమం బాధ్యత నాది
- సొంతింటి కల నెరవేరుస్తా: సీఎం



చంద్రబాబు, రాజప్పలను సత్కరిస్తున్న పోలీసులు

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొత్తగా పదోన్నతులు... సరికొత్తగా వాహనాలు.. 'అదిరిందయ్యా చంద్రం' అంటూ పోలీసులు ఉత్సాహంతో ఉరకలెత్తారు. 'మా చేతికి పట్టీలు, భుజాలపై స్టార్లు, స్టేషన్లకు కొత్త వాహనాలిచ్చి ఒకేసారి మూడు పండగులు తెచ్చారు' అని కొనియాడారు. ఇదంతా జరగడానికి ప్రధాన కారకుడైన డీజీపీ ఆర్పీ ఠాకూర్‌ను 'సంక్షేమ బ్రహ్మ, టైగర్ సార్' అని ప్రశంసించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2585 కొత్త పోస్టులు సృష్టించి 2019 మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా... 566మంది హెచ్‌సీలకు ఏఎస్ఐలుగా ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన పోలీసులు సోమవారం పెద్దసంఖ్యలో విజయవాడకు వచ్చి ముఖ్యమంత్రిని ఘనంగా సన్మానించారు. "ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా సెలవు ఉంటుంది. కానీ, 365 రోజులు... 24 గంటలూ తెరిచి ఉండే ఏకైక కార్యక్షేత్రం పోలీస్ స్టేషన్. రాత్రింబవళ్లు ప్రజలకు రక్షణ కల్పిస్తున్న పోలీసులకు పదోన్నతులు, మంచి జీతభత్యాలతోపాటు... సొంతింటి కల కూడా నెరవేర్చుతాం" అని హామీ ఇచ్చారు. రాష్ట్ర పోలీసులకు 2018 చాలా బాగుంది, 2019 ఇంకా బాగుంటుందని అన్నారు. "పోలీసులంటే మాకు ఎప్పుడూ గౌరవమే. 1983లో ఎన్టీఆర్ ప్రభుత్వం కానిస్టేబుళ్లకు నిక్కర్ ఏమిటంటూ యూనిఫాం మార్చి... ఎస్ఐలతో సమానంగా ప్యాంట్లను ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం మీ భుజాలపైకి స్టార్‌లు ఇచ్చి విశ్వాసం పెంచింది" అని చంద్రబాబు పేర్కొన్నారు. ముప్పై ఏళ్లు కానిస్టేబుళ్లుగా పనిచేసి అదే హోదాలో రిటైర్డ్ అవుతున్నారనే విషయం తెలిసి తనకు బాధ కలిగిందన్నారు. పోలీసుశాఖకు వాహనాల్లేవని డీజీపీ చెప్పగానే... రెండో మాటకు తావు లేకుండా 1600 వాహనాలకు నిధులు ఇచ్చినట్లు చెప్పారు. ఎన్ని కష్టాలున్నా, కేంద్రం సహకరించకపోయినా ప్రభుత్వ ఉద్యోగులందరికీ 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. "రాష్ట్రం 2029 నాటికి దేశంలో నెంబర్ వన్ స్థానానికి ఎదగాలంటే పోలీసులది కీలక పాత్ర! శాంతి భద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. పర్యాటకులు వస్తారు. ఆనందంతో కూడిన మంచి జీవన ప్రమాణాలే నా లక్ష్యం. అది నెరవేర్చేందుకు మీరు పనిచేయండి. మీకేమి కావాలో నేను చూసుకుంటా" అని పోలీసులకు భరోసా ఇచ్చారు. పదోన్నతుల విషయంలో ఏఆర్‌తోపాటు మహిళా పోలీసులకు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయం 100 అడుగుల జాతీయ జెండాను చంద్రబాబు ఆవిష్కరించారు. పోలీసులకు అడిగినవన్నీ ఇస్తోన్న మీ రుణం ప్రజల్ని సంతోషంగా జీవించేలా భరోసా కల్పించి తీర్చుకుంటాం సార్... అని పోలీసు శాఖ తరపున ముఖ్యమంత్రికి డీజీపీ హామీ ఇచ్చారు.

పోలీసు సంక్షేమ నిధికి 15 కోట్లు

అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పోలీసు సంక్షేమ నిధికి ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసింది. ఇక... విశాఖపట్నం సిట్ పోలీసు సూపరింటెండెంట్‌గా ఉన్న ఐపీఎస్ అధికారి రాహుల్‌దేవ్ శర్మను టెక్నికల్ సర్వీసెస్ సూపరింటెండెంట్‌గా నియమించింది. అదేవిధంగా డిప్యూటీ సెక్రటరీ హోదాలో ఉన్న 2010 బ్యాచ్ ఐఏఎ్‌అధికారులు నారాయణ్ భరత్‌గుప్తా, గంధం చంద్రుడు, టీకే రమామణి, సి.నాగరాణిలకు జాయింట్ సెక్రటరీ హోదా కల్పించింది. అసిస్టెంట్ సెక్రటరీ హోదాలో ఉన్న 2015 బ్యాచ్ అధికారులు సీఎం శ్రీకాంత్‌వర్మ, బాలాజీ డీకే, హరేందిర ప్రసాద్, అభిషిక్త్ కిషోర్, వినోద్‌కుమార్‌లకు డిప్యూటీ సెక్రటరీ హోదా కల్పించింది.

మీ ముగ్గురూ ఒక్కటేగా!

- కేసీఆర్‌తో 'హోదా' లేఖ రాయించు
- పారిశ్రామిక రాయితీలు ఇప్పించు
- జగన్‌కు చంద్రబాబు సవాల్
- ట్రిపుల్ తలాక్‌ను తిరస్కరిస్తే చాలు
- భర్తపై కేసులు పెడతామంటే కుదరదు
- ముస్లింలూ దేశంలో భాగమే: సీఎం

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 'కేంద్రం సాయం చేయకుంటే జగన్ నన్ను ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ లేఖ రాస్తానని కేసీఆర్ అంటే ఈయన ట్వీట్ చేస్తారు. మోదీ ఇద్దరినీ అభినందిస్తూ ఫోన్ చేస్తారు. మీరు ముగ్గురు ఒకటే కదా!. ప్రత్యేక హోదాలో భాగంగా రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలివ్వాలని లేఖ ఇప్పించు. కేసీఆర్‌తో లేఖ రాయించు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు సవాల్ చేశారు. ఆయన సోమవారమిక్కడ ఉండవల్లిలోని ప్రజావేదికలో విలేకరులతో మాట్లాడారు. 'మీరంతే ఒక్కటే కదా! కలిసే పోటీచేస్తారు కదా! ప్రత్యేక హోదా, పారిశ్రామిక రాయితీలపై కేసీఆర్‌ను కన్విన్స్ చేసి ఒప్పించు. నాలుగేళ్లుగా ఏ సాయం లేకున్నా ముందుకెళ్తున్నా.. కష్టంగా వెళ్లాల్సి వస్తోంది. అదే హోదా, రాయితీలు ఉంటే మరింత ముందుకు వెళ్లేవాళ్లం. కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయంలో మొదటి విమానం ట్రయల్ రన్ పూర్తిచేసింది. జనవరి 8 నుంచి విమాన సర్వీసులు ప్రారంభిస్తాం. తర్వాత నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్‌పోర్టు కూడా సిద్ధమవుతుంది. కుప్పంలోను విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం' అని తెలిపారు. సేవారంగంలో రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందని సీఎం చెప్పారు. దానిని కూడా భవిష్యత్‌లో సాధించి తీరతామని తెలిపారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు లాంటి నగరాలు ఉన్న రాష్ట్రాలు సేవారంగంలో ముందున్నాయన్నారు. తక్షణ ఫలితాలు ఇచ్చే వ్యవసాయ రంగంలో ఈ నాలుగేళ్లలో అభివృద్ధి సాధించామని, పారిశ్రామిక రంగంలోను మెరుగైన వృద్ధి సాధించామని తెలిపారు.

సెలెక్ట్ కమిటీకి పంపాల్సిందే..

ముస్లింలూ దేశంలో భాగమే.. వాళ్లను ఇబ్బందిపెట్టేలా, హింసపెట్టేలా, కావాలని తప్పుడు కేసులు పెట్టేలా తలాక్ బిల్లు రూపొందించారని చంద్రబాబు విమర్శించారు. ట్రిపుల్ తలాక్‌ను తిరస్కరిస్తే సరిపోతుందని, కానీ తలాక్ చెప్పిన భర్తపై కేసు పెట్టేందుకు ప్రత్యేక చట్టం అంటున్నారని.. అది సరికాదని స్పష్టం చేశారు. 'ముస్లింలు కూడా మన దేశంలో భాగమే. వారికీ భారతీయ వివాహ చట్టాన్నే వర్తింపజేస్తే చాలు. ఏదో క్రెడిట్ కొట్టేద్దామని బీజేపీ హడావుడిగా బిల్లు తెచ్చింది. అన్నీ పరిశీలించి చేసేందుకు దానిని సెలెక్ట్ కమిటీకి పంపాలంటున్నాం. దీనిపై కాంగ్రెస్, ఇతర పార్టీలతో మాట్లాడాను. గతంలో మనం కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు అన్నాడీఎంకే, టీఆర్ఎస్‌లతో సభలో ఏ విధంగా గందరగోళం సృష్టించారో.. ఇప్పుడు కూడా అలాగే చేసి బిల్లు ఆమోదించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు' అని విమర్శించారు.

ముస్లింల హక్కులు కాపాడాలి

- బీజేపీ పోకడలను అడ్డుకోవాలి
- 'ట్రిపుల్ తలాక్'పై రాహుల్, మమతకు సీఎం ఫోన్
- టీడీపీ ఎంపీలకు బాబు దిశానిర్దేశం

అమరావతి/న్యూఢిల్లీ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): 'ట్రిపుల్ తలాక్ బిల్లుపై రాజ్యసభలో ప్రతిపక్షాలన్నీ ఏకోన్ముఖంగా పోరాడాలి. సభలో అన్ని పార్టీలను సమన్వయం చేసుకోవాలి. ముస్లింల హక్కుల కోసం టీడీపీ ఎంపీలు పార్లమెంటులో తమ గొంతును బలంగా వినిపించాలి. బీజేపీ ముస్లిం వ్యతిరేక పోకడలను అడ్డుకోవాలి' అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ట్రిపుల్ తలాక్‌పై రాజ్యసభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన పార్టీ ఎంపీలు, బాధ్యులతో సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ బిల్లు విషయమై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీతో, రాహుల్‌గాంధీతో మాట్లాడినట్లు చెప్పారు. ఈ విషయంలో బీజేపీయేతర వర్గాలన్నీ సంఘటితం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడాలని పార్టీ ఎంపీలను ఆయన ఆదేశించారు. కాగా, ట్రిపుల్ తలాక్ బిల్లుతో ముస్లింలకు అన్యాయం జరుగుతుందని టీడీపీ ఎంపీ సుజనా చౌదరి ఢిల్లీలో అన్నారు. తలాక్ చెప్పిన వారిని అరెస్టు చేసే నిబంధన ఉండవద్దని సూచించారు. బీజేపీ లోక్‌సభలో దౌర్జన్యంగా బిల్లును ఆమోదించిందని, రాజ్యసభలో దీన్ని వ్యతిరేకిస్తామని స్పష్టంచేశారు. కాగా, ట్రిపుల్ తలాక్ బిల్లు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని టీజీ వెంకటేశ్ పేర్కొన్నారు.

ఘనతంతా మీదే!

- నేను టీమ్ లీడరును మాత్రమే
- కొత్త ఏడాదిలో అందరికీ శుభం జరగాలి
- అధికారులతో సీఎం టెలికాన్ఫరెన్సు

అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): '2018లో అద్భుతంగా పని చేశాం. అన్ని శాఖల్లో మంచి పురోగతి సాధించాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సదుపాయాలు కల్పించాం. ప్రజల ఇబ్బందులను తొలగించాం. నేను టీమ్ లీడరును మాత్రమే. మొత్తం ఘనత టీముకే చెందుతుంది. 2018లో చేసిన కృషి ఫలితాలు 2019లో వస్తాయి. నూతన సంవత్సరంలో అందరికీ శుభం జరగాలి. తిరుగులేని శక్తిగా ఏపీ రూపొందాలి. ప్రపంచం మొత్తం ఏపీ వైపే చూడాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. నీరు-ప్రగతి, వ్యవసాయం పురోగతిపై జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం ఉదయం ఉండవల్లిలోని నివాసం నుంచి సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో సీఎస్ పునేఠ కూడా మాట్లాడారు. 'జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో శ్వేత పత్రాలపై గ్రామసభల్లో చర్చించాలి. గ్రామాలు, వార్డుల ప్రగతి ప్రణాళికలపై చర్చించాలి. వినతులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలి. జన్మభూమి నివేదికలను రోజూ సకాలంలో పంపాలి' అని ఆదేశించారు. పీహెచ్‌సీల్లో వైద్య సేవలను కొనసాగిస్తూనే, జన్మభూమి జరిగే గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. నరేగాలో ఇప్పటికి రూ.7వేల కోట్లు వినియోగించుకున్నామని, రానున్న 4 నెలలు మరిన్ని నిధులు పొందాలని సూచించారు.

పెన్సిల్ ముల్లుపై 2019



నక్కపల్లి, డిసెంబరు 31: విశాఖ జిల్లా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు గట్టెం వెంకటేశ్ నూతన సంవత్సరం సందర్భంగా 2బీ పెన్సిల్ ముల్లుపై 2019 అంకెలను చెక్కి తనలోని నైపుణ్యాన్ని చాటుకున్నాడు. గీతం వర్సిటీలో ఆర్కిటెక్చర్ ఫైనల్ ఇయర్ చదువుతున్న వెంకటేశ్ ఇప్పటికే అనేక కళాఖండాలను తయారుచేసి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించాడు. న్యూ ఇయర్ సందర్భంగా 2బీ పెన్సిల్ ముల్లుపై 2019 అంకెలను తయారుచేశాడు. ఇందుకు తనకు అరగంట సమయం పట్టిందని చెప్పాడు.

కొత్త కొత్తగా..

(ఐదో పేజీ తరువాయి)

సిద్ధం చేశారు. మరో హాలును మహాత్మాగాంధీ రోడ్డులో ఉన్న ఆర్ అండ్ బీ కార్యాలయంలో ఏర్పాటు చేయబోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన న్యాయమూర్తులంతా సోమవారం సాయంత్రానికే హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకున్నారు. వారికి ప్రముఖ హోటళ్లు, స్టేట్ గెస్ట్ హౌస్‌లో వసతి ఏర్పాటు చేశారు. సిబ్బంది నాలుగు బస్సులలో విజయవాడకు వచ్చేశారు. ఏపీ ఉన్నత న్యాయస్థానం తొలి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ప్రవీణ్ కుమార్ చేత గవర్నర్ నరసింహన్ మంగళవారం ఉదయం 10.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఆ తర్వాత ఇతర న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఆ తర్వాత... న్యాయమూర్తులంతా కలిసి తాత్కాలిక హైకోర్టుకు చేరుకుంటారు. తమకు కేటాయించిన చాంబర్లలో ఆసీనులవుతారు. 2వ తేదీ నుంచి నాలుగో తేదీ వరకు విధులు నిర్వర్తిస్తారు. 5వ తేదీన సంక్రాంతి సెలవులు మొదలవుతాయి. అప్పటి నుంచి 21వ తేదీ వరకు వెకేషన్ కోర్టును నిర్వహిస్తారు. ఇది వారంలో రెండు రోజుల పాటు పనిచేస్తుంది. ఈ నెలాఖరుకు రాజధాని అమరావతి పరిధిలోని జ్యూడీషియల్ కాంప్లెక్స్‌కు హైకోర్టు తరలి వెళుతుంది.



తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తికి విజయవాడలో గౌరవ వందనం

'తెలంగాణ రాష్ట్ర హైకోర్టు'గా మారింది. ఉమ్మడి హైకోర్టుతో దశాబ్దాల బంధాన్ని తెంచుకుని వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉద్యోగులు భావోద్వేగానికి గురయ్యారు. బస్సుల్లో విజయవాడకు బయలుదే

భావోద్వేగ వీడ్కోలు

సుమారు ఆరున్నర దశాబ్దాల పాటు ఉమ్మడి రాష్ట్ర హైకోర్టుగా సేవలందించిన హైదరాబాద్‌లోని చారిత్రక భవంతి... ఇప్పుడు

రిన వీరికి తెలంగాణ సహచరులు భారమైన హృదయాలతో వీడ్కోలు పలికారు. ఉమ్మడి స్మృతులను నెమరు వేసుకుంటూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. అటు... ఏపీకి కేటాయించిన న్యాయమూర్తులకు తెలంగాణ చీఫ్ జస్టిస్ రాధాకృష్ణన్, సహచర న్యాయమూర్తులు, సిబ్బంది, న్యాయవాదులు సోమవారం వీడ్కోలు పలికారు. ఏపీ హైకోర్టు తాత్కాలిక సీజే సి.ప్రవీణ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు సీజే పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కారు ఎక్కేవరకు పక్కనే ఉన్నారు. ఉదయం 8.30 గంటలకు రాజ్‌భవన్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ టీబీఎన్ రాధాకృష్ణన్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఆ తర్వాత గవర్నర్ నరసింహన్ ప్రత్యేక విమానంలో ఏపీ రాజధాని అమరావతికి వస్తారు.

భద్రతా సిబ్బంది బదిలీ

హైదరాబాద్‌లోని ఉమ్మడి హైకోర్టు వద్ద ఇంత కాలం 200 మంది ఎస్పీఎఫ్ సిబ్బంది విడతల వారీగా కాపలా కాసేవారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మంగళవారం నుంచి అమరావతిలో కార్యకలాపాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఏపీకి చెందిన 91 మంది ఎస్పీఎఫ్ సిబ్బందిని కూడా ఇక్కడికి బదిలీ చేశారు.





అమరావతిలో నిర్మితమవుతున్న జ్యుడీషియల్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న పనులు (ఇన్‌సెట్‌లో) ప్రధాన న్యాయమూర్తి చాంబర్

64 ఏళ్ల తర్వాత..!

మళ్లీ ఇంటికొచ్చిన హైకోర్టు

▸▸ 1954లో గుంటూరులో ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మంగళవారం నుంచి విజయవాడలో కొలువుతీరనుంది. ఆంధ్రప్రదేశ్ భూభాగంలో హైకోర్టు ఏర్పడడం ఇదే తొలిసారి కాదు. దాదాపు ఆరున్నర దశాబ్దాల క్రితం 1954లో తొలిసారి ఏర్పడింది. 1953లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం వేరయ్యాక 1954 జూలై 5న కొత్త హైకోర్టును గుంటూరులో ఏర్పాటుచేశారు. దానికి తొలి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ కోకా సుబ్బారావు నియమితులయ్యారు. కొత్త రాష్ట్రం ఏర్పడిన ఏడాదికే ప్రత్యేక హైకోర్టు హామీ నెరవేరిందని, ఈరోజే అసలైన సంతోషకరమైన రోజని ఆనాడు ప్రారంభోత్సవ సభలో పాల్గొన్న అప్పటి మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాజమన్నార్ వ్యాఖ్యానించారు. ముఖ్య అతిథిగా హాజరైన అప్పటి కేంద్ర హోం మంత్రి డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ నూతన హైకోర్టును ప్రారంభించారు. దాదాపు మూడేళ్లపాటు ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు గుంటూరులోనే కొనసాగింది. తొలి ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ కోకా సుబ్బారావు.. 1958లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. 1966లో సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా అత్యున్నత శిఖరాన్ని అధిరోహించారు. ఆ పదవిలో ఉండి అనేక కీలక తీర్పులు వెలువరించారు. ప్రాథమిక హక్కులను మార్చడానికి వీల్లేదని 'గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్' కేసులో సంచలన తీర్పు ప్రకటించారు. ప్రాథమిక హక్కులకు సంబంధించి న్యాయస్థానాలు ఎలాంటి కేసులను విచారించినా ఈ తీర్పే ప్రాతిపదికగా ఉంటూ వస్తోంది. 1967లో ఆయన రిటైరయ్యాక.. ఆ ఏడాది జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఆయన్ను తమ ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దించాయి. కానీ ఆయన ఓటమి పాలయ్యారు. రాష్ట్రపతిగా జాకీర్ హుస్సేన్ గెలుపొందారు.



హైదరాబాద్‌లోని హైకోర్టు వద్ద ఇరువురు చీఫ్ జస్టిస్‌లు, జడ్జిలు, న్యాయవాదులు



విజయవాడలోని తాత్కాలిక హైకోర్టు వద్ద న్యాయవాదుల సందడి



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిబ్బందికి హైదరాబాద్‌లో సహచరుల వీడ్కోలు



విజయవాడ చేరుకున్న హైకోర్టు సిబ్బంది

స్వాగతం.. సుస్వాగతం



న్యాయమూర్తి జస్టిస్ ఎం.గంగారావు



న్యాయమూర్తి జస్టిస్ కె.విజయలక్ష్మి



న్యాయమూర్తి జస్టిస్ టి.రజని



న్యాయమూర్తి జస్టిస్ శేషాద్రినాయుడు



న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణ మూర్తి

సై అంటే సై!

- ▸▸ **ఎన్నికల సమరానికి కత్తికట్టిన పందెం కోళ్లు**
- ▸▸ **ఈ ఏడాదంతా వరుస ఎన్నికలే**
- ▸▸ **నవ్యాంధ్రలో మొదటి అసెంబ్లీ ఎన్నికలు**
- ▸▸ **రాష్ట్ర భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే '2019'**

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాజకీయ పందెం కోళ్లు సై అంటే సై అంటున్నాయి. కాలు దువ్వి బరిలో దుమ్మురేపుతున్నాయి. రణన్నినాదాల గర్జనలు.. వ్యూహ ప్రతివ్యూహాల మెరుపులు.. పర్యటనల పద ఘట్టనలు కొత్త ఏడాదిలో కాక పుట్టించనున్నాయి. ఇది సంక్రాంతి పందేల సంరంభం కాదు. కానీ ఆ తర్వాతే అసలు సిసలు సమరానికి తెర లేవనుంది. కొత్త సంవత్సరం 2019 ఎన్నికల ఏడాదిగా అడుగుపెట్టనుంది. పట్టభద్ర స్థానాల ఎమ్మెల్సీ ఎన్నికలతో మొదలై.. పంచాయతీ ఎన్నికల వరకూ ఈ ఏడాది పొడవునా ఎన్నికల కోలాహలమే! అన్నిటికీ మించి నవ్యాంధ్ర భవిష్యత్‌ను నిర్దేశించే అసెంబ్లీ ఎన్నికల సమరం అన్ని యుద్ధాలకు మాతృకగా ఆవిష్కృతం కానుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలివి. ఈ దఫా ఏప్రిల్‌లో జరుగుతాయనుకుంటున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు బాగా ముందుగానే సన్నద్ధమవుతున్నాయి. గత విధానానికి భిన్నంగా ఈసారి అధికార పక్షం తెలుగుదేశం, ప్రధాన ప్రతిపక్షం వైసీపీ జనవరిలోనే తమ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నాయి. సంక్రాంతి తర్వాత వీటి తొలి జాబితాలు విడుదల కావచ్చని ఆ పార్టీల నుంచి సంకేతాలు వెలువడుతున్నాయి. ఫిబ్రవరి చివరన లేదంటే మార్చి తొలి వారంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేనాటికే మెజారిటీ సీట్లకు అభ్యర్థులను ఇవి ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. దీని కోసం ఈ పార్టీలు అంతర్గతంగా విస్తృత సమాచార సేకరణ, విశ్లేషణలు చేసుకుంటున్నాయి. ఖాయంగా గెలవగలరని అనుకుంటున్న వారో లేదా అంతకుమించి ప్రత్యామ్నాయం లేని వారినో తొలి జాబితాలో ఈ పార్టీలు అభ్యర్థులుగా ప్రకటించే అవకాశం ఉంది.

టీడీపీ.. ఎడాపెడా సంక్షేమం

అభివృద్ధి ముద్రతో అధికార పక్షం టీడీపీ చొచ్చుకెళ్తోంది. ప్రజల సంక్షేమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం, కొత్త పింఛన్లు, ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు వంటి వాటిపై ముందుగానే దృష్టిపెట్టింది. వివిధ జిల్లాల్లో ప్రజల మనోగతాలపై ప్రభావం చూపగల ప్రధాన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు శరవేగంగా చేపడుతోంది. కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి, రాజధానిలో సచివాలయానికి భూమిపూజ, ప్రకాశం జిల్లాలో పేపర్ పరిశ్రమ, రామాయపట్నం పోర్టుకు శంకుస్థాపన, కాకినాడలో భారీ పెట్రో కెమికల్ పరిశ్రమకు అవగాహనా ఒప్పందం, పోలవరం ప్రాజెక్టులో రేడియల్ గేట్ల బిగింపు పనుల ప్రారంభం, కర్నూలు ఓర్వకల్లులో విమానాశ్రయం ప్రారంభం వంటివి ఇందులో ఉన్నాయి. తమ ప్రభుత్వం మరోసారి వస్తేనే ఈ అభివృద్ధి కొనసాగుతుందని, లేకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్న కోణంలో ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాల్లో ఆ పార్టీ ఉంది. ప్రధాని మోదీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయంపై రాష్ట్రం నలుచెరగులా పెద్దఎత్తున ప్రచారం చేస్తూ అన్ని జిల్లాల్లో ధర్మ పోరాట సభలు నిర్వహిస్తోంది.

పవన్.. విస్తృత పర్యటనలు

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కూడా కొత్త ఏడాదిలో రాష్ట్రవ్యాప్త విస్తృత పర్యటనలకు సన్నద్ధమవుతున్నారు. జనసేన చూపగలిగే ప్రభావం ఎంత అన్న దానిపై విభిన్న అంచనాలు ఉన్నప్పటికీ కోస్తా ప్రాంతంలో టీడీపీ, వైసీపీ నేతల్లో గుబులు రేపడంలో ఆ పార్టీ సఫలమైంది. ఈ పార్టీలంత ప్రభావం చూపలేకపోయినా తమ శక్తి ఉన్నచోట్ల బల ప్రదర్శనకు కాంగ్రెస్, వామపక్షాలు, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. ఎంఐఎం కూడా అడుగుపెట్టాలని చూస్తోంది.

వైసీపీ.. మళ్లీ జగన్ టూరు!

వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఇప్పటికే పాదయాత్ర ద్వారా ప్రజలకు చేరువయ్యే వ్యూహంలో ఉన్నారు. జనవరి 9న పాదయాత్ర ముగించి.. మరో దఫా రాష్ట్రమంతటా విస్తృతంగా పర్యటించడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. టీడీపీ హయాంలో అవినీతి పెరిగిపోయిందని, పాలన కుప్పకూలిపోయిందన్న ప్రచారం ద్వారా ప్రభుత్వ వ్యతిరేకత పెంచడానికి వైసీపీ గట్టి ప్రయత్నం చేస్తోంది. టీడీపీ కంటే తాము మరింత మెరుగ్గా సంక్షేమం కల్పిస్తామంటూ నవరత్నాల పేరుతో వివిధ హామీలను ప్రచారం చేస్తోంది.

మోదీ.. రాహుల్.. కేసీఆర్!

ఆంధ్రప్రదేశ్‌తో నేరుగా సంబంధం లేకపోయినా ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడ ఎంతమేరకు ప్రభావం చూపుతారో కూడా కొత్త సంవత్సరంలో తేలనుంది. గత ఎన్నికల్లో ఆంధ్రలో సానుకూల స్పందన పొందిన మోదీ.. ఈసారి ఎన్నికల సమయానికి రాష్ట్రంలో బలంగా వ్యతిరేకత మూటగట్టుకున్నారు. ఏ పార్టీ కూడా ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీతో కలిసి ప్రయాణించే సాహసం చేయలేకపోతోంది. బీజేపీలో ఉన్న సిటింగ్ ప్రజాప్రతినిధులు కూడా పక్క పార్టీల్లో అవకాశాల కోసం వెతుక్కుంటున్నారు. మోదీపై ప్రత్యక్ష సమరం చేస్తున్న టీడీపీ.. తన ప్రత్యర్థులైన జగన్, కేసీఆర్‌లను మోదీ టీంగా విస్తృత ప్రచారం చేస్తోంది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత పొందిన రాహుల్ ఈ ఎన్నికల సమయానికి తన గ్రాఫ్ పెంచుకోగలిగారు. అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, రైతు రుణాలు రూ.2 లక్షల వరకూ మాఫీ చేస్తామని ప్రకటించడం ద్వారా కొంత సానుకూలత తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది.

కేసీఆర్ పాత్రపై చర్చ..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కేసీఆర్.. ఆకస్మికంగా ఆంధ్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారారు. ఉద్యమ సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యల వల్ల గతంలో ఆయనపై రాష్ట్ర ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉండేది. తెలంగాణ ఎన్నికల్లో చంద్రబాబును విలన్‌గా ప్రచారం చేసి ఆయన కొంత ప్రయోజనం పొందగలిగారు. ఆయన ఆంధ్ర రాజకీయాలపై ఏ కొంత ఆసక్తి చూపించినా అదే బాణం తాను ప్రయోగించాలని టీడీపీ భావిస్తోంది. కేసీఆర్ విషయంలో వైసీపీ మృదు వైఖరి ప్రదర్శిస్తోంది.

తేలని పొత్తుల ఎత్తులు

ఇక ఏ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకుంటుందో తేలలేదు. జనసేన.. టీడీపీ, వైసీపీల్లో ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటుందా.. లేక స్వతంత్రంగానే పోటీ చేస్తుందా అన్నది చర్చనీయాంశంగా ఉంది. రాష్ట్రంలో పొత్తులను మోదీ ప్రభావితం చేయగలరని గతంలో ప్రచారం జరిగింది. కానీ ఇటీవలి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పరాజయం తర్వాత మోదీ ప్రభావం తగ్గిందని విశ్లేషణలు వెలువడుతున్నాయి. జాతీయ స్థాయిలో, తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ మధ్య చిగురించిన స్నేహం ఆంధ్రలో పొత్తుకు దారి తీస్తుందా.. లేక ఎవరికి వారు విడిగానే పోటీ చేస్తారా అన్నది కూడా వేచి చూడాలి. వామపక్షాలు ప్రస్తుతం జనసేనతో సన్నిహితంగా ఉన్నాయి. జనసేన ఒంటరిగా పోటీచేస్తే వామపక్షాలు ఆ పార్టీతోనే ఉంటాయని, లేని పక్షంలో వాటి కార్యాచరణ వేరుగా ఉండవచ్చని అంటున్నారు. బీజేపీ ప్రస్తుతానికి ఒంటరి పోటీకే సిద్ధపడుతోంది.

వరుస ఎన్నికలు..

ఈ ఏడాది అంతా ఎన్నికల సంరంభంలోనే మునిగి తేలే సూచనలు కనిపిస్తున్నాయి. మార్చి నెలలో రెండు పట్టభద్ర, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలతో ఈ హడావుడి ప్రారంభం కానుంది. దీని తర్వాత ఏప్రిల్లో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు కలిసి రానున్నాయి. మే నెలతో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది. తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు.. ఆ తర్వాత సహకార ఎన్నికలు జరుగుతాయి. ఇవన్నీ పూర్తయ్యేసరికి ఏడాది పూర్తవుతుందని అంటున్నారు. ఇన్ని ఎన్నికలను ఎదుర్కోవడానికి రాజకీయ పార్టీల నాయకత్వాలు, అభ్యర్థులు హడలిపోతున్నారు. పైగా తెలంగాణ ఎన్నికల్లో ఖర్చు పెరిగిందన్న ప్రచారం జరగడంతో ఇక్కడ కూడా ఆ పెరుగుదల ఉంటుందన్నది వారి అంచనా. మామూలుగానే తెలంగాణతో పోలిస్తే కోస్తా ప్రాంతంలో ఎన్నికల ఖర్చు బాగా అధికం. పార్టీలు కూడా అభ్యర్థుల గుణగణాలతోపాటు వారి ఆర్థిక శక్తిని కూడా పరిగణనలోకి తీసుకుంటున్నాయి.

రాష్ట్రపతి, ప్రధానికి పుతిన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, డిసెంబరు 31: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రెండు దేశాల మధ్య సంబంధాలు నిర్మాణాత్మక పురోభివృద్ధి సాధిస్తున్నాయని తెలిపారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక ఒప్పందాలు మరింత బలోపేతానికి అక్టోబరులో జరిగిన భారత-రష్యా వార్షిక శిఖరాగ్ర చర్చలు దోహదపడ్డాయన్నారు. కొత్త ఏడాదిలో మరిన్ని కీలక రంగాల్లో భారత్-రష్యా మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటు అంతర్జాతీయ సమస్యలపై ఉమ్మడి పోరు కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రైల్వే బోర్డు చైర్మన్‌గా వినోద్‌కుమార్ యాదవ్



వినోద్‌కుమార్

- దక్షిణ మధ్య రైల్వే నుంచి కేంద్రానికి
- సమర్థతతో అత్యున్నత స్థానానికి

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న వినోద్‌కుమార్ యాదవ్ రైల్వేలో అత్యున్నత స్థానానికి చేరారు. ఆయనను రైల్వే బోర్డు చైర్మన్‌గా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన 2017 జనవరిలో దక్షిణ మధ్య రైల్వే జీఎంగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఢిల్లీలోని రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్‌ఎల్)కు ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్ట్స్ ఈడీగా పనిచేశారు. 1980 బ్యాచ్ ఇండియన్ రైల్వే సర్వీస్‌కు చెందిన యాదవ్.. ఆస్ట్రేలియాలోని లాట్రోబ్ విశ్వవిద్యాలయంలో ఎంబీఏ (పరిపాలన) చదివారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆయన పలు హోదాల్లో పనిచేశారు. ఆయన దక్షిణ మధ్య రైల్వేలో పనిచేసిన ఏడాది కాలంలో ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేశారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైల్వే లైన్ల విద్యుదీకరణకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సింహభాగం రైల్వే స్టేషన్లలో సోలార్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణలో దక్షిణ మధ్య రైల్వేలో ఆయన తనదైన ముద్ర వేశారు.

సీపీఆర్‌ఓ ఉమాశంకర్‌కు పదోన్నతి

దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పౌరసంబంధాల అధికారి(సీపీఆర్‌ఓ) ఎం.ఉమాశంకర్‌కుమార్‌కు పదోన్నతి లభించింది. శనివారం ఆయన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

● ఏఐసీసీ అధికార ప్రతినిధిగా దాసోజు

హైదరాబాద్/న్యూఢిల్లీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ నేత దాసోజు శ్రవణ్‌కు పార్టీలో ప్రమోషన్ లభించింది. టీపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న శ్రవణ్.. ఏఐసీసీ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రానికి రాహుల్‌గాంధీ వచ్చినప్పుడల్లా ఆయన ప్రసంగానికి శ్రవణ్ స్వేచ్ఛానువాదం చేశారు. ఏఐసీసీ అధికార ప్రతినిధులుగా ప్రస్తుతం రాష్ట్రం నుంచి కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ ఉన్నారు.

● జండూ బామ్, టైగర్ బామ్ తెలుసు

- ఈ ఫ్యామిలీ బామ్ ఏంటి? : అమిత్ షా

న్యూఢిల్లీ, డిసెంబరు 31: అగస్టావెస్టలాండ్ కేసులో నిందితుడు క్రిస్టియన్ మిచెల్, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం (ఒక కుటుంబం) మధ్య స్నేహబంధం చిరకాలంగా ఉందని, అదెంతో దృఢమైనదని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా ఆరోపించారు. గాంధీ కుటుంబం లక్ష్యంగా ఆయన సోమవారం వరుస ట్వీట్లు చేశారు. "నొప్పి నుంచి ఉపశమనం ఇచ్చే జండూ బామ్, టైగర్ బామ్‌ల ప్రజలకు గురించి తెలుసు. ఈ 'ఫ్యామిలీ బామ్' ఏంటి" అని షా వ్యాఖ్యానించారు.

● సోనియా, రాహుల్ జోక్యం లేదు

- రక్షణ శాఖ మాజీ మంత్రి ఆంటోనీ
- లోక్‌సభలో మళ్లీ 'రాఫెల్'..జేపీసీకి కాంగ్రెస్ డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 31: అగస్టావెస్టలాండ్ ఒప్పందంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ జోక్యం చేసుకోలేదని మాజీ రక్షణ మంత్రి ఏకే ఆంటోనీ స్పష్టం చేశారు. సోమవారం ఆయన పార్లమెంటు ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. లేశమంతైనా నిజం లేకపోయినా బీజేపీ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. అగస్టావెస్టలాండ్ కేసులో బీజేపీ విమర్శలను ఎదుర్కొనేందుకు సోమవారం లోక్‌సభలో కాంగ్రెస్ మళ్లీ రాఫెల్ అంశాన్ని లేవనెత్తింది. దీనిపై జేపీసీతో దర్యాప్తు జరపాలని మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. రాఫెల్‌పై చర్చకు ప్రభుత్వం సిద్ధంగానే ఉందని, ప్రతిపక్షమే పారిపోతోందని హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

● వంట గ్యాస్ ధరలు తగ్గాయ్

న్యూఢిల్లీ, డిసెంబరు 31: వంట గ్యాస్(ఎల్పీజీ) సిలిండర్ ధరలు తగ్గాయి. నెల రోజుల్లో ధరలు తగ్గడం ఇది రెండోసారి. 14.2 కిలోల రాయితీ సిలిండర్‌పై రూ.5.91, రాయితీయేతర సిలిండర్‌పై రూ.120.50 తగ్గించినట్లు ప్రభుత్వ రంగ చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐవోసీ) తెలిపింది. సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయంది. ఢిల్లీలో రాయితీ సిలిండర్ ధర రూ.494.99కు, రాయితీయేతర సిలిండర్ ధర రూ.689కు తగ్గింది.

● సమాచార చీఫ్ కమిషనర్‌గా సుధీర్ భార్గవ

న్యూఢిల్లీ, డిసెంబరు 31: కేంద్ర సమాచార కమిషన్(సీఐసీ) అధిపతిగా సుధీర్ భార్గవ నియమితులయ్యారు. మాజీ ఐఎఫ్‌ఎస్ అధికారి యశ్వర్ధన్‌కుమార్ సిన్హా, మాజీ ఐఆర్‌ఎస్ అధికారి ఎన్.శర్మ, మాజీ ఐఏఎస్ నీరజ్ కుమార్, న్యాయ శాఖ మాజీ కార్యదర్శి సురేశ్ చంద్రను సమాచార కమిషనర్లుగా కేంద్రం నియమించింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదించారు.

● మరణించిన ఏడాదికి తెల్గీ నిర్దోషిగా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 31: నకిలీ స్టాంపు పేపర్ల కుంభకోణంలో అబ్దుల్ కరీం తెల్గీని మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా కోర్టు సోమవారం నిర్దోషిగా ప్రకటించింది. తెల్గీని మరణించిన ఏడాదికి నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు ఇవ్వడం గమనార్హం. నిరుడు బెంగళూరులోని విక్టోరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించారు. 2001 నవంబరులో అజ్మీర్‌లో అరెస్టు చేసిన తెల్గీకి 30 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు.

● తలాక్‌పై దద్దరిల్లిన రాజ్యసభ.. వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 31: ట్రిపుల్ తలాక్ బిల్లుపై రాజ్యసభ దద్దరిల్లింది. కోట్లాది మంది ముస్లిం మహిళల జీవితాలపై ప్రభావం చూపే ఈ బిల్లుపై రాజకీయాలు చేస్తున్నారని అధికార, ప్రతిపక్షాలు పరస్పరం ఆరోపించుకున్నాయి. దీంతో సోమవారం చర్చ జరక్కుండానే సభ బుధవారానికి వాయిదా పడింది. ఉదయం కావేరిపై కర్ణాటక నిర్మించనున్న డ్యామ్‌కు వ్యతిరేకంగా అన్నాడీఎంకే సభ్యులు ఆందోళనకు దిగడంతో సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. మధ్యాహ్నం న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ట్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెట్టగా సెలెక్ట్ కమిటీకి పంపాలని కాంగ్రెస్ పక్ష నేత ఆజాద్ డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్షాలు వాదనలతో సభ వాయిదా పడింది.

● బీజేపీలోకి అళగిరి?



చెన్నై, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): దివంగత డీఎంకే అధ్యక్షుడు కరుణానిధి పెద్ద కుమారుడు అళగిరి బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ఇదివరకే అమెరికా వెళ్లిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను కలుసుకోబోతున్నారని సమాచారం. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న రజనీకాంత్‌తో అళగిరి రహస్య సమావేశం ఉద్దేశం ఇదే అయ్యుంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

● ముడుపులు దాదాపు 500 కోట్లు

- వీవీఐపీ హెలికాప్టర్ల స్కాంలో సీబీఐ వద్ద కీలకపత్రాలు..

న్యూఢిల్లీ, డిసెంబరు 31: వీవీఐపీ హెలికాప్టర్ల కుంభకోణంలో ముడుపులకు సంబంధించి కొన్ని కీలకపత్రాలను సీబీఐ స్వాధీనం చేసుకుంది. దళారి క్రిస్టియన్ మిషెల్‌కు, మిగిలిన దళారులకు దాదాపు 431 కోట్ల రూపాయల మేర చెల్లింపులు జరిగినట్లు తేల్చే పత్రాలు అందులో ఉన్నాయి. మిషెల్‌కు, మరో దళారి గైడో హాషికేలకు మొత్తం 58 మిలియన్ యూరోల ముడుపులు చెల్లించినట్లు సీబీఐ ఆరోపణ. మిషెల్‌కు 30 మిలియన్ యూరోలు, హాషికేకు 28 మిలియన్ యూరోలు దక్కాయి. హాషికే బృందంలోనే అప్పటి వైమానిక దళ ప్రధానాధికారి ఎస్పీ త్యాగి కూడా ఉన్నారు. ఆయన తనకు వచ్చిన సొమ్ముతో హర్యానాలో 19 ఎకరాల స్థలం కూడా కొన్నట్లు సీబీఐ ఢిల్లీలోని కోర్టుకు తెలిపింది. రూ.4 కోట్లు కుటుంబసభ్యుల పేరిటే అందాయంది.

రేస్ 2019 ప్రారంభం

కొత్త సంవత్సరంలో ఎవరు విజేత?.. ఒక వైపు సమైక్య విపక్షం.. మరో పక్క మోదీ!

- పార్టీకి రెక్కలు తొడిగిన నేత..నేడు ఎదురీత
- నాటి మోదీ మాయ.. నేడు కహా గయా?
- నాడు రాహుల్ పప్పూ..నేడు అందరి మెప్పు
- సవాళ్ల సవారీలో చెమటోడుస్తున్న ప్రధాని
- బీజేపీకి విషాదాన్ని మిగిల్చిన 2018
- కాంగ్రెస్‌లో నవోత్సాహం.. అందేనా పీఠం



న్యూఢిల్లీ, డిసెంబరు 31: అవును.. రేసు మొదలైపోయినట్లే! మహాభారత సమరానికి అస్త్రశస్త్రాలతో రాజకీయ శ్రేణులు మోహరిస్తున్నాయి. అందలమెక్కేదెవరో.. అంపశయ్యమీద మిగిలేదెవరో కొద్ది నెలల్లో తేలిపోతుంది. ఈ ఏడాది ఎన్ని కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నా - ఏప్రిల్, మే నెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలే అన్నింటికన్నా హైలైట్! ఇవి కేవలం రెండు పార్టీల, రెండు కూటముల లేక రెండు సిద్ధాంతాల మధ్య జరిగే పోరాటంగా చూడ్డానికి వీల్లేదు. రెండు పరస్పర విరుద్ధమైన ఆలోచనా రీతుల మధ్య సాగే యుద్ధం. రెండు వ్యక్తిత్వాల మధ్య జరిగే సంకుల సమరం. దుర్నిరీక్ష్య నాయకుడిగా ఎదిగిన నరేంద్ర మోదీకి, యువతకు, నవతకు జవసత్వాలు కూర్చే నేతగా ఎగసిన రాహుల్ గాంధీకీ ప్రాంతీయ అధినేతలు నిద్రలేకుండా చేస్తున్నారు. కూటములతో హోరెత్తిస్తున్నారు. వారిని మంచి చేసుకోడానికి ఈ ఇద్దరూ నానా యాతనా పడుతున్నారు.

జైత్రయాత్రకు బ్రేక్..!

దాదాపు ఐదేళ్లుగా నరేంద్ర మోదీ మాయాజాలం అప్రతిహత విజయాలు తెచ్చిపెట్టింది. అమిత్ షా ఎన్నికల మంత్రాంగం కలగలిసి- పార్టీ 2014 నుంచి అనేక రాష్ట్రాలు గెలుచుకుంటూ వచ్చింది. మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, గుజరాత్, గోవా, అసోం, అరుణాచల్ ప్రదేశ్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, త్రిపుర, జమ్మూ కశ్మీర్... ఇలా ప్రతీ రాష్ట్రాన్నీ హస్తం నుంచి గుంజుకొంది. కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో విజయానికి చేరువగా వచ్చి చతికిలబడింది. 2018 మాత్రం బీజేపీ జైత్రయాత్రకు బ్రేకులు వేసింది. కర్ణాటకలో అధికారాన్ని కోల్పోవడంతో పాటు అత్యంత కీలకమైన ఫూల్‌పూర్, గోరఖ్‌పూర్ సహా దాదాపు 14 ఉప ఎన్నికల్లో పరాజయం పాలైంది. తరువాత సెమీఫైనల్స్‌గా భావించిన మూడు కీలక హిందీబెల్ట్ రాష్ట్రాలు- మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలోనూ అధికారం కోల్పోయింది. ఇందులో కాస్త ఊరటేంటంటే మధ్యప్రదేశ్‌లో కేవలం ఐదు సీట్ల తేడాతోనూ, రాజస్థాన్‌లో దాదాపు 20 సీట్ల తేడాతోనూ ఓడిపోవడం.... ఓట్ల శాతం చెక్కుచెదరకపోవడం!

- 2018 కాలంలోకి నిష్క్రమించింది..2019 ఉదయించింది..
- ఆశల ఊహల్లో నేతాగణం న్యూఇయర్ వేడుకలను జరుపుకొంటోంది..
- 2019 ఎవరిది? ఏ పార్టీది ? ఏ కూటమిది?
- మొనగాడెవరనేది అంతటా ఉదయిస్తున్న ప్రశ్న!
- విజయమే చిరునామాగా మార్చుకుని ఎదురులేని నేతగా ఎదిగిన మోదీయా?
- తొడగొట్టి, 3 రాష్ట్రాల్లో బీజేపీని పడగొట్టి కొమ్ములు విసురుతున్న రాహులా?
- లేక వీరిద్దరి మెడలు వంచి హస్తినాపురిని ఏలే మూడో ఫ్రంటు నేతదా?
- ఈ ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే ఐదున్నర నెలలు ఆగాలి
- ఈ స్వల్ప కాలం ఎన్నో మార్పులు తెస్తుంది... నేతల మార్కులు తారుమారు చేస్తుంది...

రెక్కలు తెగి..

ఇవొక్కటే కాదు. అగ్రనేత వాజ్‌పేయి మరణం, పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులనేక మంది వివిధ కారణాలతో దూరం కావడం.. ఇవన్నీ పార్టీని కుంగదీశాయి. సంఘ్ పరివార్ ఒత్తిడి పెరిగింది. పార్టీకి చెదరని ఓటు బ్యాంకుగా ఉన్నవి దూరమయ్యాయి.. ఇవన్నీ ఆందోళన కారకమయ్యాయి. ఒకప్పటి మోదీ ప్రభ క్రమేణా కొడిగట్టింది. ఆయనపైనే అవినీతి ఆరోపణలు వచ్చాయి. నోట్ల రద్దు, జీఎస్టీలాంటి అప్రియ నిర్ణయాలతో ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. రైతాంగ దుస్థితి, మధ్యతరగతి అసంతృప్తి, ఉన్నతస్థాయి వర్గాలపై పన్నుపోటు.. ఇవన్నీ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపులో బండరాళ్లలా మారాయి.

ఉరకలెత్తే ఉత్సాహమేదీ?

మూడు రాష్ట్రాల గెలుపుతో వచ్చిన హేంగోవర్ ఇంకా కాంగ్రెస్‌ను వదలినట్లు లేదు. ఇంకా ట్వీట్ల కాలక్షేపం లేదా పార్లమెంటులో పోరాటమే తప్ప క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని పూర్తిగా సన్నద్ధం చేయలేదన్న విమర్శలున్నాయి. అయినప్పటికీ రాహుల్ నాయకత్వంపై ఇపుడు క్రేజు పెరుగుతోందన్న సర్వేలు ఆ పార్టీలో కొత్త ఆశలు రేపుతున్నాయి. రాహుల్‌కు తెలుసు..తాను ఓ ప్రబల యోధుణ్ని ఎదుర్కొంటున్న విషయం! తాను సంధించిన రాఫెల్ అస్త్రం మధ్యలోనే నిర్వీర్యం కావడం నిరాశ మిగిల్చినా కొత్త నినాదాల కోసం ఆయన అన్వేషిస్తున్నారు. శక్తియాప్ ద్వారా వేల మందితో నిత్యం సంభాషిస్తూ ఇన్‌పుట్స్ సేకరిస్తున్న రాహుల్ తాను కూడా బూత్-లెవల్ మంత్రాంగంతో ముందుకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. నిధుల కొరత, అనేక రాష్ట్రాల్లో అధికారంలో లేకపోవడం కాంగ్రెస్‌కు మైనస్.. అయినా దీనిని పూడ్చేందుకు రాహుల్ యత్నిస్తున్నారు.

2019 ఎలా ఉండొచ్చు..?

బీజేపీ
తన ఐదేళ్ల పాలనే ప్రధాన ప్రచారాస్త్రంగా బరిలో దిగనుంది. ప్రధాన పథకాలైన ఉజ్వల స్కీం, ఆయుష్మాన్ భారత్, రైతాంగానికి వరాలు, అనేక సరుకులకు జీఎస్టీ రేటు తగ్గింపు, పటుతరమైన నాయకత్వం, రక్షణ, విదేశాంగ రంగాల్లో దూకుడు.. మొదలైనవి ఆ పార్టీ అస్త్రాలు. ప్రభుత్వ వైఫల్యాలే నిచ్చెనలుగా కాంగ్రెస్ భావిస్తోంది. ఆ పార్టీ దృష్టిలో నోట్ల రద్దు వల్ల సామాన్య, మధ్యతరగతిలో అసంతృప్తి, బ్యాంకుల వ్యవస్థ నిర్వీర్యం, పెరిగిన నిరుద్యోగం, పెట్రో ధరలు, నిత్యావసరాల పెరుగుదల, అవినీతి, వ్యవస్థల భ్రష్టు.. మొదలైన వాటితో కాంగ్రెస్ కదనరంగంలోకి దిగనుంది. వీటన్నింటి కంటే ఎక్కువగా ప్రాంతీయ కూటములు ప్రభావాన్వితం కావొచ్చు.

ఏంటి మోదీ- షా ప్లాన్?

మోదీ-షా అంత సులువుగా అధికారాన్ని వదులుకునే రకాలు కాదు. ఎన్నికల్లో గెలుపునకు అప్పుడే ప్రణాళికలు సిద్ధమయ్యాయి. గత ఎన్నికల్లో తాము ఓడిపోయిన 123 సీట్లను గెలిచేందుకు "మిషన్ 123" పేరిట ఓ కార్యాచరణ సిద్ధమైంది. ఈ 123 నియోజకవర్గాలను 25 క్లస్టర్లుగా విభజించి ఒక్కో క్లస్టర్‌కి ఒక్కో సీనియర్ నేతను ఇన్‌చార్జిగా నియమించి విజయ బాధ్యతలను అప్పజెప్పారు. ఇక "నేషన్ విత్ నమో" పేరిట ఓ నెట్‌వర్క్ జనవరి 12న ప్రారంభించనుంది. ప్రతిభావంతులైన యువకుల ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేయనుంది. ఆరెస్సెస్ ఎటూ బీజేపీకి సహాయకారిగా పనిచేస్తూనే ఉంది. మోదీ కూడా 100 రోజుల్లో 20 రాష్ట్రాలను చుట్టి వచ్చి పార్టీని బలోపేతం చేయనున్నారు. ఇప్పటికే బహిరంగ సభలతో ఆయన సమరోన్ముఖంగా కదులుతున్నారు. ఈ నెల 11, 12 తేదీల్లో ఢిల్లీలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి. 15 వేల మంది హాజరయ్యే ఈ సమావేశాల్లో కిందిస్థాయి నేతలకు దిశానిర్దేశం జరుగుతుంది.

మూడో ఫ్రంటే కీలకం

వచ్చే ఎన్నికల్లో హస్తిన పీఠం అంశాన్ని ప్రభావితం చేసేది తృతీయ ఫ్రంటేనని సర్వేలు ఘోషిస్తున్నాయి. దాంతో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు గాలం వేయడానికి కాంగ్రెస్, బీజేపీలు ప్రయత్నిస్తున్నాయి. టీఆర్‌ఎస్, వైఎస్‌ఆర్‌సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, శివసేనలతో పాటు చిన్నా చితకా ప్రాంతీయ పార్టీలతో బీజేపీ టచ్‌లో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. జేడీయూ, ఎల్జేపీ, అకాలీదళ్ లాంటి పార్టీలు వెన్నంటి ఉండనే ఉన్నాయి. కాంగ్రెస్ కూడా మహాకూటమి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నా వివిధ పక్షాల భిన్నవైఖరులు ఆ పార్టీ ఆశలపై నీళ్లు జల్లుతున్నాయి. మాయావతి, మమతా బెనర్జీల్లో ప్రధాని పదవిపై ఆశలు హెచ్చుగా ఉన్నాయి. ప్రాంతీయ కూటమి అధికారం చేపట్టవచ్చని జాతీయ పార్టీ మద్దతివ్వవచ్చనీ అంచనాలుండడంతో ఈ ప్రాంతీయ పక్షాలకు డిమాండ్ పెరిగిపోయింది.

ఓటరు ఐడీతో మొబైల్ నంబర్!

- నేరుగా ఓటరుకే సమాచారం
- దేశంలోనే తొలిసారి.. వారంలో అందుబాటులోకి..
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సిసోడియా



అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యేలా రాష్ట్ర ఎన్నికల సంఘం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. జియో ఫెన్సింగ్‌లో పోలింగ్ కేంద్రాలు, గుగూల్‌లో పోలింగ్ కేంద్రాలు వంటి యాప్‌లను రూపొందిస్తోంది. తాజాగా ఎన్నికల సమాచారాన్ని నేరుగా ఓటర్లకే చేరవేయాలన్న ఉద్దేశంతో దేశంలోనే తొలిసారిగా ఓటరు ఐడీ, ఓటరు ఎపిక్ కార్డు (ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు)తో ఓటర్ సెల్ నంబరును అనుసంధానం చేసే ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ఆర్పీ సిసోడియా తెలిపారు. అమరావతి సచివాలయంలో సోమవారం 2019 ఎన్నికల కమిషన్ క్యాలెండర్‌ను సిసోడియా విడుదల చేశారు. కృష్ణా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.లక్ష్మీకాంతంకు, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణకు అందజేశారు. కొత్తగా ఓటర్లుగా చేరిన పది మందిని సన్మానించి, వారికి ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 3.70 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ఫొటో గుర్తింపు కార్డుతో మొబైల్ నంబర్‌ను అనుసంధానం చేయడం ద్వారా ఎన్నికల సంఘం ఓటరుకు ఎస్ఎంఎస్‌ల ద్వారా నేరుగా సమాచారం పంపించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ ప్రక్రియ ఒక వారంలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఓటరు కూడా మెసేజ్‌లు పంపి తనకు కావలసిన సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

ఓటరు ఐడీతో ఫోన్ నంబరు అనుసంధానం ఇలా...

- ఓటరు www.ceoandhra.nic.in. లోకి లాగిన్ అవ్వాలి. రిజిస్టర్ యువర్ మొబైల్ నంబర్.. బటన్ క్లిక్ చేసి.. ఓటరు గుర్తింపు కార్డు, ఎపిక్ కార్డు నంబరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలి.
- అప్పటికే ఓటరు మొబైల్ నంబర్ రిజిస్టర్ అయ్యి ఉంటే, ఆ విషయాన్ని తెలియజేస్తూ ఓటరు ఫోన్ నంబరుకు మెసేజ్ వస్తుంది.
- అదే మెసేజ్‌లో ఓటరు పేరు, సంబంధీకుల పేరు, ఇంటి నంబరు, పోలింగ్ స్టేషన్, ఊరు పేరు ఉంటాయి.
- ఇంకా, ఓటీపీ నంబరు కూడా వస్తుంది. ఓటీపీ వివరాలను నమోదు చేసి, ఓటరు గుర్తింపు కార్డు, ఎపిక్ కార్డుకు అనుసంధానం చేస్తుంది. ఈ సందేశం కూడా ఓటరుకు వస్తుంది.
- ఎపిక్ నంబరు తెలియని వారు, www.nvsp.in లో 'సెర్చ్ యువర్ నేమ్ ఇన్ ఎలక్ట్రల్ రోల్' లోకి తమ పేరు, ఇతర వివరాలను నమోదు చేయడం ద్వారా ఎపిక్ నంబరు తెలుసుకోవచ్చు.

రూ.628 కోట్లతో హ్యాపీనెస్ట్‌కు టెండర్లు

- 29వ తేదీ వరకూ అవకాశమిచ్చిన సీఆర్‌డీఏ

అమరావతి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాజధానిలో నిర్మించనున్న 'హ్యాపీ నెస్ట్' ప్రాజెక్ట్ కోసం ఏపీసీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. నేలపాడు వద్ద ఒక్కొక్కటి జీప్లస్18 అంతస్థులతో కూడిన 12 టవర్లతో, మొత్తం 1200 టు, త్రీ బెడ్‌రూముల ఫ్లాట్లతో కూడిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.628 కోట్ల వ్యయంతో టెండర్లను ఆహ్వానించింది. ఆసక్తి ఉన్న సంస్థలు 2019, జనవరి 5 నుంచి 28 వరకూ బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. అలాగే ఐటీ టవర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ సంకల్పించింది. ఇందులో భాగంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆర్కిటెక్ట్‌ల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్(ఆర్ఎఫ్‌పీ)ను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది. ఆసక్తి ఉన్న వారు మంగళవారం నుంచి డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, జనవరి 9వ తేదీలోగా వాటిని సమర్పించాలని పేర్కొంది.

మహారాష్ట్రకే ఐఎన్‌ఎస్ విరాట్

- ఏపీకి మొండిచెయ్యి.. కేంద్రం వివక్షకు పరాకాష్ఠ

విశాఖపట్నం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): విమాన వాహక యుద్ధనౌక ఐఎన్‌ఎస్ విరాట్ మహారాష్ట్రకే వెళ్లిపోతోంది. భారత నౌకాదళం సేవల నుంచి విరమించిన విరాట్‌ను విశాఖపట్నం తీసుకువచ్చి మ్యూజియంగా, కన్వెన్షన్ సెంటర్‌గా, హోటల్‌గా తీర్చిదిద్దాలని రాష్ట్రం భావించింది. దీనికి సుమారు రూ.1000 కోట్లతో అంచనాలు రూపొందించింది. విశాఖపట్నం నుంచి భీమిలి వరకు బీచ్‌లో స్థలాలను పరిశీలించి, సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారుచేసింది. వ్యయభారం అధికంగా ఉన్నందున కొంత సాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. అదిగో ఇదిగో అంటూ కేంద్రం నాన్చుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో కేవలం మూడు నెలల క్రితం 'విరాట్ మాకు కావాలి' అంటూ మహారాష్ట్ర ప్రతిపాదన పంపింది. కేంద్రం అటువైపే మొగ్గు చూపింది.

సమ్మెకు వెళ్తే ఉద్వాసనే!

- 'ఉపాధి' ఎఫ్‌టీఈలకు ప్రభుత్వం హెచ్చరిక
- నిరుద్యోగులకు అవకాశం!

అమరావతి, డిసెంబర్ 31(ఆంధ్రజ్యోతి): ఉపాధి సిబ్బంది సమ్మెకు వెళ్తే సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసెస్(ఎస్ఆర్‌డీఎస్) హెచ్‌ఆర్ పాలసీ నియమావళి ప్రకారం వేటు వేయక తప్పదని గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉపాధి పథకంలో పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం టైం స్కేల్ ఇవ్వాలని ఈ పథకంలో ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయీస్(ఎఫ్‌టీఈలు)గా పనిచేస్తున్న సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు 1430 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సహా, రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి పథకంలోని 7249 మంది జనవరి 2 నుంచి సమ్మె చేపట్టాలని నిర్ణయించారు. వీరిలో ఏపీడీ, ఏపీఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతోపాటు వాటర్‌షెడ్‌లో పనిచేస్తున్న టీఓ, పీఓ, జేఈలు ఉన్నారు. అయితే, హెచ్‌ఆర్ పాలసీ నియమావళి ప్రకారం ఈ పథకంలో పనిచేసే సిబ్బంది సమ్మె చేస్తే షోకాజ్ నోటీసు ఇచ్చి ఉద్యోగం నుంచి తొలగించాలని గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ నుంచి ఆదేశాలు అందినట్లు సమాచారం. కాగా, సమ్మెకు వెళ్లిన వారిస్థానంలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారిని నియమించనున్నారు.

సమ్మెకు ఫీల్డ్ అసిస్టెంట్లు దూరం

రాష్ట్రంలో పనిచేస్తున్న 12 వేల ఫీల్డ్ అసిస్టెంట్లు సమ్మెలోకి వెళ్లడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ ప్రకటించారు. అయితే, కూలీల మస్టర్లు అప్‌లోడ్ చేయడం వంటి పనులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, ఆయా మండలాల్లోని సిబ్బందిని వినియోగించుకోవాలని ఎంపీడీఓలకు ఆదేశాలందాయి.

సాధ్యం కాని డిమాండ్లు?

మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు ఎస్ఆర్‌డీఎస్ హెచ్‌ఆర్ పాలసీని బలోపేతం చేసి ఉపాధి సిబ్బంది సమస్యల పరిష్కరించాలని గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటైంది. అయితే, ఉద్యోగుల సంఘం నేతలు రామచంద్రయ్య బృందం.. అసలు సమస్యలను వదిలేసి, సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలన్న.. ప్రభుత్వం చేయలేని డిమాండ్‌ను పెట్టడంతో కమిటీ ఆశ్చర్యపోయింది. సిబ్బందిని క్రమబద్ధీకరించే అవకాశం లేదని అధికారులు చెప్పడంతో సమ్మెకు వెళ్తామని ప్రకటించారు.

మేనిఫెస్టోను అమలుచేయండి: ఉపాధి ఉద్యోగుల జేఏసీ

టీడీపీ మేనిఫెస్టోలో ఉపాధి, సెర్ప్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిందని, అమలు చేయాలని ఉపాధి ఉద్యోగుల సంఘం జేఏసీ నేత రామచంద్రయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె ఆపేది లేదన్నారు.

బంగ్లా ప్రధానిగా మళ్లీ హసీనా

- అవామీ లీగ్ ఘన విజయం
- 300 సీట్లకు 288 స్థానాలు కైవసం




ఢాకా, డిసెంబరు 31: బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన మంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ కూటమి ఘన విజయం సాధించింది. వరసగా మూడోసారి అధికారం పీఠం దక్కించుకుంది. అవామీ లీగ్ నేతృత్వంలోని మహాకూటమి మొత్తం 300 స్థానాలున్న పార్లమెంటుకు జరిగిన 11వ సాధారణ ఎన్నికల్లో 288 సీట్లు దక్కించుకున్నట్లు ఎన్నికల సంఘం కార్యదర్శి హెలాలుద్దీన్ అహ్మద్ వెల్లడించారు. సోమవారం పోలింగ్ సందర్భంగా భారీ హింస చోటుచేసుకొని 17 మంది మరణించిన సంగతి తెలిసిందే. సాయంత్రం పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ ప్రారంభించారు. మొత్తం పోలైన ఓట్లలో 82% అధికార కూటమికే దక్కడం విశేషం. ప్రతిపక్ష నేషనల్ యూనిటీ ఫ్రంట్ (ఎన్‌యూఎఫ్)కు 15% ఓట్లతో కేవలం 7 సీట్లు దక్కగా.. ఇతరులు 3 సీట్లు గెలుచుకున్నట్లు అహ్మద్ వివరించారు.అవామీ లీగ్ భారీ విజయంతో హసీనా(71) నాలుగోసారి బంగ్లాదేశ్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా హసీనాకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. బంగ్లా అభివృద్ధికి భారత మద్దతు కొనసాగుతుందని ఫోన్‌లో ఆమెకు స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌కు మద్దతుపై పునరాలోచిస్తాం

- ఎంపీ, రాజస్థాన్‌ల్లో నిర్దోషులపై కేసులు ఎత్తేయాలి: మాయావతి



లఖ్‌నవూ, డిసెంబరు 31: మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మద్దతిచ్చి 15 రోజులు కూడా గడవలేదు.. అప్పుడే మాయావతి బెదిరింపులు మొదలుపెట్టారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే మద్దతు అంశాన్ని పునఃపరిశీలించాల్సి ఉంటుందని 2 రాష్ట్రాల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేశారు. గత ఏప్రిల్ 2న భారత్ బంద్ సందర్భంగా నిర్దోషులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. "భారత్ బంద్ సమయంలో అమాయకులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలి. ఈ విషయంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వాలు త్వరగా చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రభుత్వాలకు మద్దతిచ్చే అంశంపై బీఎస్పీ పునరాలోచించాల్సి ఉంటుంది" అని మాయావతి సోమవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. భారత్ బంద్ సందర్భంగా యూపీ సహా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రాజకీయ ప్రయోజనాల కోసం అమాయకులపై కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఇప్పుడు మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నందున తక్షణమే ఆ కేసులను ఎత్తేయాలని స్పష్టం చేశారు. 3 రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బీజేపీలా కాకుండా రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం ప్రకటనలు సరిపోవని.. కాంగ్రెస్‌కు హెచ్చరిక అవసరమని తెలిపారు. కాగితాలపై హామీలివ్వడంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనన్న భావన ప్రజల్లో ఉందని.. దాన్ని తొలగించుకునే బాధ్యత కాంగ్రెస్‌దేనని వ్యాఖ్యానించారు.



కామన్వెల్త్, ఆసియా క్రీడల్లో అథ్లెట్ల అబ్బురపరిచే ప్రదర్శన.. క్రికెట్‌లో కోహ్లీ సేన జైత్రయాత్ర.. టీ20 ప్రపంచకప్‌లో మనమ్మాయిల మెరుపు షాట్లు.. ఫిఫా వరల్డ్‌కప్‌లో సాకర్ స్టార్ల అద్భుత విన్యాసాలు.. వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో పీవీ సింధు చరిత్రాత్మక విజయం.. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మణిపురి ముత్యం మేరీకోమ్ సహా ఐదుగురు భారత మహిళా బాక్సర్ల పంచ్‌లు.. ఇలా అనేక మధురమైన జ్ఞాపకాలను మిగిల్చిన 2018 సెలవు తీసుకుంది.

క్రీడాభిమానులకు మళ్లీ 'ఆట'విడుపు కోసం నూతన సంవత్సరం వచ్చేసింది.

క్రికెట్ ప్రేమికుల వినోదానికి వన్డే వరల్డ్‌కప్.. చదరంగ అభిమానుల ఆనందం కోసం ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్.. ఏడాది పొడవునా బ్యాడ్మింటన్ షెడ్యూల్.. ఎప్పటిలాగే టెన్నిస్‌లో గ్రాండ్‌స్లామ్ గళగళలు.. ఇవి మాత్రమే కాదు.. ఒకసారి నేనున్నానంటూ వివిధ క్రీడాంశాల్లో ప్రపంచ చాంపియన్‌షిప్‌లు.. ఇలా ప్రతి క్రీడనూ ఆస్వాదించేందుకు 2019లోనూ మెగా ఈవెంట్లు సిద్ధంగా ఉన్నాయ్. అవేంటో.. ఈ ఏడాది స్పోర్ట్స్ క్యాలెండర్‌లో చూద్దాం పదండి!

స్పోర్ట్స్ క్యాలెండర్ 2019

క్రికెట్

జనవరి 18 వరకు: ఆస్ట్రేలియాలో భారత జట్టు పర్యటన (4 టెస్టులు, 3 వన్డేలు, 3 టీ20ల సిరీస్)
జనవరి 23-ఫిబ్రవరి 10: న్యూజిలాండ్‌లో భారత జట్టు పర్యటన (5 వన్డేలు, 3 టీ20లు)
ఫిబ్రవరి 24 -మార్చి 13: భారత్‌లో ఆస్ట్రేలియా పర్యటన (5 వన్డేలు, 2 టీ20లు)
మార్చి 29 -మే 19: ఐపీఎల్-12వ అంచె
మే 30 -జూలై 14: పురుషుల వన్డే ప్రపంచకప్
జూలై-ఆగస్టు: వెస్టిండీస్‌లో భారత్ పర్యటన (2 టెస్టులు, 3 వన్డేలు, 3 టీ20లు)
అక్టోబరు: భారత్‌లో దక్షిణాఫ్రికా పర్యటన (3 టెస్టులు)
నవంబరు 4-29: భారత్‌లో బంగ్లాదేశ్ పర్యటన (2 టెస్టులు, 3 టీ20లు)
డిసెంబరు 9-27: భారత్‌లో వెస్టిండీస్ పర్యటన (3 వన్డేలు, 3 టీ20లు)

ఫార్ములా వన్

మార్చి 17: ఆస్ట్రేలియా గ్రాండ్ ప్రీ
మార్చి 31: బహ్రెయిన్ గ్రాండ్ ప్రీ
ఏప్రిల్ 14: చైనా గ్రాండ్ ప్రీ
ఏప్రిల్ 28: అజర్‌బైజాన్ గ్రాండ్ ప్రీ
మే 12: స్పెయిన్ గ్రాండ్ ప్రీ
మే 26: మొనాకో గ్రాండ్ ప్రీ
జూన్ 9: కెనడా గ్రాండ్ ప్రీ
జూన్ 23: ఫ్రెంచ్ గ్రాండ్ ప్రీ
జూన్ 30: ఆస్ట్రియా గ్రాండ్ ప్రీ
జూలై 14: బ్రిటన్ గ్రాండ్ ప్రీ




జూలై 28: జర్మనీ గ్రాండ్ ప్రీ
ఆగస్టు 4: హంగేరి గ్రాండ్ ప్రీ
సెప్టెంబరు 1: బెల్జియం గ్రాండ్ ప్రీ
సెప్టెంబరు 8: ఇటలీ గ్రాండ్ ప్రీ
సెప్టెంబరు22:సింగపూర్‌గ్రాండ్ ప్రీ
సెప్టెంబరు 29: రష్యాన్‌గ్రాండ్ ప్రీ
అక్టోబరు 13: జపాన్ గ్రాండ్ ప్రీ
అక్టోబరు 27: మెక్సికో గ్రాండ్ ప్రీ
నవంబరు 3: యూఎస్ గ్రాండ్ ప్రీ
నవంబరు 17: బ్రెజిల్ గ్రాండ్ ప్రీ
డిసెంబరు 1: అబుదాబి గ్రాండ్ ప్రీ

టేబుల్ టెన్నిస్



జనవరి 15-20: వరల్డ్ టూర్ హంగేరియన్ ఓపెన్
ఏప్రిల్ 5-7: ఆసియా కప్ (జపాన్)
ఏప్రిల్ 21-28:వరల్డ్ చాంపియన్‌షిప్ (హంగేరి)
జూన్ 4-9: వరల్డ్ టూర్ హాంకాంగ్ ఓపెన్ (హాంకాంగ్)
మే 1-4: పారా చాంపియన్‌షిప్ (ఆస్ట్రేలియా)
సెప్టెంబరు 15-22: ఆసియా టీటీ చాంపియన్‌షిప్ (ఇండోనేసియా)
అక్టోబరు 18-20: మహిళల వరల్డ్ కప్ (చైనా)
అక్టోబరు 25-27: పురుషుల వరల్డ్ కప్ (చైనా)
నవంబరు 6-10: టీమ్ వరల్డ్ కప్ (జపాన్)
నవంబరు 24-డిసెంబరు 1: వరల్డ్ జూ.చాంపియన్‌షిప్ (అర్జెంటీనా)
డిసెంబరు 12-15: వరల్డ్ టూర్ గ్రాండ్ ఫైనల్స్

టెన్నిస్



జనవరి 14-27 : ఆస్ట్రేలియన్ ఓపెన్
ఫిబ్రవరి 1-2: డేవిస్ కప్ క్వాలిఫయర్స్
మే 26-జూన్ 9: ఫ్రెంచ్ ఓపెన్
జూలై 1-14: వింబుల్డన్
ఆగస్టు 10-18: సిన్సినాటీ మాస్టర్స్ ఓపెన్
ఆగస్టు 26-సెప్టెంబరు 8:యూఎస్ ఓపెన్
సెప్టెంబరు 13-15: డేవిస్ కప్ గ్రూప్స్ 1, 2
సెప్టెంబరు 30-అక్టోబరు 6: చైనా ఓపెన్
అక్టోబరు 6-13: షాంఘై మాస్టర్స్
అక్టోబరు 28-నవంబరు 3: పారిస్ మాస్టర్స్
నవంబరు 10-17: ఏటీపీ ఫైనల్స్
నవంబరు 18-24: డేవిస్ కప్ ఫైనల్స్

చెస్



ఏప్రిల్ 15-25: వరల్డ్ సీనియర్ టీమ్ చాంపియన్‌షిప్ (గ్రీస్)
ఏప్రిల్ 23-29: వరల్డ్ అమెచ్యూర్ చాంపియన్‌షిప్ (మెక్సికో)
ఆగస్టు 15-19:వరల్డ్ క్యాడెట్ రాపిడ్, బ్లిట్జ్ చాంపియన్‌షిప్ (బెలారస్)
ఆగస్టు 20- సెప్టెంబరు 2: వరల్డ్ క్యాడెట్ చెస్ చాంపియన్‌షిప్ (చైనా)
సెప్టెంబరు 9- అక్టోబరు 2: చెస్ ప్రపంచకప్ (రష్యా)
అక్టోబరు 1-13: వరల్డ్ యూత్ చెస్ చాంపియన్‌షిప్ (భారత్)
అక్టోబరు 14-26: వరల్డ్ జూనియర్ చెస్ చాంపియన్‌షిప్ (భారత్)
నవంబరు 11-24: వరల్డ్ సీనియర్ చాంపియన్‌షిప్ (రొమేనియా)

రెజ్లింగ్



ఏప్రిల్ 23-28
ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్ (చైనా)
ఆగస్టు 9-11
వరల్డ్ జూనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ (ట్యాలిన్)
సెప్టెంబరు 14-22
వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ (ఆస్తానా)
నవంబరు 30 - డిసెంబరు 1
పురుషుల గ్రీకో-రోమన్ వరల్డ్‌కప్ (టెహ్రాన్)
డిసెంబరు 14-15
పురుషుల ఫ్రీ స్టయిల్ వరల్డ్ కప్ (టెహ్రాన్)

బ్యాడ్మింటన్

జనవరి 8-13: థాయ్‌లాండ్ మాస్టర్స్
జనవరి 22-27: ఇండోనేసియా మాస్టర్స్
ఫిబ్రవరి 19-24: స్పెయిన్ మాస్టర్స్
మార్చి 6-10: ఆల్ ఇంగ్లండ్ ఓపెన్
మార్చి 12-17: స్విస్ ఓపెన్
మార్చి 26-31: ఇండియా ఓపెన్
ఏప్రిల్ 2-7: మలేసియా ఓపెన్
ఏప్రిల్ 9-14: సింగపూర్ ఓపెన్
ఏప్రిల్ 30- మే 5: న్యూజిలాండ్ ఓపెన్
జూన్ 4-9: ఆస్ట్రేలియన్ ఓపెన్
జూలై 2-7: కెనడా ఓపెన్
జూలై 9-14: యూఎస్ ఓపెన్
జూలై 16-21: ఇండోనేసియా ఓపెన్
జూలై 23-28: జపాన్ ఓపెన్
జూలై 30- ఆగస్టు 4: థాయ్‌లాండ్ ఓపెన్
ఆగస్టు 6-11: హైదరాబాద్ ఓపెన్
సెప్టెంబరు 3-8: చైనీస్ తైపీ ఓపెన్
సెప్టెంబరు 10-15: వియత్నాం ఓపెన్
సెప్టెంబరు 17-22: చైనా ఓపెన్



సెప్టెంబరు 24-29: కొరియా ఓపెన్ (ద.కొరియా)
అక్టోబరు 8-13: డచ్ ఓపెన్
అక్టోబరు 15-20: డెన్మార్క్ ఓపెన్
అక్టోబరు 22-27: ఫ్రెంచ్ ఓపెన్
అక్టోబరు 29- నవంబరు 3: మకావు ఓపెన్
నవంబరు 12-17: హాంకాంగ్ ఓపెన్
నవంబరు 19-24: స్కాటిష్ ఓపెన్
నవంబరు 26- డిసెంబరు 1: సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ (భారత్)
డిసెంబరు 11-15: వరల్డ్ టూర్ ఫైనల్స్ (గ్వాంగ్‌ఝూ)

హాకీ



జనవరి 24-ఫిబ్రవరి 4: స్పెయిన్‌లో భారత మహిళల పర్యటన
మార్చి 3-12: జపాన్‌లో భారత మహిళల పర్యటన
మార్చి 23-30: సుల్తాన్ అజ్లాన్‌షా కప్
జూన్ 6-16: ఎఫ్ఐహెచ్ సిరీస్ ఫైనల్స్ (పురుషులు)
జూన్ 15-23: ఎఫ్ఐహెచ్ సిరీస్ ఫైనల్స్ (మహిళలు)

షూటింగ్



ఫిబ్రవరి 20-28: వరల్డ్‌కప్ రైఫిల్, పిస్టల్ (న్యూఢిల్లీ)
మార్చి 15-26: వరల్డ్‌కప్ షాట్‌గన్ (మెక్సికో)
ఏప్రిల్ 15-26: వరల్డ్‌కప్ షాట్‌గన్ (యూఏఈ)
ఏప్రిల్ 21-29: వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ (చైనా)
మే 7-18: వరల్డ్‌కప్ షాట్‌గన్ (ద.కొరియా)
మే 24-31: వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ (జర్మనీ)
జూన్ 30-జూలై 10: వరల్డ్ చాంపియన్‌షిప్ (ఇటలీ)
జూలై 12-20: వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్, షాట్‌గన్ (జర్మనీ)
ఆగస్టు 13-23: షాట్‌గన్ వరల్డ్‌కప్ (ఫిన్‌లాండ్)
సెప్టెంబరు 8-16: ప్రపంచ మాస్టర్స్ చాంపియన్‌షిప్ (జర్మనీ)
అక్టోబరు 8-15: వరల్డ్‌కప్ ఫైనల్ షాట్‌గన్ (యూఏఈ)
నవంబరు 3-11: ఆసియా చాంపియన్‌షిప్ (ఖతార్)
నవంబరు 22-24:ఎయిర్ గన్ చాంపియన్‌షిప్ (హంగేరి)

కబడ్డీ




మార్చి 9-19: దక్షిణాసియా చాంపియన్‌షిప్ (నేపాల్)
ఫిబ్రవరి-మార్చి: ప్రపంచకప్ (దుబాయ్)

మరికొన్ని మెగా ఈవెంట్స్

ఫిబ్రవరి 27- మార్చి 3: వరల్డ్ సైక్లింగ్ చాంపియన్‌షిప్ (పోలండ్)
జూలై 12-21: నెట్‌బాల్ వరల్డ్‌కప్ (ఇంగ్లండ్)
జూలై 12-28: ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ (దక్షిణకొరియా)
ఆగస్టు 26-సెప్టెంబరు 9: ఫిబా బాస్కెట్‌బాల్ వరల్డ్‌కప్ (చైనా)
సెప్టెంబరు 7-21: పురుషుల బాక్సింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్ (రష్యా)
సెప్టెంబరు 20- నవంబరు 2: రగ్బీ వరల్డ్‌కప్ (జపాన్)
అక్టోబరు 4-13: ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ వరల్డ్ చాంపియన్‌షిప్ (జర్మనీ)


వెయిట్ లిఫ్టింగ్



జనవరి 22-27: ప్రపంచకప్ (చైనా)
మార్చి 8-15: యూత్ ప్రపంచకప్ (అమెరికా)
ఏప్రిల్ 20-30: ఆసియా చాంపియన్‌షిప్ (చైనా)
జూన్ 1-8: జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్ (ఫిజి)
జూలై 9-14: కామన్వెల్త్ సీనియర్, జూనియర్ చాంపియన్‌షిప్ (సమోవ)
సెప్టెంబరు 18-27: ఐడబ్ల్యూఎఫ్ వరల్డ్ చాంపియన్‌షిప్ (థాయ్‌లాండ్)

ఆర్చరీ

ఫిబ్రవరి 9: ఇండోర్ వరల్డ్ సిరీస్ ఫైనల్స్ (లాస్ వెగాస్)
ఏప్రిల్ 22-28: ప్రపంచకప్ స్టేజ్ 1 (కొలంబియా)
మే 6-12: ప్రపంచకప్ స్టేజ్ 2 (షాంఘై)
మే 20-26: ప్రపంచకప్ స్టేజ్ 3 (టర్కీ)
జూన్ 1- జూలై 7: ప్రపంచకప్ ఫైనల్ (బెర్లిన్)
జూన్ 10-16: ప్రపంచ చాంపియన్‌షిప్ (నెదర్లాండ్స్)



అథ్లెటిక్స్



మార్చి: ఆసియా రేస్ వాకింగ్ చాంపియన్‌షిప్స్ (జపాన్)
ఏప్రిల్ 21-24: ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ (దోహా)
ఏప్రిల్ 28: లండన్ మారథాన్
సెప్టెంబరు 28- అక్టోబరు 6: ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ (దోహా)

నెంబర్‌వన్‌గానే ముగించాడు



మెల్‌బోర్న్ టెస్ట్ నెగ్గి ఉత్సాహంలో ఉన్న టీమిండియా కెప్టెన్ కోహ్లీ.. భార్య అనుష్కతో కలిసి సిడ్నీలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకొంటున్నాడు. ఈ సందర్భంగా అనుష్కతో దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.

దుబాయ్: ఐసీసీ అంతర్జాతీయ టెస్టు ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ ఈ ఏడాదిని నెంబర్‌వన్‌గానే ముగించాడు. సోమవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో బ్యాట్స్‌మెన్ జాబితాలో కోహ్లీ 931 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. రెండోస్థానంలో ఉన్న కేన్ విలియమ్సన్ (897)కన్నా విరాట్ 34 పాయింట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. స్టీవ్ స్మిత్ మూడో ర్యాంకులో ఉండగా, పుజారా నాలుగో ర్యాంకును నిలబెట్టుకున్నాడు. పంత్ ఏకంగా 10 స్థానాలు మెరుగుపరుచుకుని కెరీర్ బెస్ట్ 38వ ర్యాంక్‌కు చేరాడు. మయాంక్ అగర్వాల్ 67వ స్థానంతో తొలిసారిగా ర్యాంకింగ్స్ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. బౌలింగ్‌లో బుమ్రా 28 నుంచి 12వ ర్యాంక్‌కు ఎగబాకాడు. దక్షిణాఫ్రికా పేసర్ రబాడ (880) నెంబర్ వన్‌గానే ఉండగా, అండర్సన్ రెండో ర్యాంక్‌లో ఉన్నాడు.

సిడ్నీ టెస్టుకు రోహిత్ దూరం

న్యూఢిల్లీ: భారత స్టార్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ తండ్రయ్యాడు. అతడి భార్య రితికా సజ్దే ఆదివారం ముంబైలో పాపకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న రోహిత్.. భార్య, పాపను చూసేందుకు ఆదివారమే అక్కడి నుంచి బయలుదేరి స్వదేశానికి వచ్చాడు. దీంతో సిడ్నీలో జరిగే నాలుగో టెస్టుకు అతడు అందుబాటులో ఉండడం లేదు. ఈనెల 12నుంచి జరిగే వన్డే సిరీస్ కోసం 8న జట్టులో చేరనున్నాడు.

మంధాన.. అదరహో!

ఐసీసీ మహిళా క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌తో పాటు వన్డే ప్లేయర్ అవార్డులు సొంతం



దుబాయ్: టీమిండియా బ్యాట్స్‌వుమెన్ స్మృతి మంధాన అరుదైన 'డబుల్' సాధించింది. ఐసీసీ మహిళల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌తో పాటు వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను సొంతం చేసుకుంది. 2018లో 12 వన్డేల్లో 669 పరుగులు చేసిన స్మృతి.. 25 టీ20ల్లో 622 పరుగులు సాధించింది. 2007లో జులన్ గోస్వామి తర్వాత ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచిన రెండో భారత క్రికెటర్‌గా మంధాన రికార్డులకెక్కింది. అంతేకాదు.. ఒకేసారి రెండు ఐసీసీ అవార్డులు గెలుచుకున్న తొలి భారత మహిళా క్రికెటర్‌గానూ ఘనత వహించింది. ఐసీసీ టీ20 ప్లేయర్‌గా ఆఫ్ ది ఇయర్‌గా అలీసా హీలే నిలిచింది. ఇంగ్లండ్ లెగ్‌స్పిన్నర్ సోఫీ ఎకెల్‌స్టోన్‌కు ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు దక్కింది.

ఐసీసీ మహిళల టీ20 కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్



దుబాయ్: ఐసీసీ మహిళల టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ కెప్టెన్‌గా భారత క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఎంపికైంది. మరో భారత బ్యాట్స్‌వుమన్ స్మృతి మంధాన, లెగ్ స్పిన్నర్ పూనమ్ యాదవ్‌లకు వన్డే, టీ20 జట్లలో చోటుదక్కింది. 2018 ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా ఓటింగ్ నిర్వహించి ఐసీసీ వన్డే, టీ20 జట్లను ఎంపిక చేశారు. వన్డే టీమ్ కెప్టెన్‌గా న్యూజిలాండ్ క్రికెటర్ సుజీ బేట్స్ ఎంపికైంది.

పట్టు బిగించిన ఆంధ్ర

విజయనగరం (ఆంధ్రజ్యోతి): ఆంధ్రతో జరుగుతున్న రంజీలో పేసర్ శశికాంత్ (5/64) ధాటికి హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 271 పరుగులకే చాప చుట్టేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర రెండోరోజు ఆట ముగిసేసరికి 76 ఓవర్లలో 3 వికెట్లకు 207 పరుగులు చేసి మ్యాచ్‌పై పట్టు బిగించింది. ఓపెనర్లు జ్ఞానేశ్వర్ (65), ప్రశాంత్ (32)తో పాటు సాయికృష్ణ (38) రాణించారు. ప్రస్తుతం క్రీజులో రికీ భుయ్ (49), భరత్ (14) ఉన్నారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 226/7తో రెండోరోజు ఆట కొనసాగించిన హైదరాబాద్ మరో 45 రన్స్ జోడించి ఆలౌటైంది.

బంగ్లా ఎన్నికల్లో మోర్తజా 'రికార్డు' విజయం

ఢాకా: బంగ్లాదేశ్ వన్డే కెప్టెన్ మష్రఫె మోర్తజా రాజకీయ ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించాడు. తాజాగా జరిగిన ఆ దేశ సాధారణ ఎన్నికల్లో ఎంపీగా మోర్తజా అద్భుత విజయం సాధించాడు. అవామీ లీగ్ తరపున నరెయిల్-2 నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మోర్తజాకు ఏకంగా 2,74,418 ఓట్లు రాగా.. అతడి ప్రత్యర్థి జతియా ఓక్యా ఫ్రంట్ అభ్యర్థి ఫరిద్ ఉజ్ జమాన్ ఫర్హద్‌కు కేవలం 8,006 ఓట్లు పోల్ కావడం గమనార్హం. పోలైన ఓట్లలో 35 ఏళ్ల పేసర్ మష్రఫెకు ఏకంగా 96 శాతం లభించడం విశేషం. క్రికెట్‌లో కొనసాగుతూ చట్టసభలకు ఎన్నికైన తొలి బంగ్లా ఆటగాడిగా మోర్తజా రికార్డు సృష్టించాడు. గతంలో ఆ దేశానికి చెందిన నైముర్ రహ్మాన్ దుర్జోయ్ అనే క్రికెటర్ రిటైర్మెంట్ తర్వాత ఎన్నికల్లో పోటీచేసి నెగ్గాడు. ఇదివరకే టీ20, టెస్టులకు వీడ్కోలు పలికిన మోర్తజా.. ఇటీవలే వెస్టిండీస్‌తో సిరీస్‌కు ముందు రాజకీయాల్లోకి వెళ్తున్నట్టు తెలిపాడు. అనుకున్నట్టే ప్రస్తుత బంగ్లా ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ తరపున పోటీచేసి భారీ మెజారిటీతో గెలుపొందాడు. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ తర్వాత మోర్తజా క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు.



బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో మష్రఫె మోర్తజా



సమీర్ వర్మ

పీబీఎల్‌లో నేడు (రా. 7 గం.)
హైదరాబాద్ X నార్త్ ఈస్టర్న్
స్టార్ స్పోర్ట్స్-1లో

భళా.. ముంబై!

అవధె వారియర్స్‌పై విజయం

పుణె: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్‌లో ముంబై రాకెట్స్ మరో విజయాన్ని నమోదు చేసింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై రాకెట్స్ 5-2తో అవధె వారియర్స్‌పై నెగ్గింది. వారియర్స్ ట్రంప్‌గా ఎంచుకున్న మ్యాచ్‌లో బీవెన్ జాంగ్ 15-10, 15-10తో శ్రియాన్సీ పరదేశిపై నెగ్గి రెండు పాయింట్లు అందించింది. కానీ, తర్వాత జరిగిన పురుషుల డబుల్స్‌ను ముంబై ట్రంప్ మ్యాచ్‌గా ఎంచుకోగా.. లి యంగ్ డె-కిమ్ జి జుంగ్ జోడీ 15-7, 15-9తో యాంగ్ లి-అర్జున్‌పై నెగ్గి 2-2తో స్కోరు సమం చేసింది. మూడో మ్యాచ్‌గా జరిగిన పురుషుల సింగిల్స్‌లో రాకెట్స్ ప్లేయర్ ఆండ్రెస్ ఆంటన్‌సెన్ 6-15, 15-11, 15-14తో సన్‌వాన్‌హోపై నెగ్గి ముంబైను 3-2తో ఆధిక్యంలో నిలిపాడు. రెండో పురుషుల సింగిల్స్‌లో సమీర్ వర్మ 15-11, 8-15, 15-11తో లి డాంగ్ కుయున్‌పై నెగ్గడంతో.. 4-2తో రాకెట్స్ గెలుపు ఖరారైంది. చివరగా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో ముంబై జంట కిమ్ జి జంగ్-జెబాదియా బెర్నాడ్ట్ 15-10, 7-15, 15-13తో అశ్విని పొన్నప్ప-మాథియాస్ జోడీపై గెలిచింది.

ఫైనల్లో బెంగళూరు



కొచ్చి: రోహిత్ కుమార్ అద్భుత ఆల్‌రౌండ్ ప్రతిభతో బెంగళూరు బుల్స్ జట్టు ప్రొ కబడ్డీ లీగ్ ఫైనల్లో ప్రవేశించింది. సోమవారం జరిగిన క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో బెంగళూరు 41-29 స్కోరుతో నిరుటి రన్నరప్ గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. పవన్ షెహ్రావత్ తన అద్భుత ఫామ్ కొనసాగిస్తూ 13 రెయిడ్ పాయింట్లతో బెంగళూరు జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఎలిమినేటర్-3లో యూపీ యోధా 45-33 స్కోరుతో దబాంగ్ ఢిల్లీపై గెలిచి క్వాలిఫయర్-2కు అర్హత సాధించింది. గురువారం జరిగే ఆ మ్యాచ్‌లో గుజరాత్‌ను ఆ జట్టు ఢీకొననుంది.

బెట్టింగ్‌కు బలి!

17 ఏళ్ల యువకుడు ఆత్మహత్య

అప్పుల బాధే కారణం?

విజయవాడ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్ వ్యసనానికి ఓ యువకుడు బలయ్యాడు. అప్పులు చేసి డబ్బులు బెట్టింగ్‌లో పెట్టాడు. ఆ అప్పులు తీర్చలేక, ఒత్తిడిని తట్టుకోలేక చివరికి ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన గండికోట ఏసుపాదం(17) ఇంటర్ వరకూ చదువుకున్నాడు. వ్యసనాలకు బానిసయ్యాడు. క్రికెట్ బెట్టింగుల కోసం అప్పులు చేశాడు. డబ్బులు పోగొట్టుకున్నాడు. అప్పులోళ్ల ఒత్తిడి పెరిగింది. దీనితో సోమవారం ఏసుపాదం ఆత్మహత్య చేసుకున్నాడు.

కోటి కుటుంబాలకు

సంక్రాంతి కానుక

అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ నేడు ప్రారంభం కానుంది. కోటికి పైగా కుటుంబాలకు అందజేసేందుకు పౌరసరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లూ పూర్తిచేసింది. దాదాపు అన్ని రేషన్ దుకాణాలకు కానుకలను తరలించింది. రాష్ట్రంలో 1,46,85,241 రేషన్ కార్డులున్నాయి. అందులో సుమారు 44 లక్షల మంది క్రిస్మస్ సందర్భంగా కానుకలు తీసుకున్నారు. మిగిలిన కోటీ రెండు లక్షల మందికి సంక్రాంతి కానుక ఇవ్వనున్నారు. కానుకలు అందరికీ అందాలన్న ఉద్దేశంతో పంపిణీకి తుది గడువును నిర్దేశించలేదు. కొంత పంపిణీ జరిగిన తర్వాత పోర్టబులిటీని అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు. సంక్రాంతి, క్రిస్మస్ కానుకలకు మొత్తం రూ.320 కోట్లు ఖర్చు చేశారు. ఒక్కో కానుక విలువ రూ.208గా ఉంది. అందరికీ కానుకలు అందాలన్నదే తమ లక్ష్యమని పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ సూర్యకుమారి పేర్కొన్నారు.

మీ తిట్లమధ్య మోదీ ఎందుకు?: కన్నా

ఒంగోలు(కలెక్టరేట్), డిసెంబరు 31: "కేసీఆర్, చంద్రబాబు తిట్టుకుంటూ మధ్యలో ప్రధాని మోదీని లాగుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. అనివార్య కారణాలతో వాయిదా పడిన ప్రధాని పర్యటనను కూడా బాబు రాజకీయం చేయడం హాస్యాస్పదం" అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఒంగోలులో ఆయన మాట్లాడుతూ "ప్రధాని జనవరి 6న కేరళ, ఏపీలో పర్యటించేలా షెడ్యూల్ రూపొందించారు. అనివార్య కారణాలతో వాయిదా పడింది. దానిని కూడా చంద్రబాబు ప్రభుత్వం రాజకీయం చేయడం హాస్యాస్పదం. ఈ విధానాలను మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ఓటుకు నోటు కేసులో భయపడి హైకోర్టును తరలించటానికి చంద్రబాబు అన్నీ రెడీ అని చెప్పారు. ఇప్పుడు మాటమార్చి హడావుడిగా తరలిస్తున్నారంటూ మోదీపై విమర్శలు చేయడం దారుణం. అవినీతి, అక్రమాలకు పాల్పడిన సోనియా, రాహుల్‌ను అరెస్టు చేయాలి. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు ఎరిగిపోతున్నాయి" అని కన్నా ధ్వజమెత్తారు.

'దేశం'తో పొత్తుపై భిన్నాభిప్రాయాలు

- మోదీ ఓటమి ఖాయం: రఘువీరా

కర్నూలు(అర్బన్), డిసెంబరు 31: "రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పొత్తుపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. 3న ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశంలో దీనిపై చర్చిస్తాం. రాష్ట్రంలో పొత్తా లేక విడిగా పోటీ చేయాలా? అనే అంశం తేలుతుంది. రాహుల్ నిర్ణయమే ఫైనల్" అని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. "కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటోంది. బడుగు, బలహీన వర్గాలతో పాటు ఉద్యోగులు కూడా మోదీని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు. మోదీ ఓ యాక్సిడెంటల్ ప్రధాని మాత్రమే. రాజ్యసభలో తలాక్ బిల్లును వ్యతిరేకిస్తాం. రాయలసీమ అభివృద్ధిపై సదస్సును కర్నూలులో ఏర్పాటు చేస్తాం. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపైనే పోటీచేస్తాను. ఏదైనా ఉంటే రాహుల్ నిర్ణయమే ఫైనల్. నా ఒంట్లో కాంగ్రెస్ రక్తం తప్ప మరొకటి లేదు" అని రఘువీరా స్పష్టం చేశారు.

కర్నూలు ఎయిర్‌పోర్టు రెడీ!



మొట్టమొదటిసారి హైదరాబాద్ నుంచి కర్నూలు వచ్చిన విమానం

విజయవంతమైన ట్రైల్ రన్

8న జాతికి అంకితం చేయనున్న సీఎం

ఏప్రిల్, మేలలో ప్రయాణికుల విమానాలు

కర్నూలు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కర్నూలు(ఓర్వకల్లు) విమానాశ్రయం సిద్ధమైంది. కీలకమైన రన్‌వే, అప్రాన్, టెర్మినల్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) భవనాల నిర్మాణాలు దాదాపుగా పూర్తి అయ్యాయి. కొత్త సంవత్సరం కానుకగా జనవ రి 8న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారు. సోమవారం నిర్వహించిన ట్రైల్ రన్ విజయవంతమైం ది. అన్ని అనుమతులూ తీసుకు న్న తరువాత ఏప్రిల్, మే నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం విమానాలు నడుస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ము ఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ తెలిపారు. రాయలసీమ జిల్లాలో ఇది 4వ విమానాశ్రయం.

2007లో నిర్మాణానికి శ్రీకారం

రాష్ట్ర విభజన తరువాత రాజధాని అమరావతికి వచ్చింది. రాజధానికి వెళ్లాలంటే ఆరేడు గంటల ప్రయాణం చే యాలి. ఓర్వకల్లును పారిశ్రామిక హ బ్‌గా తీర్చిదిద్దుతాని సీఎం చంద్రబాబు 2014 ఆగస్టు 15న కర్నూలులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో హామీ ఇచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు జిల్లాకు రావాలంటే రవాణా సౌకర్యం మెరుగుపడాలి. ఆ సమయంలోనే జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే ఆలోచన తిరిగి మొదలైంది. ఓర్వకల్లు సమీపంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఎకరా ఒక్కింటికి రూపాయి చొప్పున 999.50 ఎకరాలను ప్రభుత్వం 'ఏపీ విమానాశ్రయ అ భివృద్ధి సంస్థ'కి కేటాయించింది. నిర్మాణాలకు రూ.90.5 కోట్లు మంజూరు చేశారు. 2017 జూన్‌లో పనులు చేపట్టారు.

దాదాపుగా పూర్తి

రన్‌వే చుట్టూ 9.4 కి.మీ. ప్రహరీ, రన్‌వే చుట్టూ 5.3 కి.మీ. పెరిఫెరల్ రోడ్డు, ప్రయాణికులు, వాహనాల రాకపోకలకు వీలుగా 1.7 కి.మీ. పొడవుతో మరో 4 రోడ్లు, కర్నూలు-నంద్యాల జాతీయ రహదారి నుంచి ఎయిర్‌పోర్ట్ చేరుకోవడానికి 2.4 కి.మీ. అప్రోచ్ రోడ్ నిర్మించారు. రోడ్డు పొడవునా మొక్కలు నాటా రు. పచ్చదనాన్ని తీర్చిదిద్దుతున్నా రు. ఏటీసీ భవనం పర్తికా వచ్చింది. ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ భవనాలు నిర్మించారు. ప్యాసింజర్ టెర్మినల్ బిల్డింగ్(పీటీ బీ)ను 45 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. 80-85 మంది ప్రయాణించే ఏటీఆర్-760 విమానాలు 4 ఒకే సారి పార్కింగ్ చేసుకోగలిగేలా ఈ టెర్మినల్‌కు ఎదురుగా ఆప్రాన్ నిర్మించారు. తొలి విడతగా కర్నూ లు విమానాశ్రయం నుంచి గన్నవరం, హైదరాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రాయలకు డొమెస్టిక్ విమానాలు నడపవచ్చని అధికారులు చెపుతున్నారు.

రన్‌వే నిర్మాణం ఇలా,...

కర్నూలు నగరానికి 20 కి.మీ. దూరంలో ఏర్పాటు చేసిన ఈ విమానాశ్రయానికి మొదట్లో ఓర్వకల్లు ఎయిర్ పోర్టుగా పిలిచారు. ఆ తరువాత కర్నూలు విమానాశ్రయంగా మార్చారు. 2.12 కి.మీ. పొడవు, 30 మీటర్ల వెడల్పుతో 1.15 మీటర్ల మందం... ఐదు లేయర్లలో రన్‌వే నిర్మించారు. ఎయిర్ పోర్టు నిర్మాణంలో రన్‌వే అత్యంత కీలకం. భూమట్టం నుంచి 15 సెం.మీ. ఎర్రమట్టిని వేసి ఇంజనీరింగ్ నిబంధనల మేరకు గట్టి పడే వరకు రోలింగ్ చేసి.. దానిపై 30 సెం.మీ. కంకర (జీఎస్‌బీ), దానిపై 20 సెం.మీ. వెట్‌మిక్స్, ఆపైన 7.5 సెం.మీ. డెన్స్ బిటమినెస్ కాంక్రీట్ (డీబీసీ), టాప్‌లేయర్‌లో 5 సెం.మీ. బిటమినెస్ కాంక్రీట్ (బీసీ) లేయర్‌తో రన్‌వే నిర్మించారు.

విజయవంతంగా ట్రైల్ రన్

కర్నూలు విమానాశ్రయంలో సోమవారం నిర్వహించిన ట్రైల్ రన్ విజయవంతమైంది. తొలి విమానం విజయవంతంగా దిగింది. హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సెస్నా సైటేషన్ సీజే-2 టర్బో జెట్ విమానంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ సీఈవో చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, ఏపీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో వీరేంద్రసింగ్ తదితరులు అజయ్‌జైన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఢిల్లీ నుంచి వ చ్చిన బృందం, ఏపీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు, సాంకేతిక సిబ్బందితో కలిసి రన్‌వే, ఆప్రాన్, ప్యాసింజర్ టెర్మినల్ పనులను పరిశీలించా రు. అక్కడే ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ విలేకరులతో మాట్లాడారు. "18 నెలల్లోనే కాంట్రాక్టు సంస్థ, ఏపీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు ఎయిర్‌పోర్టును పూర్తి చేయడం ఓ చరిత్ర. జనవరి 8న సీఎం చంద్రబాబు జాతికి అంకితం చేస్తున్నారు. నెల్లూరులో రూ.350 కోట్లతో నిర్మించే ఎయిర్‌పోర్టుకు జనవరి 6న, కుప్పంలో రూ.100 కోట్లతో నిర్మించే డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు 3వ తేదీన సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు" అన్నారు.



కొనసాగుతున్న విమానాశ్రయం ముఖద్వారం పనులు



నుజ్జునుజ్జయిన కారు, (ఇన్‌సెట్) స్పీడు మీటర్

165 కిలోమీటర్లు.. 4 ప్రాణాలు!

మింగేసిన అతివేగం

- నలుగురూ బీటెక్ విద్యార్థులే..19 ఏళ్ల వయసు వారే
- కుటుంబాల్లో చిచ్చుపెట్టిన ఘోర రోడ్డు ప్రమాదం

గుంటూరు, డిసెంబరు 31: 165 కిలోమీటర్ల వేగం! ఊహించడానికే వణుకు వచ్చే పరిస్థితి!! ఈ అతివేగమే బీటెక్ విద్యార్థుల ప్రాణాలను తోడేసింది. నాలుగు కుటుంబాల్లో ఆరని చిచ్చు పెట్టింది. మృతులంతా 19 ఏళ్లలోపు వారు కావడం.. వీరిలో ముగ్గురు ఆ కుటుంబాల్లో ఏకైక సంతానం కావడం మరింత విషాన్ని నింపింది. గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృత్యువాత పడినఘటన అందరినీ నిశ్చేష్టులను చేసింది. గుంటూరులోని ఆర్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు క్లాసులకు డుమ్మాకొట్టి కొత్త సంవత్సర వేడుకల కోసం కారులో ఉదయం 11 గంటలకు విజయవాడ బయల్దేరారు. 165 కిలోమీటర్ల వేగంతో నడుపుతుండడంతో మార్గమధ్యంలో లాల్‌పురం వద్ద 11.15 గంటల సమయంలో కారు ఒక్కసారిగా అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. అంతే వేగంతో.. వెళ్లి చెత్త తరలింపు వాహనాన్ని వెనుకనుంచి ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న ఏడుగురిలో ప్రకాశం జిల్లా మార్టూరు మండలానికి చెందిన సాదినేని ధనుష్ చౌదరి(19), శావల్యాపురం మండలానికి చెందిన గుంటూరు కోటేశ్వరరావు(19), వినుకొండకి చెందిన షేక్ గఫూర్(19), పెదకూరపాడుకు చెందిన చిరుమామిళ్ల సాయిరాం(19) అక్కడికక్కడే మృతి చెందారు. తెనాలికి చెందిన హీరేంద్ర పరిస్థితి విషమంగా ఉంది.

గత ఏడాది అన్న.. ఈ ఏడాది తమ్ముడు.. ఒకే నెలలో

చనిపోయిన సాదినేని ధనుష్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ధనుష్ అన్న కల్యాణ్ గత ఏడాది డిసెంబరు 15న చెన్నైలో బీటెక్ చదువుతూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అతని సంవత్సరీకం 3 రోజుల కిందటే జరిగింది. రెండో కుమారుడు సోమవారం దుర్ఘటనలో మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. చనిపోయిన మిగిలిన ముగ్గురు కూడా ఆయా కుటుంబాల్లో ఏకైక కుమారులు కావడంతో తల్లిదండ్రుల రోదన మిన్నంటింది.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.**